


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

శుక్రవారం, 05 డిసెంబర్ 2025

పేజీలు 16




## 18నెలల్లో వంతెన పూర్తి చేస్తాం..

నాడు వైసిపి ప్రభుత్వం మోసం... నేడు టిడిపి ప్రభుత్వం అభివృద్ధి...

రూ.16కోట్ల20లక్షలతో వంతెనకు నిధులు మంజూరు

72ఏసి శవపేటికలు నా సొంత నిధులతో ప్రతి పంచాయతీకి అందిస్తా

ఎనర్జీఎస్ ద్వారా మూడు కోట్లు నూతన రోడ్లకు కలెక్టర్ హామీ

మాజీ సీఎం జగన్ తిరిగిన విమాన ఖర్చు 222కోట్లు

టెండర్లు పిలవకుండా మాజీ ఎంపీ కొబ్బరికాయ కొట్టారు

పాత్రికేయులకు అన్ని విధాలుగా అండగా ఉంటా

మాజీ సీఎం జగన్ ఎప్పటికీ మళ్ళీ సీఎం కాలేడు - ఎమ్మెల్యే సురేంద్రబాబు

కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ : కన్నేపల్లి భూప సముద్రం వంతెన పనులను 18 నెలలలో పూర్తి చేస్తామని ఎమ్మెల్యే సురేంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. బ్రహ్మసముద్రం మండలం, కన్నేపల్లి బహిరంగ సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నాడు వైసిపి ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని, నేడు తెలుగుదేశం ప్రభుత్వం అభివృద్ధికి బాటలు వేసిందని ఎమ్మెల్యే సురేంద్రబాబు పేర్కొన్నారు. కన్నేపల్లి వంతెనకు 16 కోట్ల 20 లక్షల రూపాయలు నిధులు మంజూరు అయిందని, వంతెన పనులను గత ప్రభు త్వం నిర్లక్ష్యం చేసి, ప్రజలు మోసం చేసిందన్నా రు. మున్సిపాలిటీ ప్రతి పంచాయతీకి దాదాపుగా 72ఏసీ శవ పేటికలు సొంత నిధులతో అందిస్తామన్నారు. జిల్లావ్యాప్తంగా 39 నూతన రోడ్లు మంజూరు కాగా అందులో 24 నూతన రోడ్లు నియోజకవర్గానికి వచ్చాయన్నారు. జిల్లా కలెక్టర్ నూతన రోడ్ల నిర్మాణం కొరకు ఎన్ఆర్జిఎస్ ద్వారా మూడు కోట్ల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

మిగతా 4లో



## అహుడ అభివృద్ధిని వేగవంతం చేయండి..

అక్రమ లేఅవుట్ల క్రమబద్ధీకరణలో మరింత పురోగతి సాధించాలి..

అహుడ సమీక్ష సమావేశంలో చైర్మన్ టి సి వరుణ్, వైస్ చైర్ పర్సన్, జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : అహుడా అభివృద్ధిని వేగవంతం చేయడంతో పాటు అక్రమ లేఅవుట్ ల క్రమబదీ్ధకరణలో మరింత పురోగతి సాధించాలని అహుడ చైర్మన్ టీసీ వరుణ్, వైస్ చైర్పర్సన్, జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక అహుడ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో చైర్మన్, చైర్పర్సన్ లు పలు అంశాల గురించి సుదీర్ఘంగా చర్చించారు. ఎంఐజి లేఅవుట్‌లు, ఎన్టీఆర్ స్మార్ట్

మిగతా 2లో

04

## రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పునర్ వైభవం తథ్యం

ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెస్లో కాంగ్రెస్ పార్టీకి పునర్ వైభవం తప్పక వస్తుందని పార్టీ పరిశీలకులు అజయ్ సింగ్ ,తులసి రెడ్డి, కమలమ్మ, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు కోటా సత్యం పుట్టపర్తి సమన్వయకర్త దాదిరెడ్డిమధుసూదన్ రెడ్డి అన్నారు.



## మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడంపై కృషి

ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన పథకం (పియండిడికేవై) ద్వారా పంట వైవిధ్యీకరణ ప్రోత్సాహం, నీటిపారుదల, కోత తర్వాతి మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడంపై కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ రైతు సంక్షేమ శాఖ కార్యదర్శి తృణాల్ ఠాకూర్ కు వివరించారు.

07



అనంతపురంలో సైబర్ మోసాల ఉచ్చులో

## వందల మంది బాధితులు!

నష్టాలు, కోట్లలో, 'లోన్ ఇస్తాం' అంటూ జీవితాలు సర్వనాశనం చేసిన మాయగాళ్లు!!

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : సైబర్ నేరాల దాడి అనంతపురం జిల్లాలో రోజురోజుకీ పెరిగిపోతోంది. ప్రతి కాలనీ, ప్రతి వీధిలో బాధితుల కథలు వినిపించే పరిస్థితి. వందల సంఖ్యలో ప్రజలు ఇప్పటికే మోసపోయి తీవ్ర నష్టాల్లో కూరుకుపోయి నట్టు సమాచారం. ఇటీవల నగరంలో చోటుచేసుకున్న ఘటన మరింత కలచివేసేలా ఉంది. **కాంట్రాక్టర్‌కు వచ్చిన,లోన్ ఆఫర్,మెసేజ్ జీవితానికే ట్రాప్!!** నగరంలో కాంట్రాక్టులు చేస్తూ ఆర్థిక ఇబ్బందులలో ఉన్న వ్యక్తికి ఓ రోజు వాట్సాప్ మెసేజ్ వచ్చింది. మీ సిబిల్ స్కోర్ చాలా బాగుంది,మీకు 1 కోటి రూపాయల లోన్ మంజూరు.

అని కెమెరా వెనుక కనిపించని సైబర్ మోసగాడు




నమ్మబలికాడు. ఆర్థికంగా నలిగిపోయిన ఆ వ్యక్తి– దేవుడే ఇలా కరుణించాడేమో, అన్న నమ్మకంతో పాన్, ఆధార్, బ్యాంక్ వివరాలు, పంపేశాడు. ఆ వివరాల ఆధారంగా నేరగాళ్లు అతని అకౌంట్లో సుమారు 1 ,కోటి రూపాయలు జమ చేసినట్టు చూపి, ఒక్క రూపాయి కూడా అతనికి తెలియకుండా వందల ట్రాన్సాక్షన్ల ద్వారా వివిధ అకౌంట్లకు పంపేశారు. కొన్ని గంటల్లోనే అకౌంట్ మైనస్‌లోకి వెళ్లిపోయింది. !!అయ్యా మీ అకౌంట్‌లో కోటి రూపాయలు వచ్చాయి!! బ్యాంక్ మేనేజర్ ఫోన్!! వెంటనే బ్యాంక్ మేనేజర్ ఫోన్ చేసి మీ అకౌంట్‌లో పెద్ద మొత్తం డబ్బు వచ్చింది.. ఏంటీ ఇది?అని అడగగా అతను షాకయ్యాడు. వెంటనే బ్రాంచ్‌కు వెళ్లి చూసుకుంటే.. అకౌంట్‌లో డబ్బు రావడమే కాదు, మైనస్ బ్యాలెన్స్ కూడా కనిపించడంతో తల పట్టుకున్నాడు. దిల్లీ పోలీసులు వచ్చి 16 లక్షలు కట్టాలని డిమాండ్!! డబ్బు పోయి గంటల వ్యవధిలోనే ఢిల్లీ నుండి పోలీసులు అతడి ఇంటి వద్దకు చేరుకున్నారు.

మిగతా 03



కష్టపడి చదివితేనే

## ఉన్నత ఫలితాలు సాధిస్తారు

విద్యార్థులకు ఎమ్మెల్యే కాలవ సూచన

కనేకల్లు, మేజర్ న్యూస్ : కష్టపడి చదివినప్పుడే ఉన్నత ఫలితాలు సాధిస్తారని లక్ష్యాన్ని చేరుకోవడానికి ఎంతో కష్టపడాల్సి ఉంటుందని విద్యార్థులకు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సూచించారు. కనేకల్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో కొత్తగా నిర్మించిన భవనాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాఠశాల విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావాలన్న ఉన్నత లక్ష్యంతో తన కుమారుడు నారా లోకేష్ బాబుకు విద్యాశాఖ మంత్రి పదవినీ ముఖ్యమంత్రి చంద్రబాబు అప్పగించానన్నారు. విద్యాశాఖలో నారా లోకేష్ బాబు అనేక సంస్కరణలు తీసుకొసున్నారన్నారు. వాటి ఫలితంగా సామాన్య కుటుంబాల పిల్లలు మంచి విద్య అభ్యసించ కలుగుతున్నారన్నారు. పాఠ్య పుస్తకాలు,

మిగతా 03

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే అష్మిత్ రెడ్డి



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** పట్టణంలో ఎమ్మెల్యే జెసి అష్మిత్ రెడ్డి తన స్వగృహంలో గురువారం ఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. దాదాపు రూ. 46 లక్షల రూపాయల విలువగల చెక్కులను లబ్దిదారులకు అందచేశారు. ఇందులో భాగంగా గన్నేవారిపల్లి కి చెందిన చిన్న గోవర్ధన్ ఇటీవల యాక్సిడెంట్ లో ఒక కాలు తొలగించి న ఆపరేషన్ కి సంభందించి రూ.9 లక్షల చెక్ ని ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు చింబిలి ప్రసాద్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీరాధాస్వామి పాఠశాలలో భారతనౌకదళ దినోత్సవం



**కుందుర్పి,మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని శ్రీరాధాస్వామి విద్యాలయం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో భారత నౌకాదళ దినోత్సవ కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుశీలరాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ తీరరక్షణలో ప్రాణాలను ఎదురొడ్డి శత్రుమూకలను తరిమికొడుతూ దేశాన్ని పహారా కాస్తున్న భారత నౌకాదళం ప్రత్యేకతను,వారు దేశానికి అందించే సేవలను విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు నెవి ఇంగ్లీష్ అక్షరాల ఆకారంలో కూర్చొవటం బాగా ఆకట్టుకుంది. ఈకార్యక్రమం లో పాఠశాలఉపాధ్యాయులు రంగనాయకులు,హనుమంత రాయుడు,దిలీప్ కుమార్, యామిని,ఉమాదేవి,హరిత, తేజస్విని, ప్రతిభ, వీరాదేవి మౌనిక, మీనాక్షి, కేరళ ఉపాధ్యాయులు ప్రణీతాడయల్, శైనిడయల్ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## కడుపునొప్పి బాధతో ఉరేసుకుని వ్యక్తి మృతి



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఆవులన్న గ్రామంలో వన్నూరు స్వామి (44) కడుపు నొప్పి భరించలేక ఫ్యాన్ ఉరేసుకొని మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. మృతుని భార్య రామాంజనమ్మ ఫిర్యాదు మేరకు వివరాలు, మృతుడు అతిగా మద్యం తాగుతూ అనారోగ్యానికి గురై కడుపునొప్పితో బాధపడుతుండేవాడని, వైద్య చికిత్సలు చేయించిన మద్యం సేవించడం మానుకోలేదని, నొప్పి ఎక్కువగా ఉండడంతో ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యానుకు ఉరివేసుకొన్నాడని, ఉదయం తలుపులు తెరవకపోవడంతో ఇంటిపక్కల వారు కిటికీలో చూడగా ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఉండడంతో బంధువులకు సమాచారం ఇచ్చారు. మృతునికి కూతురు పూజిత ఉన్నారు. హెడ్ కానిస్టేబుల్ శివశంకర్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పేకాట శిబిరంపై దాడులు... 8మంది అరెస్ట్

### రూ.10250ల నగదు స్వాధీనం

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మంగోటి చెరువు వద్ద పేకాట ఆడుతున్న శిబిరంపై పోలీసులు దాడులు నిర్వహించి, వారు వద్దనుండి రూ.10250లు స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేయడమైనదనీ ఎస్ఐ శివా తెలిపారు.

## ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ ఆధ్వర్యంలో రెండు పాఠశాలలకు మైక్ లు వితరణ



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** శెట్టూరు మండలంలో రేపటి రోజు ప్రభుత్వ పాఠశాలలో మెగా పేరెంట్స్ డే నిర్వహణ సందర్భంగా మాకొడికి ఉన్నత పాఠశాల మరియు అయ్యగార్లపల్లి ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ప్రతాప్ ల విన్నపం మేరకు రెండు పాఠశాలలకు రూ.28,000లు విలువ గల మైక్ లను ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ సొంత నిధులతో వితరణ చేశారు. పాఠశాలలో ఏ కార్యక్రమం చేయాలన్నా ఇబ్బందికరంగా ఉండేదని ఇదే విషయాన్నీ బద్దే నాయక్ దృష్టికి తీసుకెళ్లగా తక్షణం తమకు అందించడం సంతోషంగా ఉందన్నారు. ఈ విషయంపై ఆయా గ్రామాల ప్రజలు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు వారి తల్లితండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## తేజ జూనియర్ కళాశాలలో పోలీసుల అవగాహన కార్యక్రమం

### నాలుగో పట్టణ ఎస్సై ప్రసాద్!!

### మహిళలు, చిన్నారుల భద్రతపై కీలక సందేశాలు.

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు అనంతపురంలోని తేజ జూనియర్ కళాశాలలో మహిళలు, చిన్నారుల భద్రత సైబర్ మోసాలు,అత్యవసర సేవలపై విస్తృతమైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక నాల్గవ పట్టణ ఎస్సై ప్రసాద్, అనంతపురం శక్తి టీమ్ సభ్యులు విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థుల భద్రత, బాధ్యతాయుతమైన ప్రవర్తన, డిజిటల్ ప్రపంచంలో జాగ్రత్తలు వంటి అంశాలపై వివరించారు.కీలకంగా చర్చించిన అంశాలు.శక్తి యాప్ డౌన్లోడ్ విధానం, అత్యవసర పరిస్థితుల్లో వినియోగం మహిళలు, చిన్నారుల రక్షణ చట్టాలు, మహిళలపై నేరాలకు చట్టపరమైన శిక్షలు బాల్య వివాహ నిషేధ చట్టం ప్రాముఖ్యత డయల్ 100/112, 1098 (చైల్డ్ హెల్ప్‌లైన్), 181



(విమెన్ హెల్ప్‌లైన్) నంబర్ల వినియోగం ఇటీవల పెరుగుతున్న సైబర్ ఫ్రాడ్స్, ఓటిపి. మోసాలు, లోన్ యాప్స్ మోసాలు, సోషల్ మీడియా ప్రమాదాలు సోషల్ మీడియాలో తెలియని వ్యక్తులతో చాట్ చేయడం, ఫోటోలు,డేటా షేర్ చేయడం వంటి ప్రమాదాలు పోలీసు అధికారులు విద్యార్థుల్లో నేరాలపై అవగాహనతో పాటు, తమకు ఎదురైన సమస్యలను భయపడకుండా పోలీసులకు తెలియజేయాలని సూచించారు. అవగాహన కార్యక్రమం అనంతరం మహిళల భద్రత, సైబర్ అవగాహన, బాల్య వివాహ నిర్మూలన వంటి అంశాలపై రూపొందించిన ప్రత్యేక పోస్టర్లను కళాశాల సిబ్బందితో కలిసి ఆవిష్కరించారు. పోలీసుల ఈ కార్యక్రమం పట్ల కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, ఇలాంటి కార్యక్రమాలు తరచూ నిర్వహించాలని అభిప్రాయపడ్డారు.

## ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం



**పామిడి మేజర్ న్యూస్ :** మండలంలో ఏపీ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి ఉమ్మడి అనంతపురం జిల్లా కోఆర్డినేటర్ హరినాథ్ రెడ్డి ఆధ్వర్యంలో పామిడి మండలంలోని అంబేద్కర్ సర్కిల్ నందు ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగింది.ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. తర్వాత పామిడి మండలం దివ్యాంగులతో కేక్ కట్ చేసి దివ్యాంగుల దినోత్సవ స్లొగన్స్ చేయడం జరిగింది. అసోసియేషన్ తరపున ఈ సంవత్సర కాలంలో పింఛన్ల కోసం చేసిన ధర్నా అయితే నేమి పామిడి మండలం కోసం కమిటీ హాల్ ఏర్పాటు చేయడం కోసం అయితే నేమి, తర్వాత ఇళ్ల పట్టాల కోసం పోరాడి సాధించుకున్న విషయాలను గుర్తు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుంతకల్లు నియోజకవర్గం అధ్యక్షుడు సర్వేష్, ఉపాధ్యక్షుడు శివన్న, కార్యదర్శి నాగభూషణం, ఈసీ మెంబెర్స్ బాలచంద్రారెడ్డి, హనుమంత్ రెడ్డి, హనుమాన్ బాబు మరియు కుమ్మర సుధాకర్, రామాంజనేయులు, కేశవ, ప్రతాపరెడ్డి, సుంకన్న, తిరుపాల్రెడ్డి, మరియు ఇతర దివ్యాంగులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ హరినాథ్ రెడ్డి గారికి సన్మానం చేయడం జరిగింది.

## నేడే ఎమ్మెల్యే బొమ్మనహాల్ మండలంలో పర్యటన

**బొమ్మనహాళ్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాల్ మండలం ఉద్దేహాల్ గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్లో శుక్రవారం జరిగే మెగా పేరెంట్స్ మీటింగ్ కు ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు హాజరవుతున్నారని బొమ్మనహాళ్ మండల కన్వీనర్ బలరాంరెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని మండలంలో ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు వారి సమస్యలను వినతి పత్రంలో తీసుకునేందుకు ప్రజా దర్బార్ నిర్వహించనున్నారు. ఈ ప్రజా దర్బార్ కార్యక్రమానికి మధ్యాహ్నం 1గంటకు పాల్గొంటారు. కూటమి సభ్యులు ఈ కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరుతున్నామన్నారు.

## రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

### రైతులకు ఎరువులు పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు చెన్నప్ప



**గుమ్మగట్ట, మేజర్ న్యూస్:** రాయదుర్గం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు ఆదేశాల మేరకు మండల కన్వీనర్ కాలువ సన్నన్న ఆదేశాల మేరకు గురువారం గుమ్మగట్ట మండల కేంద్రంలో పులుకుంట గ్రామంలో రైతు భరోసా కేంద్రంలో రైతులకు యూరియా ఎరువులు పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు వ్యవసాయ అధికారి వీరన్న , రమేష్ ఎరువులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా టిడిపి నాయకుడు చెన్నప్ప, మాట్లాడుతూ రైతులు ఎరువుల కోసం ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని ప్రభుత్వం రైతులకు కావాల్సిన యూరియాను అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకుడు మాజీ డీలర్ చెన్నప్ప, జీ తిప్పేస్వామి, నాగరాజు, రామాంజి, గోవిందప్ప టిడిపి నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాలన బలోపేతంగా..

### అభివృద్ధి దిశగా పరుగులు తీస్తున్న పామిడి ఈవో





**పామిడి మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా డివిజన్ స్థాయిలో డిడిఓ కార్యాలయాలు గురువారం విసి నిర్వహించారు ప్రభుత్వ పాలన బలోపేతంగా సమన్వయంతో అభివృద్ధి దిశగా పరుగులు తీయనున్నాయని పామిడి ఈవో అస్వర్తనాయుడు ఒక పత్రిక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన డిడిఓ కార్యాలయాల పరిధిలోకి బిఎల్ పిఓ,డ్వామా ఏపీడి తదితర కార్యాలయాలు వర్తిస్తాయని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా డిడిఓ కార్యాలయాలు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రారంభోత్సవ సందర్భంగా ప్రత్యక్ష ప్రసారాన్ని ఎంపీడీవో కార్యాలయంలో పామిడి ఈవో అస్వర్తనాయుడు ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ సిబ్బందితో వీడియో (విసి)ప్రచారాన్ని తిలకించారు. తదనంతరం ఆయన మాట్లాడుతూ పాలన సులభతరంగా ఉండుటకు డిడిఓ లకు కీలక బాధ్యతలు కలుగజేశారని డివిజన్ స్థాయిలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించే శాఖలన్నింటిని ఒకే పరిపాలన నియంత్రణలోనికి తీసుకురావాలన్న ప్రభుత్వాన్ని నిర్ణయించిందని డివిజన్ డెవలప్మెంట్ అధికారి (డిడిఓ) పరిధిలోకి వస్తాయని, ఉండే పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి విభాగాలపై నియంత్రణ బాధ్యతలు నిర్వహిస్తారని తెలిపారు పాలనా పరంగా ప్రతినెల 20 రోజులు చేసి టూర్ వివరాలలో జిల్లా కలెక్టర్కుకు సమర్పిస్తారని, ఎంపీడీవోలతోపాటు పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ సిబ్బంది మొత్తం డి డి ఓ నియంత్రణలో పనిచేస్తారని, ఇప్పటివరకు స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి జిల్లా డిప్యూటీ ఎన్నికల అధికారి ఆర్డిఓ ఉండేవారని ఆ బాధ్యతలని డిడిఓ నిర్వర్తిస్తారు అన్నారు. ఈ పద్ధతి వల్ల సచివాలయాలకు సంబంధించిన గ్రామ వార్డు అక్రమాలపై అవకతవకలపై రికవరీ బాధ్యతలు డిడిఓలు నిర్వర్తిస్తారు అన్నారు. ఇది ఒక నూతన ఆదర్శప్రాయమైనదన్నారు. పంచాయతీల వేగవంతమైన అభివృద్ధికి ఎంతో తోడ్పడుతుందన్నారు.

## అహుడ అభివృద్ధిని వేగవంతం చేయండి..

▸▸ మొదటి పేజీ తరువాయి

టౌన్షిప్‌లలో అత్యధిక మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ప్రతి ఫ్లాట్ కొనుగోలుదారుడు సంతృప్తి చెందేల అభివృద్ధి పనులు ఉండాలన్నారు. నగరంలో పింక్ టాయిలెట్ల నిర్మాణానికి సత్వర చర్యలు చేపట్టాలని సూచించారు. సమస్యల పరిష్కారంలో ఎప్పటికప్పుడు చిత్తశుద్ధితో వ్యవహరించాలని చైర్మన్ టి సి వరుణ్ ఆదేశించారు. కార్యక్రమంలో అహుడ సెక్రటరీ రామకృష్ణారెడ్డి, ప్లానింగ్ ఆఫీసర్, కేఎండి.ఇషాక్, ఎగ్జిక్యూట్ ఇంజినీర్ దుష్యంత్, డిఈ రేవంత్, జేపిఓ హరీష్ చౌదరి, పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ ఎగ్జిక్యూట్ ఇంజనీర్ జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## నేడు పిటిఎం సమావేశంలో పాల్గొననున్న ఎమ్మెల్యే



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టా త్మకంగా జరుగుతున్న పిటిఎం 3.0 సమావేశంలో భాగంగా మండలకేంద్రంలోని ప్రభుత్వజూనియర్ కళాశాల, జిల్లా పరిషత్ ఉన్నతపాఠ శాలలో ఉదయం 10 గంటలకు నిర్వహించే మెగాపేరెంట్స్ డే కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా కళ్యాణదుర్గం శాసనసభ్యులు ఆమిలినేని సురేంద్ర బాబు పాల్గొంటున్నట్లు సంబంధిత అధికారులు తెలియజేశారు




## అనంతలో డిడివో కార్యాలయం ప్రారంభం

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, పౌరులకు వేగవంతంగా సేవలు అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం నూతన సంస్కరణలో భాగంగా డివిజనల్ అభివృద్ధి అధికారి (డిడివో)లను ఇప్పటికే నియమించింది. అయితే ఆ అధికారులకు ప్రత్యేక కార్యాలయాలను ఏర్పాటు చేస్తూ.. రాష్ట్ర వ్యాప్తంగా 77 డిడివో కార్యాలయాలను గురువారం వర్చువల్ గా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రారంభించారు. ఈ క్రమంలోనే అనంత పురము డివిజన్‌కు సంబంధించిన డిడివో కార్యాలయాన్ని అనంతపురము రూరల్ మండలం రూరల్ పంచాయతీలోని సచివాల యం 2లో పై అంతస్థు భవనంలో జిల్లా పరిషత్ డిప్యూటి సీఈవో వెంకట సుబ్బయ్య, డిపివో నాగరాజు నాయుడు, డ్వామా పిడి సలీమ్ బాషా,ఎంపిపి గుజ్జుల వరక్ష్మి, పంచాయతీ సర్పంచ్ ఉదయ్ శంకర్, ఎంపిటిసిలు ఆశాజ్యోతి,ఆదినారాయణలు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.

అనంతరం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర ఉన్నతాధికారుల డిడివో కార్యాలయాల ప్రారంభోత్సవ వర్చువల్ కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో డిడివో నాగశివలీల, పిఆర్‌డిఇ లక్ష్మీనారాయణ , డిఎల్‌పీఎవో విజయ్‌కుమర్, 12 మండలాల ఎంపీడీవోలు, ఏపీడీలు, ఏపివోలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలపై అధికారులు దాడులు



**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :** ఎరువుల దుకాణాలపై అధికారులు ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. గుంతకల్లు పట్టణం లోని ఎరువుల దుకాణాలను స్క్వాడ్ అయిన కళ్యాణదుర్గం సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీ ఎల్లప్ప, మండల వ్యవసాయ అధికారి లీనా వసుంధర ఎరువుల దుకాణాలను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. లక్ష్మీ ప్రసాద్ ఫర్టిలైజర్స్, శ్రీకృష్ణ ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ షాపులను తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలలో శ్రీకృష్ణ ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ షాపు నందు ఎరువులు 20: 20: 0 :13, 270 బ్యాగులు విలువ 378000 రూపాయలు మెగ్నీషియం సల్ఫేట్ 87 బ్యాగులు విలువ 6,525 రూపాయలు మొత్తం 384525/- రూపాయల విలువ కల ఎరువులను అనుమతులు లేనివిగా గుర్తించి అమ్మకాలను నిలుపుదల చేసినట్లు అధికారులు తెలిపారు. ఎరువుల దుకాణాలు యజమానులు తప్పకుండా నియమ నిబంధనలు పాటించాలని లేనిపక్షంలో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## అనంతపురంలో సైబర్ మోసాల ఉచ్చులో వందల మంది బాధితులు!

▸▸ మొదటి పేజీ తరువాయి

“మీ అకౌంట్లో 16 లక్షలు డిపాజిట్ అయ్యాయి,మీరు ఆ మొత్తం తిరిగి చెల్లించాలి, అని డిమాండ్ చేశారు. **బాధితుడు కన్నీరుమున్నీరై...**
సార్,,నేను ఏ డబ్బు తీసుకోలేదు, నాకు తెలియదు, నేను వివరాలు మాత్రమే ఇచ్చాను. అని వేడుకున్నా ఉపయోగం లేకుండా పోయింది.
పోలీసులు మరో షాక్ ఇచ్చారు. మిగతా ట్రాన్సాక్షన్లలో డబ్బులు పోయిన వివిధ రాష్ట్రాల అకౌంట్ హోల్డర్లు కూడా .నీ అకౌంట్ నుంచి మా డబ్బులు వెళ్లాయి. వాటికి నువ్వే బాధ్యత. అని అడగవచ్చని హెచ్చరించారు. లక్షల అప్పుతో మునిపోయిన బాధితుడు ఆవేదనతో బోరుమన్నాడు. చేసేదేమీ లేక జామీను పై బయటకు వచ్చి ఇంటికెళ్లిపోయాడు.అనంతపురంలో ఇలాంటి బాధితులు వందలు. సైబర్ నేరగాళ్ల మోసాల్లో పడిపోయి కోట్లో నష్టపోయినవారు, అకౌంట్లు మైనస్‌లోకి వెళ్లినవారు, పోలీసుల నుంచి నోటీసులు, తెచ్చుకున్నవారు అనంతపురంలో వందల సంఖ్యలో ఉన్నారు. కష్టం మీద అట్టడుగు వర్గాలు ఓ లాభం వస్తుందేమో అని ఒక అకౌంట్ ఇచ్చి మళ్లీ అదే అకౌంట్ ద్వారా వేలల్లో,లక్షల్లో ఫ్రాడ్ జరిగి జైలు ఊచలు, చూస్తున్న సంఘటనలు ఎన్నో జరుగుతున్నాయి. యువత, విద్యార్థుల్ని లక్ష్యంగా చేసుకున్న సైబర్ గ్యాంగులు నీ అకౌంట్‌లో 30,50 వేల వరకు డబ్బులు క్రెడిట్ చేస్తాం.. మాకు యూజర్ నేమ్,పాస్‌వర్డ్ ఇవ్వు. అని విద్యార్థులను వలలోకి లాగుతున్నారు. యువత మాత్రం సులువుగా ,సంపాదన కోసమే అకౌంట్ ఇవ్వడం వల్ల వారి అకౌంట్లే అంతర్జాతీయ మనీ లాండరింగ్ నెట్వర్క్‌కు వాహనాలుగా మారుతున్నాయి. **పోలీసులు స్పష్టం జాగ్రత్తే రక్షణ!**
: సైబర్ వ్యవస్థ అంతర్జాతీయ స్థాయిలో నడుస్తుండటం, టెక్ పరికరాల కొరత, నిపుణుల కొరత వంటి కారణాలతో దర్యాప్తు ఆలస్యం అవుతుందని పోలీసులు చెబుతున్నారు. అపరిచిత మెసేజ్, ఫోన్, లింక్, లోన్ ఆఫర్లు వెంటనే బ్లాక్ చేయాలి. అకౌంట్ వివరాలు ఎవరికీ ఇవ్వొద్దు.

## పరీక్ష ఫీజులను అధికంగా వసూలు చేస్తే చర్యలు తప్పవు

**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :** కార్పొరేట్, ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలో ఎవరైనా పరీక్ష ఫీజులను అధికంగా వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎంఈఓ 1 కొల్లాయప్ప హెచ్చరించారు. పదవ తరగతి పరీక్షల విషయంలో ప్రభుత్వం నిర్దేశించిన ఫీజులను మించి అధికంగా వసూలు చేస్తూ పిల్లలను, వారి తల్లిదండ్రులను ఇబ్బందికి గురి చేస్తున్నట్లు అనేకమంది తమ దృష్టికి తెస్తున్నట్లు చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం తీసుకోవాలని లేనిచో తప్పక చర్యలు తీసుకుంటామని అన్నారు.

## నగరవనం పార్కును ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో ప్రారంభిస్తాం

### ఆహ్లాదకరంగా నగరవనం పార్క్

### అధికారులతో కలిసి నగరవనం పార్కును పరిశీలించిన ఎమ్మెల్యే



**కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ :** పట్టణంలోని నగరవనం పార్క్ ప్రారంభానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా ప్రారంభిస్తామని ఎమ్మెల్యే సురేంద్రబాబు పేర్కొన్నారు. అధికారులతో కలిసి ప్రారంభానికి సిద్ధంగా ఉన్న నగరవనం పార్కును ఎమ్మెల్యే సురేంద్రబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ నగరవనం పార్క్ ఆహ్లాదకరంగా పట్టణ ప్రజలు వేరే ప్రాంతాలకు వెళ్లి ట్రెక్కింగ్ చేయాల్సిన లేదని, మన ప్రాంతంలోనే ఉండటం మన అదృష్టమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ట్రెక్కింగ్ చేసే వారికోసం మట్టి రోడ్డును వేయిస్తానని ఎమ్మెల్యే అన్నారు. త్వరలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా నగరవనం పార్కును ప్రారంభించి, ప్రజలకు పార్కును సందర్శించడానికి అందుబాటులో తీసుకొస్తామన్నారు. నగరవనం పార్కు తీర్చిదిద్దడానికి అటవీ శాఖ అధికారులు కృషి చేశారన్నారు. రాబోయే రోజుల్లో పట్టణాభివృద్ధికి , మరింత కృషి చేస్తానని ఎమ్మెల్యే సురేంద్రబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వసంత బాబు, మున్సిపల్ కమిషనర్ భార్గవ్, అటవీ శాఖ అధికారులు, ప్రజలు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ కార్యక్రమాలు

### విజయవంతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు

### డిసిసి అధ్యక్షులు ఎంహెచ్ ఇనాయతుల్లా



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** ఏపిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిళా రెడ్డి ఆదేశాల మేరకు ఎఐసిసి అబ్జర్వర్ అజయ్ సింగ్, పిసిసి అబ్జర్వర్ తులసిరెడ్డి, ఏఐసీసీ సభ్యులు కమలమ్మ నేతృత్వంలో శ్రీ సత్య సాయి జిల్లాలో ఉన్న 7నియోజకవర్గములలో కాంగ్రెస్ పార్టీ సంస్థగత నిర్మాణ కార్యక్రమాలు విజయవంతముగా జరిగాయని ఈ సమావేశాలు నవంబర్ 28 నుండి డిసెంబర్ 4 వరకు జరిగిన కార్యక్రమాల్లో గురువారం దిగ్విజయంగా ముగిశాయన్నారు. ఈ కార్యక్రమాలకు సహకారం అందించిన కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్లు, వివిధ హోదాలు, పదవులు పొందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులకు ధన్యవాదాలు తెలుపుచున్నాను. వీరితో పాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులకు ఈ సమావేశములు జయప్రదం చేసినందుకు శ్రీ సత్య జిల్లా డిసిసి అధ్యక్షులు ఎంఎచ్ ఇనాయతుల్లా ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## మెగా పిటిఎం కార్యక్రమం జయప్రదం

**గుడిబండ మేజర్ న్యూస్ :** గుడిబండ మండల కేంద్రంలోని శుక్రవారం ఉదయం 11.30 గంటలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణ లో మెగా పిటిఎం” కార్యక్రమం నిర్వహించబడును ఈ కార్యక్రమానికి మడకశిర శాసనసభ్యులు ఎం.ఎస్.రాజు మరియు మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి



మరియు మండలం తెలుగు దేశం పార్టీ స్థానిక ముఖ్య నాయకులు అనుబంధ కమిటీ సభ్యులు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు కార్యకర్తలు జయప్రదం చేయవలసిందిగా తెలియజేశారు.

## మున్సిపల్ చైర్మన్ ఎన్నికకు నోటిఫికేషన్ జారీ...

### ఈనెల 11న మున్సిపల్ ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్

**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం మున్సిపల్ చైర్మన్ ఎన్నికలకు ఆంధ్రప్రదేశ్ ఎన్నికల అధికారి నోటిఫికేషన్ జారీ చేశారు. ఈనెల 11వ తేదీన మున్సిపల్ ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు మున్సిపల్ కమిషనర్ వంశీ భార్గవ్ కు నోటిఫికేషన్ అందినట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## బాల్య వివాహాలను రూపుమాపుదాం

### ఐసిడిఎస్ సిడిపిఓ శ్రీదేవి



**కూడేరు మేజర్ న్యూస్:** కూడేరు మండలం కేజీబీవీ పాఠశాల యందు, గురు వారంమహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలికల రక్షణ, విద్య, చట్టపరమైన అవగాహన పెంపును లక్ష్యంగా నిర్వహిస్తున్న ప్రత్యేక 16 రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా5వ రోజుకూడేరు మండలం లోని కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయం లో ఐసిడిసి సిడిపిఓ శ్రీదేవి బాల్య వివాహాలను రూపుమాపాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ మరియు ప్రాజెక్ట్ డైరెక్టర్ఈ అరుణ కుమారి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి మహిళా శిశు సంక్షేమ శాఖ మిషన్ కోఆర్డినేటర్ డా.బి.ఎన్.శ్రీదేవి అధ్యక్షత ఆధ్వర్యంలో నిర్వహించారు. కలెక్టర్ లక్ష్యం అనంతపురాన్ని బాల్యవివాహాలు లేని జిల్లాగా రూపొందించడం. దీనికి ప్రతి శాఖ, పాఠశాలలు, ఉపాధ్యాయులు గ్రామీణ ప్రాంతాల్లో బాలబాలికలు చాలా అంశాల్లో దృఢంగా ఉన్నారని వారికి నైతిక విలువలతో కూడిన విద్య క్రమశిక్షణ ఇవ్వాలని కూడేరు మండలంలో అన్ని కళాశాలలో పాఠశాలలో బాలికల బాలుర అభ్యున్నతికి ప్రణాళిక బద్ధంగా అవగాహన సదస్సులు అన్ని డిపార్ట్మెంట్ల సమన్వయంతో ఏర్పాటు చేస్తామని వారి పేర్కొన్నారు. కార్యక్రమంలోఉమాదేవి ప్రిన్సిపాల్, సూపర్వైజర్ ఇతర బోధనా సిబ్బంది విద్యార్థినులు పాల్గొన్నారు.

## కష్టపడి చదివితేనే ఉన్నత ఫలితాలు సాధిస్తారు

▸▸ మొదటి పేజీ తరువాయి

నాణ్యమైన డ్రస్సులు, స్కూల్ బ్యాగులుతో పాటు పాఠశాలల్లో చదువుకునేందుకు చక్కటి వాతావరణం, మరుగుదొడ్లు, స్వచ్ఛమైన తాగునీటి సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. నాణ్యమైన విద్యను అందరికీ అందిస్తే మంచి పౌరులుగా తయారవుతున్న ఉద్దేశం ఆయన ప్రత్యేక శ్రద్ధ పెట్టారన్నారు. విద్యలో నైపుణ్యత సాధించి డాక్టర్లు, ఇంజనీర్లు, సాఫ్ట్వేర్ ప్రొఫెషనల్ లాంటి పోస్టులతో జీవన ప్రమాణాలను మెరుగుపరుచుకుంటారన్నది ఆయన ఉద్దేశమన్నారు. తద్వారా అందరికీ ఉజ్వలమైన భవిష్యత్తు కల్పించాలని ఆయన సంకల్పించారు. జీవితంలో మీరు ఏమి కావాలనుకుంటున్నారో ప్రతి ఒక్కరూ ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని సూచించారు. దాన్ని సాధించడానికి నిరంతరం కష్టపడాలని గుర్తుచేశారు. చదువుకొనే పిల్లలు ముఖ్యంగా సెల్ఫోన్, టీవీ, ఇంటర్నెట్ లాంటి మాధ్యమాల జోలికి వెళ్లకూడదన్నారు. మీ లక్ష్య సాధనకు అవి ప్రతి బంధకాలుగా ఏర్పడతాయనీ ఎమ్మెల్యే ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వన్నారెడ్డి, రాష్ట్ర ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ ఆనంద్ రాజు, మాజీ కన్వీనర్ లాలేప్ప, రైస్ మిల్ చంద్ర, చాంద్ బాషా, ఎస్కే మల్లికార్జున, రమేష్, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## బడి పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలి

### ఎంఈఓ 2 తిమ్మప్ప



**వజ్రకరూర్ మేజర్ న్యూస్ :** బడి పిల్లలకు నాణ్యమైన, రుచికరమైన మధ్యాహ్న భోజనం అందించాలని ఎంఈఓ 2 తిమ్మప్ప సూచించారు. గురువారం మండలంలోని చాయాపురం మండల పరిషత్ ప్రాథమికొన్నత పాఠశాలను ఎంఈఓ 2 తిమ్మప్ప ఆకస్మికంగా తనిఖీ చేశారు. బడి పిల్లలకు ప్రభుత్వం అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకాన్ని పరిశీలించారు. నిర్దేశిత మెనూ పక్కాగా అమలు చేయాలని, పౌష్టికాహారాన్ని బడి పిల్లలందరికీ అందించాలని భోజన పథకం నిర్వాహకులకు ఆదేశాలు ఇచ్చారు. మధ్యాహ్న భోజనంలో ఎలాంటి తేడాలు ఉన్నా చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్. రజాక్ వలి పాల్గొన్నారు.

## హుబ్లీ-హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్‌కు ఈనెల 10 నుంచి ఎల్ హెచ్ బీ బోగీలు...



గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్: తెలుగు రాష్ట్రాల నుంచి వివిధ ప్రాంతాల మధ్య రాకపోకలు సాగించే మరికొన్ని రైలు సర్వీసులకు ఈనెల 10 నుంచి అత్యాధునిక యాంత్రిక, సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన ఎల్ హెచ్ బీ బోగీలతో నడపాలని రైల్వేశాఖ నిర్ణయించింది. ఈనెల 10 నుంచి హైదరాబాద్ నుండి హుబ్లీ వెళ్ళే నంబర్ 17319 ఎక్స్ ప్రెస్ కు, అలాగే ఈనెల 11 నుంచి హుబ్లీ నుండి హైదరాబాద్ వెళ్ళే నంబర్ 17320 ఎక్స్ ప్రెస్ రైలు సర్వీసులకు ఎల్ హెచ్ బీ బోగీలతో నడుపుతున్నట్లు వారు తెలిపారు. ఫిబ్రవరి 06 నుంచి ఈరైలు సర్వీసులకు 17050/49 కొత్త నంబర్ లతో నడుపుతున్నామన్నారు. ఈరైలు సర్వీసులకు లింక్ గా తిరిగే హైదరాబాద్-తాంబరం- హైదరాబాద్ మధ్య తిరిగే నంబర్ 12760/58 చార్మినార్ ఎక్స్ ప్రెస్ రైలు సర్వీసులను సైతం ఎల్ హెచ్ బీ బోగీలతో నడుపుతున్నట్లు తెలిపారు. ఈరైళ్ళకు ప్రస్తుతం ఉన్న 15 ఐ సి ఎఫ్ బోగీల స్థానంలో ప్రయాణీకుల సౌకర్యార్థం 22 ఎల్ హెచ్ బీ బోగీలతో నడుపుతున్నట్లు వారు తెలిపారు.

## డిడిఓ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

### వర్చువల్ గా ప్రారంభించిన ఉపముఖ్యమంత్రి



కళ్యాణదుర్గం రూరల్, మేజర్ న్యూస్ : పట్టణంలోని డివిజనల్ డెవలప్మెంట్ అధికారి కార్యాలయమును, వర్చువల్ గా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రారంభించారు. కార్యాలయ శిలా పథకాన్ని ఎమ్మెల్యే సురేంద్రబాబు, ఆవిష్కరించి, కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వర్చువల్ గా కార్యాలయాన్ని ప్రారంభించారని, ఉప ముఖ్యమంత్రి కి ఎమ్మెల్యే సురేంద్రబాబు కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామీణ అభివృద్ధి వేగవంతం జరిగేందుకు దోహదపడుతుందని ఎమ్మెల్యే సురేంద్రబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన ఘంటసాల సంగీత విభావరి..



అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్ : సంగీత సామ్రాజ్యానికి మకుటం లెజెండరీ ఘంటసాల వెంకటేశ్వరరావు జయంతి పురస్కరించుకొని లలిత కళ పరిషత్ లో సంగీత విభావరి ఆహుతులను అలరించింది. నగరంలోని లలిత కళాపరిషత్తు లో ఘంటసాల సంగీత విభావరి, లలిత కళాపరిషత్ సంయుక్తంగా వెంకటేశ్వర్లు 103 వ జయంతి వేడుకలను నిర్వహించారు. ముఖ్య అతిథులుగా డిఆర్ఓ మా లోల, రవికాంత్ రమణ పరిషత్ కార్యదర్శి పద్మజ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఘంటసాల పాడిన పాటల యొక్క గొప్పతనాన్ని వివరించారు. అనంతరం కళాకారులు ఘంటసాల పాడిన భక్తి గీతాలు, ప్రణయ గీతాలు విరహ గీతాలు పాడి ఆహుతులను ఆనంద పరవశంలో ముంచేత్తారు. కార్యక్రమంలో రామ్ గోవింద్ సాగర్, వెంకటేష్ సుబ్బయ్య,అస్లాం భాష లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## 7న మహిళల వాలీబాల్, టేబుల్ టెన్నిస్ పోటీల ఎంపిక

**అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ కళాశాల స్వయం ప్రతిపత్తి అనంతపురం లో 7వ తేదీన శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ అంతర్ కళాశాలల మహిళల వాలీబాల్ మరియు టేబుల్ టెన్నిస్ పోటీలు నిర్వహిస్తున్నట్లు మహిళ పోటీల ఆర్గనైజింగ్ చైర్మన్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి పద్మశ్రీ తెలియజేశారు. ఇందులో శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ పరిధిలో రెగ్యులర్ చదువుతున్న విద్యార్థినిలు అర్హులని, ఈ నెల 6 తేదీ 10 గంటల లోపల పాల్గొనేటువంటి కళాశాలల వివరాలను కళాశాల ఫిజికల్ డైరెక్టర్ శ్రీరామ్ సెల్ నెంబర్ 9493348808 తెలియజేయాలని కోరారు.

# రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పునర్ వైభవం తథ్యం




**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెస్లో కాంగ్రెస్ పార్టీకి పునర్ వైభవం తప్పక వస్తుందని పార్టీ పరిశీలకులు అజయ్ సింగ్ ,తులసి రెడ్డి, కమలమ్మ, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు కోటా సత్యం పుట్టపర్తి సమన్వయకర్త దాదిరెడ్డిమధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ మేరకు గురువారం పుట్టపర్తి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ దాదిరెడ్డి మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంఘటన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమం పుట్టపర్తిలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి పరిశీలకులు, కర్ణాటక ఎమ్మెల్యే డాక్టర్ అజయ్ సింగ్ ,రాజ్యసభ మాజీ సభ్యులు ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ,మాజీ శాసన సభ్యురాలు కమలమ్మ, సత్యసాయి జిల్లా అధ్యక్షులు ఇనయతుల్లా,కదిరి అసెంబ్లీ సమన్వయకర్త షాన్వాజ్ కోట సత్యం, పుట్టపర్తి నియోజకవర్గం లోని అన్నీ మండలాల అధ్యక్షులు, పాల్గొన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రాష్ట్రానికి సంజీవని లాంటి ప్రత్యేక హోదా ఇవ్వకుండా ,రాయలసీమకు ఉత్తరాంధ్రకు బుందేల?ండ్ తరహా ప్రత్యేక ప్యాకేజీ నిధులు ఇవ్వకుండా ,విభజన చట్టంలోని అనేక అంశాలు అమలు చేయకుండా రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిందన్నారు. రాష్ట్రంలోని ప్రాంతీయ పార్టీలు వైకాపా, టిడిపి జనసేన లు బిజెపి చేతిలో కీలుబొమ్మలుగా మారి రాష్ట్ర శ్రేయస్సును మరిచిపోయాయన్నారు .వైకాపా, టీడీపీల పాలనలో రాష్ట్రం అప్పుల కుప్ప అయిందని, రైతుల పరిస్థితి దయనీయంగా తయారైందని,మద్యం ఏరులై పారుతోందని, జూదం విచ్చలవిడిగా సాగుతోందని, రాష్ట్రంలో కక్ష రాజకీయాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని వారు అన్నారు. ఈ నేపథ్యంలో అటు కేంద్రంలో ,ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావలసిన చారిత్రిక ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని ,అందుకోసం వచ్చే ఎన్నికల నాటికి పార్టీని సంస్థగతంగా బలోపేతం చేసే కార్యక్రమాన్ని కాంగ్రెస్ అధిష్టాన వర్గం చేపట్టిందని అందులో భాగంగా జిల్లా కమిటీని బలోపేతం చేసే పని లో భాగంగా సంఘటన శ్రీజన్ అభియాన్, కార్యక్రమం చేపట్టిందని. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## 18నెలల్లో వంతెన పూర్తి చేస్తాం

▸▸ మొదటి పేజీ తరువాయి

మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి విలాసాలకు, తిరగడానికి, దాదాపుగా 222 కోట్ల రూపాయలు ఖర్చులు చేశారని ఎమ్మెల్యే మండిపడ్డారు. గత సీఎం 12లక్షల కోట్లు అప్పులు చేసి రాష్ట్రాన్ని కష్టాల్లో నెట్టారని, ప్రతి నెల ఉద్యోగులకు జీతాలు ఇవ్వడానికి కూడా రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం లేదన్నారు. కేంద్ర పెద్దలతో మాజీ సీఎం సఖ్యతతో రాష్ట్రానికి నిధులు తెస్తున్నారన్నారు. గత ఎన్నికల సమయంలో మాజీ ఎంపీ తలారి రంగయ్య టెండర్లకు పిలవకుండా, శంకుస్థాపన చేయడం, కొబ్బరికాయ కొట్టడం, ప్రజలను మబ్బు పెట్టడానికా అని ఎమ్మెల్యే సురేంద్రబాబు మండిపడ్డారు. మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఎప్పటికీ మళ్ళీ సీఎం కాలేడని, ఎమ్మెల్యే బహిరంగ సభలో తేల్చి చెప్పారు. నా బోర్డు ద్వారా 30 కోట్ల రూపాయలు నూతన రోడ్ల నిర్మాణానికి మంజూరు అయిందన్నారు. గత ఐదు సంవత్సరాల వైసిపి పరిపాలనలో ఏ గ్రామంలో ఏ ఒక్క రోడ్డు కూడా వేయలేదని, ఎంపీ రంగయ్య గ్రామాలు సమస్యలను గమనించాలన్నారు. నూతన వంతెన, రహదారులు నిర్మాణానికి టెండర్లు వేయడానికి కాంట్రాక్టర్ ముందుకు రాకపోయినా, బెంగళూరులో సిరపడ్డ నా మిత్రుడు సహాయంతో నేనే కాంట్రాక్టర్ గా పనులు పూర్తి చేస్తానన్నారు. అదేవిధంగా ప్రతి సచివాలయానికి పేద ప్రజల శవాన్ని తీసుకురావడానికి, వాహనాలను ఏర్పాటు చేస్తామన్నారు. చెలమేపల్లి గ్రామ సమీపంలో ట్రాక్టర్ బోల్తా పడి పదిమందికి గాయాల కాగా మెరుగైన చికిత్స కొరకు బెంగళూరు తరలించామన్నారు. అందులో అందులో అనసూయమ్మకు 6 లక్షల రూపాయలు మరొకరికి నాలుగు లక్షల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ అందించామన్నారు. త్వరలోనే బీటీపి పనులు పూర్తిచేసి 114 చెరువుల కు నీళ్లు ఇచ్చి ప్రజల సంతోషాన్ని పంచుకోవడానికి నేను సర్వశక్తులతో కృషి చేస్తానన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడమే నా లక్ష్యం అని ఎమ్మెల్యే సురేంద్రబాబు అన్నారు. పాత్రికేయుల కష్టాన్ని గుర్తించి అన్న విధాలుగా ఆదుకుంటానన్నారు. మండల కన్వీనర్ పాల బండ్ల శ్రీరాములు, జడ్పిటిసి ప్రభావతమ్మ, మార్కెట్ యార్డ్ చైర్పర్సన్ లక్ష్మీదేవి, మార్కెట్ యాడ్ డైరెక్టర్ కుబేర్ యాదవ్, బి టి పి ప్రాజెక్ట్ వైస్ చైర్మన్ సుభాన్, బుడిమేపల్లి సురేష్, కోనాపురం మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసర వైద్య విభాగంలో మెరుగైన వైద్యం

### రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి అత్యవసరంగా వైద్యం



**అనంతపురం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి లో ఉన్న అత్యవసర వైద్య విభాగానికి చేరుకున్న గుర్తు తెలియని వ్యక్తికి మెరుగైన వైద్య సేవలను అత్యవసర వైద్య విభాగానికి సంబంధించిన వైద్య బృందం డాక్టర్ శ్రీనివాసులు డాక్టర్ మనోహర్ రెడ్డి డాక్టర్ నూరుల్లా ఖాన్ డాక్టర్ మహేష్ తో పాటు డాక్టర్ దుర్గాప్రసాద్ ప్రత్యేక చొరవతో వైద్య సేవలను అందించారు. జిల్లాలోని గార్లదిన్నె సమీపంలో జాతీయ రహదారిపై బుల్లెట్ వాహనం అదుపుతప్పి బోల్తాపడడంతో తీవ్రంగా గాయపడిన నార్పల మండలం వెంకటాపురం కు చెందిన శ్రీనివాసరెడ్డి నీ గుర్తించిన స్థానికులు 108 మరియు పోలీసుల సహాయంతో అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చేర్చారు. అప్పటికే అతని పరిస్థితి అత్యంత విషమంగా ఉందని గమనించిన వైద్య బృందం మెరుగైన వైద్య సేవలను అందించేందుకు ప్రత్యేక చొరవ చూపారు.. అత్యవసర వైద్య విభాగంలో మెరుగైన వైద్యాన్ని అందించే దిశగా చర్యలు చేపడుతున్నట్లు వారు వెల్లడించారు. ఇందులో భాగంగా ప్రత్యేకమైన వసతి ఉన్న నేపథ్యంలో రోగికి మెరుగైన వైద్యాన్ని అందిస్తున్నామని తెలిపారు. దీంతో ఆయన ఆరోగ్యం కుదుటపడగా వారి కుటుంబ సభ్యులు అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చేరుకొని అక్కడి నుంచి మెరువైన వైద్య సేవల కోసం బెంగళూరుకు తరలించారు.

## ఫర్టిలైజర్స్ దుకాణంలో వ్యవసాయ అధికారుల తనిఖీలు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : నగర శివారులోని కక్కలపల్లి టమాటా మండి సమీపంలోనీ శ్రీహరి ఫర్టిలైజర్స్ దుకాణం లో వ్యవసాయ శాఖ అనంతపురం డివిజన్ అధికారి అల్తాఫ్ అలీ ఖాన్, రూరల్ మండల వ్యవసాయ అధికారి వెంకట్ కుమార్ లు గురువారం సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫర్టిలైజర్స్ దుకాణంలో 0 ఫార్ములు లేని రూ.94,420 విలువచేసే 700 కేజీల/లీటర్ల ఎరువుల అమ్మకాలను నిలుపుదల చేసినట్లు వ్యవసాయ అధికారులు తెలియజేశారు.

## ఎమ్మెల్యే జేసీ నివాసంలో ప్రజాదర్బార్

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** పట్టణంలోని జేసీ స్వగృహం నందు ప్రజా సమస్యల పరిష్కారం కోసం శనివారం ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి అన్ని మండలాల పరిధిలో అధికారులు హాజరవుతున్నట్లు తెలిపారు. కావున ఈ అవకాశాన్ని తాడిపత్రి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# మినీ కలెక్టర్ల ఏర్పాటు చారిత్రాత్మక నిర్ణయం

**-రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**
**-డిప్యూటీ సీఎం పవన్ సేవలు ప్రశంసనీయం**
**-ప్రజావేదికను జగన్ కూలిస్తే... పాలనా సౌలభ్యం కోసం**
**-మేం కార్యాలయాలు నిర్మిస్తున్నాం... మంత్రి సవిత**
**-డీడీవో కార్యాలయాన్న ప్రారంభించిన మంత్రి సవిత**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్:** పంచాయతీరాజ్ వ్యవస్థలో నూతన సంస్కరణలతో కూటమి ప్రభుత్వం పాలన ను ప్రజల చెంతకు చేర్చిందని, ప్రజా సమస్యల పరిష్కారా నికి మినీ కలెక్టరేట్లు మంచి వేదికలవుతాయని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. డివిజనల్ స్థాయిలో అన్ని కార్యాలయాలు ఒకే గొడుగు కిందకు తీసుకురావడం వల్ల అటు ప్రజలకు, ఇటు పాలనకు ఎంతో మేలు కలుగుతుందన్నారు. తమ ప్రభుత్వం ప్రజల అభ్యున్నతి కోసం కార్యా లయాలు నిర్మిస్తుంటే, ప్రజాధనంతో నిర్మించిన ప్రజావేదికను కూల్చిన ఘనత జగన్ ది అని విమర్శించారు. పెనుకొండలో గురువారం నిర్వహించిన నూతన డీడీవో కార్యాలయం ప్రారంభోత్సవంలో మంత్రి సవిత పాల్గొన్నారు. ముందుగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాన్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి సవిత పాల్గొన్నారు. మంత్రి సవిత మాట్లాడుతూ, పంచాయతీ రాజ్ వ్యవస్థ లో సంస్కరణ నాంది పలికిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అభినందనలు తెలుపుతూ.. ఈ నిర్ణయం ఎంతో చారిత్రాత్మకమని కొనియాడారు. డివిజన్ స్థాయిలో అభివృద్ధి కార్యక్ర మాలను నిర్వహించే శాఖలన్నింటినీ ఒకే గొడుగు కిందకు తీసుకురావడం వల్ల అటు ప్రజలకు, ఇటు పాలనకు ఎంతో మేలు కలుగుతుందన్నారు. ముఖ్యంగా ప్రజా సమస్యల పరిష్కారానికి మినీ కలెక్టరేట్లు మంచి వేదికలవు తాయన్నారు. మినీ కలెక్టరేట్లకు శాశ్వత భవనం ఉండేలా చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం పవన్ కు మంత్రి సవిత సూచించారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్ఫూర్తి

పంచాయతీ రాజ్ శాఖ మంత్రి గా, డిప్యూటీ సీఎంగా పవన్ కల్యాణ్ పనితీరే తమ స్ఫూర్తి అని మంత్రి సవిత తెలిపారు. కూటమి ప్రభుత్వం నేతృత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల్లో జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, కాలువలు, గోకులం షెడ్లు నిర్మిస్తున్నామన్నారు. ప్రజా సంక్షేమానికి,అభివృద్ధికి పెద్దపీట వేస్తూ పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఆ శాఖ ఉద్యోగుల ఉన్న తి కోసం పదోన్నతి కల్పిస్తూ కీలక నిర్ణయం తీసుకున్నారన్నారు. తాము చిరకాలంగా కోరు తున్న ప్రమోషన్లు రావడంతో పంచాయతీరాజ్ ఉద్యోగులు ఎంతో ఆనందంగా ఉన్నారని, కూటమి ప్రభుత్వం పట్ల, డిప్యూటీ సీఎం పట్ల వారు ఎంతో కృతజత చూపుతున్నారని వివరించారు. మరింత నిబద్ధతతో పనిచేసి డిప్యూటీ సీఎంకు, ప్రభుత్వానికి మంచి పేరు తీసు కొచ్చేలా పనిచేస్తామని చెబుతున్నారన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్ఫూర్తితో మరింత ఉత్సాహంతో పని చేస్తున్నామని మంత్రి సవిత తెలిపారు.

## జగన్ కూలిస్తే...మేం నిర్మిస్తున్నాం...

అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడుతూ ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారం చూపాలన్న లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్తంగా 77 డీడీవో కార్యాలయాలను కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని వెల్లడించారు. డివిజన్ స్థాయిలో ఉన్న అన్ని శాఖలను ఒకే గొడుగు కిందకు తీసుకొస్తూ... డీడీవో కార్యాలయా ను మినీ కలెక్టర్లగా రూపొందిస్తోందని తెలిపారు. ఇలా అన్ని కార్యాలయాలు ఒకే చోట ఉండడం వల్ల పాలనా సౌలభ్యం కలగడమే కాకుండా ప్రజా సమస్యలకు కూడా తక్షణ పరిష్కారం లభిస్తాయన్నారు. 2014-19 మధ్య రాష్ట్రంలో గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా ఆనాడు గ్రామాల్లో బీటీ రోడ్లు, సీసీ రోడ్లు, కాలువలు నిర్మించాలన్నారు. గ్రామాల్లో ఎల్ఈడీ బల్బులతో వీధి దీపాలు ఏర్పాటు చేశామన్నారు.మరోసారి కూటమి ప్రభుత్వం రావడంతో, గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యమిస్తున్నామన్నారు. సీఎం చంద్రబాబు సూచనల మేరకు కేంద్ర నుంచి నిధులు తీసుకురావడంతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ప్రజాధనంతో నిర్మించిన ప్రజావేదికను జగన్ కూలిస్తే... పాలన సౌలభ్యం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నూతన కార్యాలయాలు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర కార్పొరేషన్ చైర్మన్ వెంకటరమణ, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు, డీడీవో రామకృష్ణయ్య, వివిధ శాఖల అధికారులు, పలువురు ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నల్లలమ్మ విగ్రహ ప్రతిష్ట పూజలు 41 రోజులు పూర్తి..

**మంగళవారం నల్లలమ్మ అమ్మవారికి బోనాల జాతర**



**కూడేరు మేజర్ న్యూస్:** స్థానిక మండల కేంద్రంలోని కూడేరు యందు గ్రామ దేవత అయిన నల్లలమ్మ దేవతను విగ్రహ ప్రతిష్ట అక్టోబర్ నెల 23వ తేదీ అమ్మవారిని అంగరంగ వైభవంగా గ్రామ పురవీధుల గుండా ఊరేగింపు తో అమ్మవారిని దేవాలయము నందు ప్రతిష్ట చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కలిసికట్టుగా అమ్మవారి 41 రోజు పూజలు భక్తిశ్రద్ధలతో ప్రతిరోజు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ,మాంసాహారం, చికెన్ మటన్ అలాంటివి గ్రామం లేక ప్రవేశించకుండా గ్రామంలో ఎవరు భుజించకుండా నల్లలమ్మ గ్రామ దేవతను భక్తిశ్రద్ధలతో పూజించారు. మహిళలు అమ్మవారికి పసుపు కుంకుమ పట్టు వస్త్రములు చీరలు అమ్మవారికి మృక్కులుగా తీర్చుకున్నారు. బుధవారం ఆఖరి రోజు కావడంతో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరణ చేసి వివిధ రకాల పుష్పాలు వెండి వస్త్రాలతో అమ్మవారిని అభిషేకించి భక్తులకు తీర్థ ప్రసాదములు అందజేశారు. 41 రోజు ఆఖరి రోజున క్రీస్తు శేషులు గొల్ల అంజినప్ప, వీరి భార్య సంగమ్మ, కుమారుడు గొల్ల వెంకటేష్ యాదవ్ భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్య నిర్వాహకులు, గ్రామ పెద్దలు మాట్లాడుతూ... 9వ తేదీ మంగళవారం అమ్మవారికి బోనాల జాతర ఉంటుందని గ్రామ పెద్దలు తెలిపారు.

# శ్రీ హెంజెరు సిద్దేశ్వర స్వామి దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే



**అమరాపురం మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని హేమావతి గ్రామంలో వెలిసిన సిద్ధేశ్వర స్వామి దేవాలయంలో ఘనంగా లక్ష దీపోత్సవాలు మరియు పూల రథోత్సవం ఉత్సవాలలో భాగంగా మడకశిర నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి దంపతులు సిద్దేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. వారి వెంట స్థానిక మండలంలోని నాయకులు హాజరైనారు. ఈ కార్యక్రమంలో మాజీ జేవీఎస్ కన్వీనర్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ ఈరన్న, మాజీ సింగల్ విండో అధ్యక్షుడు చిక్కన్న, నాయకులు డీలర్ శివకుమార్, సోమశేఖర్ స్వామి, మిరుప సముద్రం మాజీ డీలర్ రంగస్వామి, బడిగె తిమ్మన తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గుడ్డం రంగనాథ స్వామి ఆలయ ప్రాంగణంలో.. గురు దత్తాత్రేయ జయంతి వేడుకలు



**హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం పట్టణంలోని గుడ్డం శ్రీ రంగనాథస్వామి దేవాలయ ప్రాంగణంలో ఉన్న గురు దత్తాత్రేయ ఆలయంలో దత్తాత్రేయ జయంతి వేడుకలు వైభవంగా జరిగాయి. మార్గశిర మాస పౌర్ణమి డిసెంబర్ 4, 2025న ఈ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. భక్తజనులు భారీ సంఖ్యలో హాజరై, ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేపట్టారు.ఉత్సవ వివరాలుప్రతి సంవత్సరం మార్గశిర పూర్ణిమ రోజున జరిగే దత్తాత్రేయ జయంతి ఈసారి డిసెంబర్ 4న జరిగింది. గుడ్డం రంగనాథస్వామి ఆలయం అతిపురాతనమైన చారిత్రక క్షేత్రం, 1488లో శ్రీకృష్ణదేవరాయలు నిర్మించినట్లు చరిత్ర ధృవీకరిస్తోంది. దేవాలయ ప్రాంగణంలోని దత్తాత్రేయ ఆలయంలో పంచామృత అభిషేకం, పుణ్య స్మరణ, అనఘ



వ్రతాలు ప్రధానంగా జరిగాయి.ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు నేతృత్వంలో ఉదయం 5:30 నుంచి 11 గంటల వరకు అభిషేకాలు, మధ్యాహ్నం 12:30కి మహా నివేదన చేశారు.

# అమడగూరు లో జరిగే మెగా పేరెంట్స్ టీచర్స్ డే కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**సమావేశానికి హాజరుకానున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె**

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్ డే కార్యక్రమాన్ని నియోజకవర్గం లోని అమడగూరు మండల కేంద్రంలో పలు పాఠశాలలో, జూనియర్ కళాశాలలో జరిగే కార్యక్రమాలలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు హాజరుకానున్నట్లు నల్లమాడ మండలం సోషల్ మీడియా కోఆర్డినేటర్, తెదేపా కోట్ల మంజునాథ్ రెడ్డి తెలిపారు. ప్రజా గ్రీవెన్స్. అమడగూరు మండల కేంద్రంలో నిర్వహిస్తున్న గ్రీవెన్స్ డే లో అమడగూరు, ఒడిసి, నల్లమాడ మండలాల ప్రజలు సమస్యలపై ఫిర్యాదులు ఎమ్మెల్యేకు ఇవ్వవచ్చని తెలిపారు.

# ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయం ప్రారంభం

**జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్**

**శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకే డివిజనల్ అభివృద్ధి అధికారి (డిడిఓ) కార్యాలయాలను ప్రభుత్వం ప్రారంభించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఏ.శ్యాం ప్రసాద్ తెలిపారు. గురువారం చిత్తూరు నుంచి వర్చువల్ విధానంలో వివిధ జిల్లాలలోని 77 డిడిఓ కార్యాలయాలను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ప్రారం భించారు. ఇందులో భాగంగా శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తికి సంబంధించి కొత్త చెరువులో నూతనంగా ఏర్పాటు చేసిన డివిజనల్ అభివృద్ధి అధికారి(డిడిఓ) కార్యాలయాన్ని డిప్యూటీ సీఎం వర్చువల్ ప్రారంభించగా, ఇందుకు సంబంధించిన శిలాఫలకాన్ని అధికారులతో కలిసి కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ ఆవిష్కరించారు. అలాగే నూతన కార్యాలయాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన వర్చువల్ వీసీని అధికారులతో కలిసి ఆయన వీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డిడిఓ కార్యాలయాన్ని ప్రారంభించడం సంతోషంగా



ఉందని, ప్రజలకు సేవలు అందించడానికి, ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఇవి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో జి ఎస్ డబ్ల్యూ ఎస్ అధికారి సుధాకర్ రెడ్డి, వివిధ శాఖల మండల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తూకాలలో వ్యత్యాసం వస్తే కఠిన చర్యలు

**చౌక దుకాణం తనిఖీ తాసిల్దార్ దేవేందర్ నాయక్**

**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రభుత్వం పంపిణీ చేస్తున్న పిడిఎస్ బియ్యం తూకాలలో తేడా వస్తే చర్యలు తప్పవని తాసిల్దార్ దేవేందర్ నాయక్ హెచ్చరించారు. గురువారం మండల కేంద్రం లోని రెండవ రేషన్ షాప్ లో ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రజలతో మాట్లాడుతూ తూకాలు సరిగ్గా ఇస్తున్నారా? లేదా? కార్డుదారులకు ఏవైనా సమస్యలు ఉంటే నిర్భయంగా తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో నాగరాణి, వీఆర్ఏ రూప గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ఉచిత వైద్య శిబిరం



చెన్నై కొత్తపల్లి, మేజర్ న్యూస్ : మండలంలోని మేడాపురం గ్రామంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ల్లో రోటరీ క్లబ్ ధర్మవరం మిడ్ టౌన్ సహ కారంతో 7వ తేదీ ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుంది అని కంటి.వైద్య శిబిరం నిర్వాహకులు రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ డి. నాగభూషణం తెలిపారు. ఈ శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహించి ఆపరేషన్కు ఎంపికైన వారిని అదే రోజు సాయంత్రం బెంగళూరులోని శంకర కంటి ఆసుపత్రికి ఆపరేషన్ కు తీసుకెళ్లడం జరుగుతుందన్నారు.ఈ క్యాంపుకు వచ్చేవారి వెంట ఆధార్ కార్డు ,రేషన్ కార్డు రెండు ఫోటోలు తీసుకుని రావాలని సూచించారు.

## మెగా పీటిఎం... విద్యార్థుల పురోభివృద్ధే లక్ష్యం.. మండల విద్యాశాఖ అధికారులు

### నేడు పాఠశాలల్లో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం...



రామగిరి మేజర్ న్యూస్ : విద్యాభివృద్ధి లక్ష్యంగా నేడు మెగాపేటియం తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించనున్నట్లు రామగిరి మండల విద్యాశాఖ అధికారులు వెంకట ప్రకాష్ శ్రీనివాసులు పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ గత సంవత్సరం తల్లిదండ్రులకు ఆటలు రంగోలి పోటీలు వంటివి నిర్వహించడం జరిగింది. అలాంటి వాటిని ఈ సంవత్సరం పక్కన పెట్టి కేవలం విద్యార్థుల ప్రగతిపైనే ఈ సమావేశం నిర్వహించనున్నారని తెలిపారు. విద్యార్థులు ఎలా చదువుతున్నారు వారి పురోభివృద్ధిని ఈ సమావేశంలో చర్చించనున్నారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో పురోగతి పాఠశాలల్లో నెలకొన్న సమస్యలపై చర్చించుకుంటారు ఉదయం తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఈ సమావేశం జరుగుతుందని అధికారులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాఠశాలల్లోనే మధ్యాహ్న భోజనం చేసి సమావేశం ముగిస్తారు అని తెలిపారు. మొదట తెలుగు తల్లి ప్రార్థన గీతంతో ఈ సమావేశాన్ని ఆరంభించాలని తర్వాత విద్యార్థుల ప్రగతిపై చర్చ సాగుతుందని అలాగే పాఠశాలల్లోని క్రీడా సామాగ్రి గ్రంథాలయాలు, విద్యాసామాగ్రిని తల్లిదండ్రులు పరిశీలిస్తారని, ఉపన్యాసాల అనంతరం విద్యార్థుల ప్రోగ్రెస్ కార్డులను తల్లిదండ్రులకు వివరించడం జరుగుతుందని మండల విద్యాశాఖ అధికారులు తెలిపారు.

## పోగొట్టుకున్న ఏడు మందికి సెల్ ఫోన్లు అందజేత



బొమ్మనహళ్, మేజర్ న్యూస్: రాయదుర్గం సర్కిల్ బొమ్మనహాళ్ మండలంలో సెల్ ఫోన్లు పోగొట్టుకున్న ఏడు మందికి ఇంటికి వెళ్లి అందజేశామని బొమ్మనహళ్ ఎస్సై నబి రసూల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాట్ బాటలో క్రియేట్ చేసిన బాధితుల కు సాంకేతిక పరిజ్ఞానంతో ఫోన్లన్నీ రికవరీ చేశామన్నారు. గురువారం మండలంలోని ఏడు మందికి ఇంటింటికి వెళ్లి అందజేశామన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఇంటికి వెళ్లి అందజేశామన్నారు. సెల్ఫోన్ పోగొట్టుకున్న బాధితులు కృతజ్ఞతలు తెలియజేశారు అన్నారు.

## బెలుగుప్పలో మెడికల్ కాలేజ్ ప్రైవేటు పరం వద్దు... కోటి సంతకాల కార్యక్రమం



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని బెలుగుప్ప గ్రామంలో మెడికల్ కాలేజీలు ప్రైవేటుపరం వద్దంటూ కోటి సంతకాల కార్యక్రమంపై వైఎస్ఆర్సిపి నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామ వైసీపీ నాయకులు పాల్గొని కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయకూడదని కోటి సంతకాల కార్యక్రమంలో పాల్గొనీ, గ్రామంలో మారెమ్మ గుడి, కొత్త కాలనీ, కమ్మరవీధి, ఓసి కాలనీ, కురుబవీది, కాలనీలలో కోటి సంతకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి కరుణాకర్, గ్రామ కమిటీ కన్వీనర్ పూల ప్రసాద్, వైసిపి నాయకులు పాతన్న, పురుషోత్తం రాజు, వెంకటేశులు, బాబు రెడ్డి, గురుమూర్తి రెడ్డి, భీమన్న, పాతన్న, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పరిపాలన సౌలభ్యం కోసమే పంచాయతీల పునర్వ్యవస్థీకరణ.

- పంచాయతీల పునర్ వ్యవస్థీకరణ జీఓకు అనుగుణంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలి.
- కొత్త పంచాయతీల ఏర్పాటుపై కసరత్తు పూర్తి చేయాలి.
- తుది నివేదికను త్వరితగతిన ప్రభుత్వ ఆమోదం కోసం పంపాలి.
- అధికారులకు ఆదేశాలు జారీచేసిన ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు.

**మడకశిర, మేజర్ న్యూస్:** నియోజకవర్గంలోని ప్రజలకు పరిపాలన సౌలభ్యం కోసం నూతన పంచాయతీలను అందుబాటులోకి తెచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని నియోజకవర్గంలోని అన్ని మండల స్థాయి అధికారులను స్థానిక ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు ఆదేశించారు. స్థానిక పట్టణంలో ఉన్న ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం నియోజకవర్గ మండల స్థాయి అధికారులతో వారు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పంచాయతీల పునర్ వ్యవస్థీకరణ ఉత్తర్వులను అనుసరిస్తూ పరిపాలనా



సౌలభ్యం కోసం తగిన విధంగా పంచాయతీలను పునర్ వ్యవస్థీకరణ చేయాలని కోరారు. మడకశిర నియోజక వర్గంలో 351 గ్రామాలకు ప్రస్తుతం 66 పంచాయతీలు మాత్రమే ఉన్నాయని, ప్రజలు పంచాయతీలకు వెళ్లాలంటే చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. పరిపాలనా సౌలభ్యం కోసం పంచాయతీలు పెంచాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, దీనికి సంబంధించిన విషయాల్లో గ్రామాల నైసర్గిక స్వరూపాలకు అనుగుణంగా పంచాయతీల పునర్ వ్యవస్థీకరణ చేయాలని కోరారు. గ్రామీణాభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీనికి సంబంధించిన ప్రతిపాదనలను తయారు చేసి తీసుకురావాలని, వాటిని ప్రభుత్వానికి అందించేందుకు అవసరమైన ఏర్పాట్లు త్వరితగతిన పూర్తిచేయాలని వారు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, పార్టీ రాష్ట్రకార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, నియోజకవర్గంలోని 5 మండలాల ఎంపీడీఓలు, ఈఓపీఆర్డీలు, అధికారులు పాల్గొన్నారు.

## ఆర్ అండ్ బి స్థలం ఆక్రమణ

**గతంలో నేరచరిత్రలో తలలు పండిన క్రిమినల్స్ తో చేతులు కలపడంతో ఏకంగా గుడిసె వేసుకొని అడ్డగా మార్చుకుంది**

**ప్రశ్నించిన వారిపై తప్పుడు ఫిర్యాదులు**

**కొబ్బరి బొండాల దుకాణం పేరిట చీకటి వ్యాపారం**

**పరిగి, మేజర్ న్యూస్:** పరిగి మండలంలోని కోడిగేనహళ్లి పంచాయతీ పరిధిలోని కాలువపల్లి గ్రామ సమీపంలోని శివాలయం వద్ద కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఓ మహిళ కొబ్బరి బొండాల దుకాణం పేరుతో ఆర్ అండ్ బి స్థలంలో ఒక అనధికారిక తాత్కాలిక షెడ్డు నిర్మించుకుంది. అయితే వ్యాపారం పేరిట రాత్రుల్లో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తూ చీకటి సామ్రాజ్యం నడుపుతోంది. ప్రశ్నించిన వారిపై పోలీసులకు తప్పుడు ఫిర్యాదులు చేసిన దాఖలాలు కూడా గతంలో ఉన్నాయి. ఆమె నిర్వహించే అసాంఘిక కార్యకలాపాల ద్వారా వచ్చే అక్రమ సంపాదనతో మండలంలోని కొంతమంది రౌడీ మూకలకు, రౌడీ షీటర్ లకు నెలసరి మామూళ్లు ఇస్తూ తన చీకటి వ్యాపారాన్ని మూడు పూలు ఆరు కాయలుగా మలుచుకుంటుంది. గతంలో ఈ దురాగతాన్ని ప్రశ్నించిన పక్కన ఉన్న భూ యజమానిపై పోలీసులకు తప్పుడు ఫిర్యాదు చేసింది. అంతేకాకుండా తన చీకటి సామ్రాజ్యానికి ఎటువంటి సమస్యలు, అడ్డంకులు రాకుండా డబ్బులకు కక్కుర్తి పడే కొంతమంది రాజకీయ నాయకులను సైతం తన అక్రమార్జన డబ్బులు వెద జల్లుతూ తన బాట రాచ బాటగా మార్చుకుంది. చీకటి పడగానే కొంతమంది యువకులు హిందూపురం పట్టణం నుంచి ద్విచక్ర వాహనాల్లో వచ్చి ఆ మహిళ వలపులో చిక్కుకొని ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా దురలవాట్లకు బానిసలవుతున్నారు. అంతేకాకుండా రాత్రుల్లో ఆ ప్రధాన రహదారి పక్కనే లారీల్లో వచ్చే లారీ డ్రైవర్లు సైతం లారీ లు పార్కింగ్ చేసి సంస్కృతి ఇక్కడ నెలకొంది. ఈ క్రమంలో లారీలు రోడ్డు పక్కనే చీకటిలో పార్కింగ్ చేయడం వలన ప్రమాదాలు కూడా చోటు చేసుకొనే అవకాశం లేకపోలేదు. ఇదిలా ఉండగా సమీపంలో ఉండే ఫ్యాక్టరీ సిబ్బంది రాకపోకలకు ఆమె దుకాణం ముందు పార్కింగ్ చేసే వాహనాలు అడ్డంకిగా ఉన్నాయని వాటిని తొలగించాలని అడిగిన పాపానికి ఏకంగా వారిపైనే పోలీసులకు తప్పుడు ఫిర్యాదులు చేయడం గమనార్హం. ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ సమాజంలో యువత ను తప్పుదోవ పట్టిస్తున్న నేపథ్యంలో భవిష్యత్తు లో ఎంతో మంది సదరు మహిళ ఉచ్చులో పడకుండా ఆమె పై సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## డిప్యూటీ ఎంపీడీవోగా ఎం.చంద్రశేఖర్ బాధ్యతల స్వీకరణ



గుమ్మగట్ట,మేజర్ న్యూస్: గురువారం గుమ్మగట్ట మండల ప్రజా పరిషత్ కార్యాలయం, నందు వజ్రకరూరు మండలం నుంచి పదోన్నతి ద్వారా డిప్యూటీ ఎంపీడీవో (గ్రామ సచివాలయాలు)గా నియమితులైన యం. చంద్రశేఖర్ తన బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయం తరఫున మండలంలో ఉండే సచివాలయ సిబ్బంది డిప్యూటీ ఎంపీడీవో కి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అలాగే ప్రజా ప్రతినిధులు ప్రజలు సహాయ సహకారం అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయరాములు ఏవో హనుమంతప్ప, ధనుంజయ ,రాజసింహ, మండల కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## హిందూపురంలో అఖండ 2 ఘన విజయం కోసం భారీ పాలాభిషేకం




హిందూపురం మేజర్ న్యూస్: అఖండ 2 సినిమా ఘన విజయం సాధించాలని స్థానిక పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ లో బాలయ్య అభిమానులు, నాయకులు ఉత్సాహం గా పాల్గొ ని పాలభిషేకం నిర్వహించారు.దఅభిమాన సేన హిందూపురం ఎన్టీఆర్ సర్కిల్ లో అఖండ 2 సినిమా ఘన విజయం కోసం పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నందమూరి బాలకృష్ణ అభిమానులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై అఖండ 2 విజయాకాంక్షలు వ్యక్తం చేశారు.పాలాభిషేకానికి హాజరైన వారు అఖండ 2 సినిమా మంచి విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ భక్తి భావంతో పాల్గొన్నారు. హిందూపురం మున్సిపల్ చైర్మన్ రమేష్, పిఏలు వీరయ్య, బాలాజీ, పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ డైమండ్ బాబా, తెలుగుదేశం సీనియర్ నాయకులు అమర్, ఆర్ఎంఎస్ షఫీ, కే. రామాంజనేయులు, చంద్రశేఖర్, రంగారెడ్డి, వీరశేఖర్,3వ వార్డ్ భాష, అన్వర్ తదితర ప్రముఖులు ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొని అభిమానులతో ఒకటయ్యారు.ఈ కార్యక్రమం ద్వారా అఖండ 2 సినిమాపై ప్రజలకు ఉన్న ప్రేమ, మద్దతు మరింత బలమైంది. హిందూపురంలోని నాయకులు, కార్యకర్తలు కలిసి అఖండ 2 సినిమా విజయాన్ని ఘనంగా జరుపుకోవాలని. అఖండ 2 విజయంతో పాటు నందమూరి కుటుంబం సుదీర్ఘ కాలం జన హృదయాలలో వెలుగునిచ్చుతుందని వారు విశ్వసిస్తున్నారు.

## వార్డు సమస్యలు పరిష్కరించండి.

**ధర్మవరం పట్టణంలోని 23 వ వార్డులో శానిటేషన్, వీధిలైట్లు, వీధి కుక్కల వల్ల సమస్యలు.**

**రాత్రివేళల్లో వీధిలైట్లు లేక ప్రజలకు తీవ్ర ఇబ్బందులు.**

**మున్సిపల్ కమిషనర్ దృష్టికి పలు సమస్యలు తీసుకువెళ్లిన వార్డు ఇన్చార్జ్ అద్ర మహేష్.**



**ధర్మవరం, మేజర్ న్యూస్:** పట్టణంలోని 23 వ వార్డు లో అనేక సమస్యలు నెలకొన్నాయని వాటి పరిష్కారం కోసం అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకు వెళ్లామని వాటిని పరిష్కరించలేదని, ఇప్పటికైనా వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని 23 వ వార్డు ఇంచార్జ్ అద్ర మహేష్ మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ.... 23వ వార్డులో డ్రైనేజీ, చెత్తా చెదారం, కాలువలలో దుర్వాసన వెదజల్లడంతో దోమలు ఎక్కువయ్యాయని, వాటి ద్వారా వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నాయని కనీసం వారంలో రెండు సార్లు అయినా కాలువలు శుభ్రపరచాలని కమిషనర్ను కోరారు. రాత్రి వేళల్లో వీధిలైట్లు వెలగక పోవడంతో చీకటిలో విష సర్పాలతో పిల్లలు వృద్ధులు ఇబ్బంది పడుతున్నారని, అంతేకాకుండా వీధి కుక్కలు ఎక్కువయ్యాయని, వాటి ద్వారా వీధిలోని పిల్లలు, వృద్ధులు ఎక్కడ కరుస్తాయోనన్న భయాందోళనలో ఉన్నారని వీటిపై త్వరితగతిన స్పందించి వార్డులో ఉన్న పలు సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ కు విన్నవించారు.

## ఏ కష్టమొచ్చినా అండగా ఉంటాం

### కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** వైఎస్సార్సీపీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులకు ఎటువంటి కష్టం వచ్చినా తాను, పార్టీ అన్ని వేళలా అండగా ఉంటామని ధర్మవరం మాజీ శాసనసభ్యులు కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి బాధితులకు హామీ ఇచ్చారు. గురువారం మండల పరిధిలోని బీడీ మర్రి, రాళ్ల అనంతపురం, సిద్ధన్నగారిపల్లి, దొరిగల్లు, మర్తాడు, ఏబీ పల్లి తండా, ముదిగుబ్బ కేంద్రాల్లో కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి పర్యటించారు. రహదారి ప్రమాదాలకు గురయ్యి చికిత్స పొందుతున్న రాళ్ల అనంతపురం గ్రామానికి చెందిన యశ్వంత్ కుమార్ రెడ్డి, ఏపీ పల్లి తండా కు చెందిన శంకర్ నాయక్, మర్తాడు చెందిన వెంకటేశులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితి, వారికి అందుతున్న వైద్య చికిత్సల గురించి ఆరా తీశారు. బీడీ మర్రి, దొరిగల్లు గ్రామాలు చెందిన వివిధ కారణాల వలన మృతి చెందిన వైకాపా నాయకులు, కార్యకర్తల కుటుంబాలను పరామర్శించి వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు నుండి సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల కన్వీనర్ సివి నారాయణరెడ్డి, వైకాపా రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు ఇందుకూరు నారాయణరెడ్డి, దొరిగల్లు చంద్ర, పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎలక్ట్రికల్ ఆటో బోల్తా, తృటిలో తప్పిన ప్రమాదం



**అమరాపురం మేజర్ న్యూస్ డిసెంబర్ 04:** మండల కేంద్రంలోని స్థానిక హెచ్పీ పెట్రోల్ బంక్ సమీపంలో మహేంద్ర గ్రానైట్ షోరూం ముందర మద్దనకుంట నుండి అమరాపురం వస్తున్న ఎలక్ట్రికల్ ఆటోకు శునకం అకస్మాత్తుగా అడ్డు రావడంతో ఆటో బోల్తా పడి ప్రమాదానికి గురైంది. వివరాల్లోకెళితే క్షతగాత్రులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఎవరికి ఎలాంటి ప్రాణాపాయం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. అయితే లక్ష్మజ్జి అనే ఓ వృద్ధురాలికి చేతికున్న 2 (పింగర్స్) వేల్లు తెగి కిందకి పడడంతో తీవ్ర రక్తస్రావం ఎక్కువ కావడంతో స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆటోలో ప్రయాణికులందరూ స్థానిక మండల పరిధిలోని మద్దనకుంట గ్రామానికి చెందిన వారీగా గుర్తించారు.

## కృష్ణా జలాల రాకతో రైతులు ఆనందం

### ఎమ్మెల్యే కందికుంటకు రైతులు కృతజ్ఞతలు



**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వంకమద్ది చెరువు గురువారం హంద్రీనీవా కృష్ణ జలాలు విడుదల చేసినట్లు ఎంపీపీ ఈటె రాము, సర్పంచ్ రాధమ్మ , రైతులు దండే రవిశంకర్, నరసింహులు ,వంకమద్ది రవి, భాష తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18వ ప్యాకేజీ లో ఉన్న హంద్రీనీవా మెయిన్ కాలువ ద్వారా వంకమద్ది చెరువుకు నీరు చేరుతున్నాయి. ఇప్పటికే మండలం లోని వెలిచలమల, గోపాలపురం, గౌకనపేట చెరువులకు నింపి, వంకమద్ది చెరువుకు నీరు పారుతోందన్నారు. ఈ చెరువు కింద ఆయకట్టు సుమారు 300 ఎకరాలకు పైగా సాగు అవుతుందని తెలిపారు. చెరువు లోకి నీరు చేరడంతో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ కు, ప్రభుత్వానికి రైతులు ధన్యవాదాలు తెలియజేశారు.

## 19వ రోజు మాలధారణ భక్తులకు అన్నదాన బిక్ష

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్:** మండల కేంద్రానికి సమీపంలో ఎం.కొత్త పల్లిబండపై వెలసిన శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామివారి సన్నిధానంలో 19వ రోజు గురువారం ఉపా ధ్యాయులు వెంకట్రామిరెడ్డి, సుకన్య దంపతుల సహాయ సహకారాలతో కుటుంబ సభ్యులు రిటైర్డ్ ఆర్మీ వెంకటరెడ్డి, శ్రావణి కలిసి అన్నదాన సత్రంలో 467 మంది అయ్యప్ప స్వామి భక్తులకు అన్నదానం బిక్ష ఏర్పాటు చేశారని ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు గురు స్వామి తెలిపారు. అయ్యప్ప స్వామి భక్తులకు అన్నదానం కార్యక్రమం అవకాశం కల్పించిన ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు గురుస్వామికి ఈసందర్భంగా రిటైర్డ్ ఆర్మీ వెంకటరెడ్డి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడంపై కృషి

### - జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్



**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన పథకం (పియండిడికేవై) ద్వారా పంట వైవిధ్యీకరణ ప్రోత్సాహం, నీటిపారుదల, కోత తర్వాతి మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడంపై కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ రైతు సంక్షేమ శాఖ కార్యదర్శి తృణాల్ ఠాకూర్ కు వివరించారు. గురువారం ఢిల్లీలోని కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ కార్యాలయం నుంచి పియండిడికేవై పథకం అమలుపై అన్ని రాష్ట్రాల కార్యదర్శులు, జిల్లా కలెక్టర్లతో కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ రైతు సంక్షేమ శాఖ కార్యదర్శి తృణాల్ ఠాకూర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి పథకం అమలుపై తీసుకోవాల్సిన చర్యలను, జిల్లాలలో చేపట్టిన కార్యాచరణ పై సమీక్షించారు. శ్రీ సత్యసాయి జిల్లాలో ప్రధానంగా వర్షాధారిత వ్యవసాయ విధానాలు ఇక్కడ ఎక్కువగా కనిపిస్తాయని, జిల్లా గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఇక్కడ వ్యవసాయం ముఖ్యమైన ఆధారంగా నిలుస్తుందని కలెక్టర్ శ్యాం ప్రసాద్ పేర్కొన్నారు. రెడ్‌గ్రాం, వేరుశెనగ, శనగ, మొక్కజొన్న, పత్తి, చిన్న ధాన్యాలు, ఉద్యానవనం మరియు రేశ్మ పరిశ్రమలపై గ్రామీణ జనాభా అధికంగా ఆధారపడుతుందని, జిల్లా డిఏపి ఉత్పాదకతను పెంపొందించడం, స్థిరమైన పంట వైవిధ్యీకరణను ప్రోత్సహించడం, నీటిపారుదల మరియు కోత తర్వాతి మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం, రుణాల ప్రాప్యతను మెరుగుపర్చడం, సమర్థవంతమైన పరిపాలన మరియు సేవల అందుబాటు సాధించడం వంటి లక్ష్యాలతో 2025%-%26 నుండి వ్యవసాయ, అనుబంధ రంగంలో 10% వృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని ముందుకు వెళుతున్నట్లు కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ రైతు సంక్షేమ శాఖ కార్యదర్శికి కలెక్టర్ వివరించారు. వినూత్నమైన విధానాలలో కార్యాచరణ అమలుపరిచే విధంగా సమగ్రమైన ప్రణాళికలు రూపొందించి సమర్పించాలని కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా వ్యవసాయం అనుబంధ రంగాలకు చేయూతనిచ్చేందుకు 167 రకాల పనులు ఉన్నాయని, అందుకు సంబంధించి లక్ష్యాలను నిర్దేశించుకుని, వాటిని అమలుపరిచేందుకు పటిష్టమైన కార్యాచరణను రూపొందించాలని అధికారులకు సూచించారు. వ్యవసాయ అనుబంధ రంగాలలో జిల్లాలో ఉత్తమ ఫలితాలు సాధించిన వారి విధానాలను పరిశీలించి, వాటిని ఇతర రైతులు కూడా పాటించేలా అధికారులు అవగాహన కార్యక్రమాలు అమలు చేయాలని సూచించారు. ప్రతి శాఖ సాధించిన టార్గెట్లు%-%అచీవ్మెంట్స్ పై విభాగాల వారీగా సమగ్రంగా వివరాలు రూపొందించాలన్నారు. రైతులకు మార్కెట్ అనుసంధానం బలోపేతం చేయడానికి అధికారులు స్పష్టమైన ప్రతిపాదనలు ఇవ్వాలని సూచించారు. రైతులకు లాభదాయకమైన పంటల ప్రోత్సాహం, ఉత్పత్తుల మార్కెటింగ్ వ్యూహాలు, విలువ ఆధారిత ఉత్పత్తుల అవకాశాలపై అన్ని శాఖలు కలసి సమన్వయంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. పీఎండిడికేవై కింద రైతులకు అందుబాటులో ఉన్న అన్ని ప్రయోజనాలు పారదర్శకంగా, వేగంగా అందేలా చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు.

### ధర్మవరంలో నూతన డివిజనల్ డెవలప్మెంట్ అధికారి

# కార్యాలయాన్ని ప్రారంభించిన హరీష్ బాబు



**ధర్మవరం, డిసెంబర్ 04 మేజర్ న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 77 నూతన డివిజనల్ డెవలప్మెంట్ అధికారి కార్యాలయాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖమంత్రి పవన్ కళ్యాణ్ ఈరోజు వర్చువల్ విధానంలో శుభారంభం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీ సత్య సాయి జిల్లాలోని ధర్మవరం డివిజన్‌కు కేటాయించిన నూతన డివిజనల్ డెవలప్మెంట్ అధికారి కార్యాలయం స్థానికంగా ప్రారంభించబడింది. ఈ కార్యాలయాన్ని మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హరీష్ బాబు.... గ్రామీణ అభివృద్ధికి కొత్త ఊపు ఇవ్వడానికి, పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖలకు సంబంధించిన అన్ని సేవలను ప్రజలకు మరింత దగ్గరగా తీసుకురావడానికి, పరిపాలనా వ్యవస్థను పారదర్శకంగా, వేగంగా మరియు సమయబద్ధంగా మార్చడానికి ఈ డివిజనల్ డెవలప్మెంట్ అధికారి కార్యాలయాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. అదేవిధంగా ధర్మవరం పరిధిలోని గ్రామాలకు అభివృద్ధి మరింత వేగంగా చేరేందుకు ఈ కొత్త కార్యాలయం కీలకం కానుంది. కార్యాలయ స్థాయిలో సేవలు అందుబాటులోకి రావడంతో ప్రజలకు ఇక అనవసరంగా గా జిల్లా కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదు. పంచాయతీ అభివృద్ధి, గ్రామీణ మౌలిక వసతులు, నిధుల కేటాయింపు మరియు అమలు పర్యవేక్షణ ఒకే చోట జరగడం వల్ల పరిపాలనా సామర్థ్యం పెరుగుతుంది అని పేర్కొన్నారు. ఇది రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న అత్యంత ప్రజాహిత నిర్ణయం. పవన్ కళ్యాణ్ గారి అద్భుతమైన నిర్ణయంతో గ్రామాల అడుగడుగున అభివృద్ధి మరింత వేగం అందుకోబోతోంది. ధర్మవరం ప్రాంతం అభివృద్ధి బాటలో మరొక పెద్ద ముందడుగు ఇది అని అన్నారు. కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు, మండల్ జి.ఎస్. డబ్ల్యూ.ఎస్ అధికారులు, పంచాయతీ సిబ్బంది, ఉపాధి సిబ్బంది, బీజేపీ స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామీణ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### కాకడ పూల చెట్లు సగానికి సగం లేవు..

## బిల్లులు మాత్రం పెట్టారు



**అగలి మేజర్ న్యూస్:** రైతుల కుటుంబాలను మరింత ఆర్థికంగా ఆదుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉపాధి హామీ పథకం కింద హార్టికల్చర్ లో కాకడ పూల మొక్కలను నాటించగా క్షేత్రస్థాయిలో అవి సగానికి సగం మొక్కలు కనిపించడం లేదని అందుకు పెట్టిన నిధులు వృధా అయ్యాయని సామాజిక తనికి బృందం తేల్చింది. గురువారం మండల పరిధిలోని ఇనగలూరు హల్లికెర గ్రామ సచివాలయం వద్ద ఉపాధి హామీ లో చేసిన పనులపై సామాజిక తనిఖీ గ్రామసభను నిర్వహించారు. ఆయా పంచాయతీలో చేపట్టిన ఉపాధి హామీ పనులను సామాజిక తనిఖీ బృందం సభ్యులు గ్రామసభలో చదివి వినిపించారు పంచాయతీరాజ్ పనులలో ఒక పనికి అడ్వాన్స్ బిల్లులు చేశారని గుర్తించారు. ఆయా గ్రామాల్లో జరిగిన పనుల వివరాలు కొలతల్లో తేడాలు ఎన్ని నిధులు దుర్వినియోగం అయ్యాయి దానికి ఎవరు బాధ్యులు అనే వివరాలను గ్రామసభలో డిఆర్పీలు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంజుల నటరాజ్, డిఆర్పీలు రాజేష్,మురళి, ఈసీ ఈరన్న,టీఏ దేవగిరి,ఎఫ్ఏ మధు సింగిల్ విండో చైర్మన్ కుమారస్వామి, చెరువు ఆయకట్టు అధ్యక్షుడు నరసింహప్ప,బీసీ సెల్ ఉపాధ్యక్షుడు నందకుమార్, రైతులు కూలీలు పాల్గొన్నారు.



## ఎరువుల దుకాణాల తనిఖీ

### రూ.34 లక్షల విలువ చేసే ఎరువుల విక్రయాలు నిలిపివేత

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** గురువారం ధర్మవరం వ్యవసాయ శాఖ ఏడిఏ లక్ష్మానాయక్, ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని రెండు ఎరువుల దుకాణాలను తనిఖీ నిర్వహించి సుమారు 34 లక్షల రూపాయల విలువ చేసే ఎరువుల విక్రయాలను నిలుపుదల చేశారు. వ్యవసాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సంబంధిత దుకాణాల్లో ఉన్న ఎరువుల స్టాకు, అధికారులలో నమోదు చేసిన వివరాలకు వ్యత్యాసం గుర్తించడంతో 34 లక్షల రూపాయలు విలువ చేసే ఎరువులను విక్రయించకుండా నిలుపుదల చేసినట్లు ఏవో రవీంద్ర తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## స్క్రబ్ టైఫస్ కేసులు నమోదవుతున్న సందర్భంగా

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్**



**పుట్టపర్తి. మేజర్ న్యూస్:–** శ్రీ సత్యసాయి జిల్లాలో స్క్రబ్ టైఫస్ కేసులు నమోదవుతున్న సందర్భంగా ప్రజలు అత్యంత జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో సూచించారు. ఈ వ్యాధి చిగర్ మైట్స్ అనే సూక్ష్మ పురుగుల కాటుతో వ్యాపిస్తుందని, ప్రారంభ దశలోనే వైద్య చికిత్స పొందితే పూర్తిగా నయం అవుతుందని తెలిపారు. "స్క్రబ్ టైఫస్ వ్యాధి ప్రారంభదశలో గుర్తిస్తే సులభంగా నయం అవుతుందనీ, ఆలస్యమైతే ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్, అవయవాల వైఫల్యం వంటి తీవ్రమైన సమస్యలు తలెత్తే అవకాశం ఉందని వైద్యాధికారులు తెలిపారని, అందువల్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి" అని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో 2024లో 231 నమూనాలు పరీక్షించగా 29 పాజిటివ్ వచ్చాయని, అలాగే 2025లో 99 నమూనాలు పరీక్షించగా ఇప్పటివరకు 6 పాజిటివ్ గా నమోదయ్యాయని, అదృష్టవశాత్తు ఏ మరణాలు సంభవించలేదని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రస్తుత మాన్సూన్ అనంతర కాలం కారణంగా పొదలు, గడ్డి పుంతల్లో చిగర్ మైట్స్ విస్తరిస్తుండటమే కేసుల పెరుగుదలకు కారణమని ఆరోగ్య శాఖ ద్వారా నివేదికలు రూపొందించినట్లు చెప్పారు.

**లక్షణాలు గమనించిన వెంటనే వైద్యులను సంప్రదించండి:–** స్క్రబ్ టైఫస్ యొక్క ముఖ్య లక్షణాలలో 5 రోజులకంటే ఎక్కువ జ్వరం ఉండటం, తీవ్రమైన తలనొప్పి, శరీర నొప్పులు, కాటు వేసిన చోట నలుపు మచ్చ, బలహీనత, రాషెస్ తదితర లక్షణాలు కనిపించిన వెంటనే సమీప పిహెచ్సి/సీహెచ్సిని సంప్రదించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. అన్ని పిహెచ్సి, యూపిహెచ్సి, సీహెచ్సి లకు అలర్ట్ జారీ చేయాలని, ఎలిశా రాపిడ్ టెస్టులు అందుబాటులో ఉంచడం, డాక్సిసైక్లిన్, అజిత్రమైసిన్ నిల్వలు సమీక్షించి అందుబాటులో ఉంచడం, పాజిటివ్ కేసులు నమోదైన ప్రాంతాల్లో తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలని వైద్యశాఖ అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. పాఠశాలలు, హాస్టళ్లు, గ్రామ సభల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, పంచాయతీ రాజ్ శాఖతో కలిసి గృహాల చుట్టూ పొదలు తొలగించే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రజలు పాటించాల్సిన జాగ్రత్తలు:– ఇళ్ల చుట్టూ ఉన్న పొదలు, గడ్డి, చెత్త మొక్కలను తొలగించాలని, పొదలు/గడ్డి ప్రాంతాల్లో పనిచేసేటప్పుడు ఫుల్ స్లీవ్ బట్టలు ధరించాలని, ఆధారిత రిపెలెంట్లు మరియు దోమ తెరలు వాడాలని, నేలపై నేరుగా కూర్చోకూడదు, పడుకోకూడదనీ, పిల్లలు, వృద్ధులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పై జాగ్రత్తలు పాటిస్తూ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.


జనం కోసమే

సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116


## హోంగార్డుల ఆవిర్భావ దినోత్సవం

**వేడుకల రాష్ట్రం.. అనంతపురం పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో ఆటల పోటీలు సందడి**




**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్:** అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు స్థానిక పోలీసు పరేడ్ మైదానంలో హోంగార్డుల కోసం నిర్వహించిన ఆటల పోటీలు ఉత్సాహభరితంగా జరిగాయి. డిసెంబర్ 6న జరగనున్న హోంగార్డుల ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకుని ఈ ప్రత్యేక క్రీడా పోటీలను జిల్లా పోలీసు శాఖ చేపట్టింది. ఎస్పీ మాట్లాడుతూ, హోంగార్డుల శారీరక దారుఢ్యం, క్రమశిక్షణ, స్ఫూర్తి, టీమ్ స్పిరిట్ పెంపొందించడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని, ఈ పోటీలు వారిలో నైపుణ్యాలను వెలికి తీయడానికి అద్భుత వేదికగా నిలుస్తాయని తెలిపారు. అధిక సంఖ్యలో హోంగార్డులు పాల్గొని పోటీలను ఆసక్తికరంగా మార్చారు. ఉద్వేగభరితంగా సాగిన ఈ పోటీల్లో క్రీడాస్ఫూర్తి, ఉత్సాహం స్పష్టంగా కనిపించింది. శారీరక దారుఢ్యం పెంచేందుకు, సిబ్బంది మధ్య బంధాన్ని బలపరచేందుకు ఈ పోటీలు సహాయపడ్డాయి. డిసెంబర్ 6 న హోంగార్డుల దినోత్సవ వేడుకల సందర్భంగా విజేతలకు జిల్లా ఎస్పీ శ్రీ జగదీష్ గారి చేతుల మీదుగా బహుమతులు మరియు ప్రశంసాపత్రాలు అందజేయనున్నట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి. ఈ ఆటల పోటీలు హోంగార్డుల దినోత్సవానికి మరో ప్రత్యేకతను చేకూర్చాయి. జిల్లాలో హోంగార్డుల సేవలకు గౌరవం, గుర్తింపును చాటిపెట్టే విధంగా ఈ కార్యక్రమం నిర్వహించబడిందని అధికారులు పేర్కొన్నారు.



## వైభవంగా నీలకంఠేశ్వర స్వామి రథోత్సవం

**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** భక్తజన సందోహం నడుమ నీలకంఠేశ్వర స్వామి రథోత్సవం గురువారం వైభవంగా గ్రామస్తులు నిర్వహించారు.. మండల కేంద్రంలోని హీరేహాళ్ లో ప్రతి ఏటా మాదిరిగానే నీలకంఠేశ్వరుడు రథోత్సవం నిర్వహించడం ఆనవైతిగా వస్తోంది.. ఉదయం నుంచి స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించినట్లు అర్చకులు మంజు తెలిపారు.. సాయంత్రం ఉత్సవ మూర్తిని ప్రత్యేకంగా అలంకరించి రథంలో కొలువు తీర్చారు. అనంతరం సాయంత్రం భక్తజన సందోహం నడుమ రథోత్సవాన్ని నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు..

## అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి, శ్రీ ఆంజనేయస్వామి రథోత్సవ కార్యక్రమం

**-హాజరైన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి**



**మడకశిర, రూరల్ న్యూస్:** మండల పరిధిలోని ప్రసిద్ధి చెందిన జిల్లెడగుంట శ్రీ ఆంజనేయస్వామి, భక్తరపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్ల బ్రహ్మోత్సవంలో భాగంగా గురువారం రథోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఎమ్ ఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు ఆంజనేయ స్వామికి, నరసింహాస్వామి స్వామివార్లకు ఆలయ అర్చకులచే ప్రత్యేక పూజ లు నిర్వహించి తీర్థ ప్రసాధాలను స్వీకరించారు. అనంతరం వారు స్వామివార్ల రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, రాష్ట్ర కుంచిటిగ వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మండల కన్వీనర్లు సింగల్ విండో అధ్యక్షులు,, మార్కెట్ యార్డ్ చైర్మన్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## శ్రీ హెంజేరు సిద్దేశ్వర స్వామి అన్నదాసోహ సమితి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం



**అమరాపురం మేజర్ న్యూస్:** మండల పరిధిలోని హేమావతి గ్రామంలో వెలసిన ఎంజారు సిద్దేశ్వర స్వామి దేవాలయంలో లక్షద్వీపోత్సవం మరియు పూల రథోత్సవం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీ హేంజేరు సిద్దేశ్వర స్వామి అన్నదాసోహ సమితి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అందులో భాగంగా నేడు కూడా వేలాదిమంది భక్తులకు అన్నదానా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిద్ధేశ్వర స్వామి నిత్య అన్నదాసోహ సమితి అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు అశ్వాత నారాయణ శెట్టి, మాజీ అధ్యక్షులు రామలింగారెడ్డి, అరవింద్ రెడ్డి, కార్యదర్శి గురునాథ్, డైరెక్టర్లు కేంకేర పాల్యం తిప్పేస్వామి, సత్యనారాయణ చారి, ఈరన్న పాల్గొన్నారు.

## అట్టహాసంగా జిల్లా స్థాయి పారా క్రీడలు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో జిల్లా స్థాయి పారా స్పోర్ట్స్ సహకారంతో స్థానిక జూనియర్ కళాశాల గ్రౌండ్ లో దివ్యాంగులైన పిల్లలకు జిల్లాస్థాయి క్రీడా పోటీలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా సమగ్ర శిక్ష అదనపు సమన్వయకర్త టి. శైలజ జిల్లా ఉప విద్యాశాఖ అధికారి మల్లారెడ్డి, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి మంజుల పాల్గొని ఆటల పోటీలను ప్రారంభించారు. రన్నింగ్ షాట్ ఫుట్, డిస్కస్ త్రో, లాంగ్ జంప్ వంటి క్రీడలలో అండర్ 17, అండర్ 19 విభాగాలలో బాలురు బాలికలు 150 మంది పాల్గొన్నారు. జిల్లా స్థాయి లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్రస్థాయి పోటీలకు పంపుతామని నిర్వాహకులు తెలియజేశారు.



**అన్నిటిలోనూ రాణిస్తున్న దివ్యాంగులు ఏపీసీ శైలజ**

అవకాశాలు కల్పిస్తే దివ్యాంగులు చదువులోనూ, ఆటలలోని అన్నిట్లో దివ్యాంగులు రాణిస్తున్నారని అలాగే సమగ్ర శిక్ష ద్వారా దివ్యాంగుల అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని తల్లి దండ్రులకు ఏపీసీ శైలజ తెలియజేశారు. దివ్యాంగులైన పిల్లలకు నిర్వహిస్తున్న ఈ పోటీలు వారి లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీస్తుందని జిల్లా ఉప విద్యాధికారి మల్లారెడ్డి తెలిపారు.

## సిగటోక ఆకుమచ్చ తెగులు, అరటి ఫ్రూట్ కేర్ యాక్టివిటీ పై శిక్షణ కార్యక్రమం




**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గంగవరం గ్రామంలో సిగటోక ఆకుమచ్చ తెగులు మరియు అరటి ఫ్రూట్ కేర్ ఆక్టివిటీ పై శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా డా శ్రీనివాస రెడ్డి, ఉద్యాన శాస్త్రవేత్త, సిగ టోక ఆకుమచ్చ తెగులు పై రైతులకు వివరించి సూచనలు మరియు సలహాలు ఇచ్చారు. తెగులు ప్రారంభ దశలో పసుపు మచ్చలు ఏర్పడి తర్వాత బూడిద గోధుమ రంగుకు మారి ఆకులు ఎండిపోతాయని వివరించారు. ఇది సోకకుండా ఉండాలంటే తోటలో కలుపు మొక్కలను తొలగించడమే కాకుండా నీరు నిల్వ లేకుండా నీటిపారుదల వ్యవస్థను మెరుగుపరుచుకోవాలని తెలిపారు. అరటి మొదటి మరియు రెండవ పంట కోత జరుగుతున్న తోటలను సందర్శించి రైతులతో వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. తెగులు వ్యాప్తి మొదలైనప్పుడు మొదటి పిచికారి ప్రొపీక్నొనజోల్ వన్ ఎం.ఎల్ లీటర్ నీటికింమినరల్ ఆయిల్, రెండవ పిచికారి కార్బేండాజిమ్ ం మ్యాంకోజబ్ 1గ్రా / లీ నీటికింమినరల్ ఆయిల్ , మూడవ పిచికారీ నాటివో 1 గ్రా/లీటర్ నీటికింమినరల్ ఆయిల్, పిచికారీ చేయవలసింది రైతులకు సూచించడం జరిగింది. ముఖ్యంగా రైతులు సిఫార్సు చేయబడిన మొతాదులోనే మందులు, ఎరువులు వేసుకొని ఖర్చు తగ్గించుకోవాలని, తక్కువ ఆదాయం తో పంట దిగుబడి తీయవచ్చునని రైతులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ దేవానంద్, హార్టికల్చర్ ఆఫీసర్ కృష్ణ తేజ, గ్రామ రైతులు, ఆర్ఎస్కే సిబ్బంది పాల్గొన్నారు.

## ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా మెచ్చిరి జయప్రకాష్



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా అనంతపురము జిల్లాకు చెందిన మెచ్చిరి జయప్రకాష్‌ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు దాసరి సువర్ణరాజు గురువారం ప్రకటించారు. ఏపీ ఎమ్మార్పీఎస్ బలోపేతం, మాదిగల సమస్యలపై పోరాటాలు ఉద్రుతం చేయడంలో భాగంగా మెచ్చిరి జయప్రకాష్‌ను నియిమంచినట్లు సువర్ణరాజు తెలియజేశారు. రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఎంపికైన మెచ్చిరి జయప్రకాష్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఎంపిక చేసిన రాష్ట్ర దాసరి సువర్ణరాజుకు,రాష్ట్ర, జిల్లా కమిటి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. నాకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి..ఏపీ ఎమ్మార్పీఎస్ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.



## డిడివో కార్యాలయాల ప్రారంభోత్సవాన్ని వీక్షించిన పంచాయతీ కార్యదర్శులు

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం నూతన సంస్కరణల్లో భాగంగా తీసుకువచ్చిన డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ (డీడీవో) కార్యాలయాల ప్రారంభోత్సవం గురువారం జరిగింది. చిత్తూరు జిల్లాలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వర్చువల్ ద్వారా రాష్ట్ర 77 డిడివో కార్యాలయాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమాలను లైవ్ ప్రసారాల ను అనంతపురము ఎంపీడీవో కార్యాలయంలో డిప్యూటి ఎంపీడీవో వెంకటనా యుడు ఆధ్వర్యంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులు వీక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రేడ్ 1,2,3,4 పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## సిఆర్ఎంటిల హక్కుల సాధనే లక్ష్యము

**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సమగ్ర శిక్షలో భాగంగా పనిచేస్తున్నటువంటి క్లస్టర్ రిజర్వ్ మొబైల్ టీచర్ యొక్క హక్కుల సాధన కొరకు ఉద్యమిస్తున్నట్లు సిఆర్ఎంటి యునైటెడ్ ఫోరం సభ్యులు జిల్లా కార్యవర్గ సభ్యులు అమరేష్ గురువారం పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్త దీక్ష కార్యక్రమాల్లో భాగంగా గురువారం బొమ్మనహాల్ మండల కేంద్రంలోని తహసిల్దార్ మునువేలు, మండల విద్యాశాఖ అధికారి మల్లికార్జునలకు ఈరోజు మండలంలోని అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. విద్యాశాఖలో సమగ్ర శిక్షలో భాగంగా పనిచేస్తున్నటువంటి క్లస్టర్ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న సిఆర్ఎంటి ల ప్రధాన డిమాండ్ అయినటువంటి పిఏబి అప్రూవల్ మేరకు వేతనాల పెంపు, ఇతర అలవెన్సులు ఇవ్వకుండా జిల్లాల్లోని మారుమూల ప్రాంతాలకు బదిలీలు చేయడం, స్కూల్ అసిస్టెంట్ బేసిక్ తో పిఆర్సి అమలు చేసి ఎంటిఎస్ హెచ్ఆర్ పాలసీ రెగ్యులర్ చేయడం, ట్రావెలింగ్ అలవెన్స్, డీఎస్సీ రిటైర్మెంట్ వయసు పెంపు, పిఎఫ్ మరియు ఈఎస్ఐ సర్వీస్ విధుల నిర్వహణలో భాగంగా మరణించిన కుటుంబాలకు ఆర్థిక భద్రత ఉద్యోగ భద్రత వంటి ప్రధాన డిమాండ్లతో డిసెంబర్ 8న జిల్లా కేంద్రంలో కలెక్టర్ కు వినతి పత్రాలు సమర్పణ, రాష్ట్రస్థాయిలో డిసెంబర్ చివరి వారంలో ఆత్మగౌరవ దీక్షను చేపడుతున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మణహాల్ మండల సిఆర్ఎంటిలు భాస్కర్, రామాంజనేయులు, ఇస్మాయిల్ సాబ్, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగం భారతదేశ ఆత్మ



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** డా.బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం భారత దేశ ఆత్మ అని..విద్యుత్ శాఖ ఈఈ, ఎస్సీ,ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి వీఎం రవిశంకర్ పేర్కొన్నారు. గురువారం నగరంలోని ప్రభుత్వ ఆర్ట్స్ డిగ్రీ కళాశాల బాలుర వసతి గృహ ంలో 76వ భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా వీఎం రవిశంకర్ హాజరై మాట్లాడుతూ రాజ్యాంగము గౌతమ బుద్ధుడు ప్రవచించిన సమానత్వం, సౌభ్రాతత్వం, స్వేచ్ఛలతో కూడిన భారతదేశపు ఆత్మ అని గుర్తు చేశారు. దేశంలోని నూట నలభై కోట్ల మంది పౌరులను రాజ్యాంగం ప్రతిరోజు వారిని ఏదోరకంగా స్పర్శిస్తూనే ఉంటుందని తెలియజేశారు. రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు ఏవైతే భారతదేశం పౌరులకి ఇవ్వబడిందో అవన్నీ ప్రపంచంలోని అన్ని దేశాల కంటే కూడా భారత దేశంలోనే ప్రాథమిక హక్కులు చాలా మంచిగా పకడ్బందీగా .. అంబేద్కర్ రాజ్యాంగాన్ని మనము కాపాడుకుంటే భారత రాజ్యాంగం మనల్ని కాపాడుతుందని ఆయన నొక్కి వక్కాణించారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వపు, పాటల పోటీలు ఏర్పాటు చేసి గెలిచిన వారికి నగదు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి వార్డెన్ చలపతి, లెక్చరర్లు సోమశేఖర్,రామచంద్ర, అహ్మద్,వందలాది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇండియన్ ముస్లిం దూదేకులగా ధ్రువీకరించాలని వినతి

### దూదేకుల సంఘం ప్రతినిధి లెనిన్ బాబు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ, ప్రైవేట్ బడుల్లో చదివే దూదేకుల సామాజిక వర్గానికి చెందిన విద్యార్థులను ఇండియన్ హిందూ దూదేకుల కు బదులుగా ఇండియన్ ముస్లిం దూదేకుల అని మాత్రమే ధ్రువీకరించాలని దూదేకుల సంఘం ప్రతినిధి లెనిన్ బాబు కోరారు. గురువారం సంబంధిత వినతి పత్రాన్ని మండల వనరుల కేంద్రంలో ఎంఈఓ హెచ్. ఈశ్వరప్పకు అందజేశారు. ఈ సందర్భంగా లెనిన్ బాబు మాట్లాడుతూ నూర్ భాషా, దూదేకుల, పింజారి, లద్దాఫ్ గా పిలువబడే మా కుల పూర్వీకులు తరతరాలుగా ఇస్లాం మత ధర్మాన్ని అనుసరిస్తూ జీవనం సాగిస్తున్నట్లు గుర్తు చేశారు. మా పుట్టుక నుంచి మరణం వరకు అన్ని కార్యక్రమాలు ఇస్లాం పద్ధతి ప్రకారమే పాటిస్తూ ముస్లిం మైనార్టీలలో అంతర్భాగంగా ఉన్నామని తెలిపారు. ఇస్లాంలో అంతర్భాగమైన చాలామంది నిరక్షరాస్యత, అవగాహన లేమితోనో, తెలియక ఉపాధ్యాయులు తమ పిల్లలను హిందూ దూదేకుల అని ధ్రువీకరిస్తున్నారని, భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని ప్రభుత్వ మార్గదర్శకాలను అందజేశారు. మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ బడుల్లో చదువుతున్న విద్యార్థుల హాల్ టికెట్, బదిలీ సర్టిఫికెట్, సంబంధిత రికార్డుల్లో ఇండియన్ హిందూ దూదేకులకు బదులుగా ఇండియన్ ముస్లిం దూదేకుల గా నమోదు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## నవభారత్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బాలికలకు అవగాహన సదస్సు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** నవభారత్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గురువారం కరస్పాండెంట్ నిట్టూరు శశిభూషణ్ ఆధ్వర్యంలో డా. ప్రసూన చే ఆడపిల్లలు శక్తిమంతులుగా తయారుకావడం ఎలా అనే అంశం పై 8,9,10 వ తరగతి బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ.. అమ్మాయిలు విద్యలోనూ,జ్ఞానం లోను,ఆరోగ్యం లోను శక్తిమంతులుగా తయారు కావాలని,భవిష్యత్తులో మంచి విద్యావంతులుగా ఎదిగితే రాబోయే తరానికి మంచి పునాది వేసిన వారు అవుతారని చెప్పారు. అమ్మాయిలకు ఆరోగ్యపరంగా ఎలాంటి ఆహారం తీసుకోవాలని,ఎటువంటి జాగ్రత్తలు పాటించాలి,హార్మోన్స్ అసమతుల్యత గురించి వివరించారు. ఇంటర్నెట్ ఫేస్బుక్ ల నుండి వచ్చే అనర్థాల గురించి జాగ్రత్తలు చెప్పారు. కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు నిట్టూరు కృష్ణవేణి , నిట్టూరు అనిత, మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఐదు రూపాయలకే స్వచ్ఛమైన ఆహారం

### అన్నా క్యాంటీన్లో అల్పాహారం తీసుకున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

### పేదవాడు కడుపు నింపడానికే అన్నా క్యాంటీన్ - ఎమ్మెల్యే సురేంద్రబాబు



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ప్రతి పేదవాడికి కడుపునిండా భోజనం పెట్టేందుకే అన్నా క్యాంటీన్లను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏర్పాటు చేశారని ఎమ్మెల్యే సురేంద్రబాబు పేర్కొన్నారు. అధికారులతో కలిసి అన్నా క్యాంటీన్ ను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ ప్రతి పేదవాడికి ఐదు రూపాయలకే స్వచ్ఛమైన ఆహారం అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేసిందన్నారు. తెలుగుదేశం వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు పేదవాని ఆకలిని గుర్తించి, ఒక్క రూపాయి కేజీ బియ్యం ఇచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీకి దక్కిందన్నారు. పట్టణంలోని అన్నా క్యాంటీన్ లో పేదలకు, టిఫిన్, మధ్యాహ్నం భోజనం రాత్రి నాణ్యమైన భోజనం అన్న క్యాంటీన్ ద్వారా అందిస్తున్నామన్నారు. అనంతరం క్యాంటీన్లో ఉన్న సిబ్బందికి ప్రజలకు సకాలంలో భోజనాన్ని అందించి, వారి ఆకలిని తీర్చేందుకు కృషి చేయాలని క్యాంటీన్ సిబ్బందికి ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. అనంతరం అధికారులతో కలిసి అన్నా క్యాంటీన్లో ఎమ్మెల్యే సురేంద్రబాబు అల్పాహారం తీసుకున్నారు.

# మానవత్వం చాటుకున్న ఎస్ఐ లోకేష్

**అనసూయమ్మ అంత్యక్రియలకు అన్నీ తానై చూసుకున్న ఎస్ఐ**

**అనాధ మృతదేహానికి అంత్యక్రియలు చేసిన ఎస్ఐ లోకేష్**



కంబదూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని అండేపల్లి గ్రామానికి చెందిన అనాధ కంసలి అనసూయమ్మ మృతికి అన్ని తానై చూసుకొని మానవత్వం చాటుకున్న ఎస్ఐ లోకేష్ కు గ్రామ ప్రజల కృతజ్ఞతలు తెలిపారు. మృతురాలు అనసూయమ్మకు వారి కుటుంబ సభ్యులు ఎవరు లేనందువలన ఎస్ఐ లోకేష్ కుమార్ తన సొంత నిధులతో దగ్గరుండి అంత్యక్రియలు జరిపించారు. హిందూమత సాంప్రదాయ సిద్ధాంతం ప్రకారం పుట్టుక ఎంత పవిత్రమైనదో, చావు చావు కూడా అంతే పవిత్రంగా భావించి తన తల్లికి కుమారుడు ఏ విధంగా అయితే, అంత్యక్రియలు నిర్వహిస్తారో అదేవిధంగా ఒక అధికారి అంతక్రియలో పాల్గొని అనాధ శవానికి అండగా నిలబడడం ఎస్ఐ లోకేష్ పై ప్రజలు ప్రశంస జల్లులు కురిపించారు. ఈ సందర్భంగా ఎస్సై లోకేష్ మాట్లాడుతూ పవిత్రమైన పోలీసు వృత్తిని ధర్మంగా పాటిస్తూ, శాంతి భద్రతలు, సామాజిక సేవ, ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు తీర్చడమే నా లక్ష్యం అన్నారు. ఉన్నత అధికారుల అండదండలతో ప్రతి సామాజిక, ప్రజల సేవ, చేస్తున్నానని ఉన్నతాధికారులను ఎస్సై లోకేష్ కొనియాడారు. ఎస్సై లోకేష్ అంత్యక్రియలో పాల్గొనడం, మండల ప్రజలు శభాష్ పోలీస్ అంటూ పోలీస్ వ్యవస్థను కొనియాడారు.

# బాల్యవివాహ రహిత కార్యక్రమంలో పాల్గొన్న సిడిపిఓ పద్మావతి



కంబదూరు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని ఎనిమిదో సెంటర్ నందు సిడిపివో పద్మావతి ఆధ్వర్యంలో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. బాల్య వివాహాలు అరికట్టాలని ఒక సాంఘిక దురాచారం మరియు నేరం అని, బాల్యవివాహాలు బాలికల విద్య, రక్షణ, ఆరోగ్యం మరియు అభివృద్ధికి ఆటంకమే కాకుండా వారి కలలను సహకారం చేసుకునే అవకాశాలను దూరం చేస్తుందన్నారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా సాధ్యమైన ప్రతి ప్రయత్నం చేస్తాం అని, నా కుటుం బం నా పరిసరాలు నా గ్రామం మరియు సమాజంలో బాల్య వివాహాలు జరగ కుండా చూస్తామని సిడిపిఓ పద్మావతి తెలియజేశారు. తెలపడం గ్రామాలలో జరిగే బాల్య వివాహాలను అరికట్టాలని బాల్య వివాహం జరుగుతుందని తెలిసిన వెంటనే 1098 కాల్ చేసి తెలపాలని తెలియజేశారు. బాల్య వివాహం జరుగుతుందని తెలిసిన వెంటనే సచివాలయ%శీ% పరిధిలోని పంచాయతీ సెక్రెటరీ, వీఆర్వో, ఏఎన్ఎం, ఆశ వర్కర్, అంగన్వాడి కార్యకర్త, మహిళా పోలీస్, స్కూల్ హెచ్ ఎం, గ్రామైక్య సంఘం లీడర్ బాల్య వివాహం జరగకుండా చూసే బాధ్యత అందరిది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు పద్మజ, సుశీలమ్మ, భారతి, ఓబులమ్మ అంగన్వాడి కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది, పిల్లలు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# బోయ ఆనంద్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీ

**అధైర్య పడవద్దు అండగా ఉంటా... మాజీ ఎంపీ తలారి రంగయ్య**



బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఎనకల్లు గ్రామంలో నవంబర్ 21వ తేదీ ఆనంద్ అనే యువకుడు మరణించాడు. మృతుడు బోయ ఆనంద్ కుటుంబాన్ని మాజీ ఎంపీ తలారి రంగయ్య గురువారం పరామర్శించారు. మృతుని కుటుంబానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, తరపున అండగా ఉంటామని, ధైర్యంగా ఉండాలని మృతుడు ఆనంద్ కుటుంబానికి మాజీ ఎంపీ తలారి రంగయ్య భరోసా కల్పించారు. మాజీ ఎంపీ తలారి రంగయ్యతో మృతుడు ఆనంద్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ నాకున్న ఒక్కగాన ఒక్క కుమారుడిని హత్య చేశారని, మాకు న్యాయం జరగాలంటూ మృతుడు తల్లిదండ్రులు మాజీ ఎంపీ రంగయ్యతో కన్నీరు మున్నీరయ్యారు. పరామర్శించే కార్యక్రమంలో వాల్మీకి కుల పెద్దలు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**చిన్న సన్నకారు రైతులకు తొలి ప్రాధాన్యం**

**25వేల మెట్రిక్ టన్నులు సేకరణకు ప్రభుత్వం అనుమతి**

**ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో మోసపోవద్దు**

**హెచ్.ఎల్.సి ఆయకట్టుదారులకు ఎమ్మెల్యే కాలవ విజ్ఞప్తి**



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** రైతుల తమ ఆరుగాలం శ్రమను ప్రైవేటు వ్యాపారుల చేతుల్లో పెట్టి మోసపోవద్దని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు హెచ్.ఎల్.సి ఆయకట్టుదారులకు సూచించారు. కనేకల్లులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ సాధారణంగా జనవరి, ఫిబ్రవరి మాసాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ప్రారంభించడం జరిగేదన్నారు. పంట ఉత్పత్తులు చేతికి అందగానే చిన్న, సన్నకారు రైతులకు నిల్వ చేసుకోవడానికి తగిన సౌకర్యం లేకపోవడంతో పాటు ఆర్థిక సమస్యలతో తక్కువ ధరకే ప్రైవేట్ వ్యక్తులకు అమ్ముకుంటున్నారన్నారు. కొంత మంది ప్రైవేట్ వ్యక్తులు ఇదే అదునుగా భావించి రైతుల నుంచి తక్కువ ధరకే కొనుగోలు చేస్తూ వస్తున్నారన్నారు. వైకాపా రాజకీయ ముసుగు ధరించిన ఇదే ప్రాంతాన్ని చెందిన ఓ వ్యాపారి గతంలో రైతుల నుంచి శెనగలు సేకరించి డబ్బు ఇవ్వకుండా ఎగ్గొట్టారని గుర్తు చేశారు. ఆ విధంగా రైతులు నష్టపోకూడదనీ, ఎవరి చేతుల్లో మోసపోకూడదన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈసారి రైతుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టారన్నారు. పంట చేతికి వస్తూనే కనీస మద్దతు ధరతో కొనుగోలు చేసేలా కేంద్రాలు ఏర్పాటు చేయించారన్నారు. రాయదుర్గం ప్రాంతంలో గత ఏడాది ఖరీఫ్ సీజన్లో మూడు, నాలుగు కేంద్రాల ద్వారా సేకరణ చేపట్టగా ప్రస్తుత ఖరీఫ్ లో 23 కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నట్లు వివరించారు. దాంతో తమ పంట ఉత్పత్తులను వీలైనంత వరకు స్థానికంగానే అమ్ముకునే సౌలభ్యం రైతులకు లభిస్తుందన్నారు. గత ఖరీఫ్ సీజన్లో 15వేల మెట్రిక్ టన్నుల కొనుగోలుకు అనుమతించగా 13,912 మెట్రిక్ టన్నులు సేకరించామన్నారు. ప్రస్తుత ఖరీఫ్లో 25వేల మెట్రిక్ టన్నులు సేకరణకు ప్రభుత్వం ముందే అనుమతించిందన్నారు. అవసరమైతే ఉన్నత స్థాయిలో చర్చించి అదనపు కొనుగోళ్లకు అనుమతి తీసుకుంటామన్నారు. గత ఏడాది బహిరంగ మార్కెట్ ధర కంటే ప్రభుత్వం ధర క్వింటాలపై రూ.230ల నుంచి రూ.250ల వరకు అదనంగా ఉండేదన్నారు. ఎక్కువ మంది రైతులు కొనుగోలు కేంద్రాలకు అమ్ముకోవడానికి పోటీ పడటంతో కాస్త ఇబ్బందులు ఎదురయ్యాయని తెలియజేశారు. ఈసారి అలాంటి పరిస్థితి తలెత్తకుండా ముందుగానే జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను రైతులు చక్కగా ఉపయోగించుకోవాలన్నారు. ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతుల ధాన్యం కొనుగోలుకు తొలి ప్రధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. ధాన్యం విక్రయించిన రైతులకు సకాలంలోనే ప్రభుత్వం నుండి డబ్బు అందుతుందని భరోసా ఇచ్చారు. రైతులు ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేట్ వ్యాపారుల, దళారీలకు విక్రయించి మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు. రైతులను ఆదుకునే విషయంలో చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఎప్పుడు ముందుంటుందన్న విషయంపై ప్రతిచోట చర్చ జరగాలన్నారు. కూటమి నేతలు, కార్యకర్తలు, రైతులు తమతమ ఇళ్లల్లో చర్చిస్తుంటే రైతుల కోసం మనం చేస్తున్న శ్రమ, తీసుకుంటున్న శ్రద్ధ అందరికీ అర్థమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వన్నారెడ్డి, రాష్ట్ర ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ ఆనంద్ రాజు,మాజీ కన్వీనర్ లాలేప్ప, ఆదర్శ భారతి సొసైటీ బ్యాంక్ చంద్రశేఖర్ గుప్తా, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చాంద్ బాషా, మార్కెట్ యార్డ్ మాజీ అధ్యక్షులు ఎస్.కే. మల్లికార్జున, చెరువు సంఘం అధ్యక్షులు బిటి రమేష్, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# కొల్హాపూర్ మహాలక్ష్మి ఆలయంలో ఘనంగా దత్తాత్రేయ జయంతి..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలో ఉన్న రెండవ రోడ్డు చివరి గల శ్రీ కొలహపూర్ మహాలక్ష్మి అమ్మవారి ఆలయములో గురువారం దత్తాత్రేయ జయంతి వేడుకలు సంప్రదాయ బద్ధంగా ఘనంగా జరిగాయి. ఉదయం మహాగణపతి దత్తాత్రేయుడు కొలహపూర్ మహాలక్ష్మి అమ్మవారు ఆంజనేయ స్వామి తదితర దేవత మూర్తులను ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. తరువాత ఆలయ ప్రధాన అర్చకులు పుబ్బరాజు విజయకుమార్ వేదమంత్రోక్ష రణాల మధ్య మహాగణపతి పూజ దత్త వ్రతము నిర్వహించారు ప్రముఖ ఆధ్యాత్మిక గ్రంథము నవనాధుల చరిత్రను పఠనం చేసి అందులోని విశేషాలను భక్తులకు పుబ్బ రాజు విజయ్ కుమార్ తెలియజేశారు. ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి దేవనూరు సుందరం విజయ్ కుమార్ కురుబ చంద్రశేఖర్ బాబు ఐనేని నాగప్రసాద్ సిలోల రామకృష్ణ ఇటికాల ఆనంద్ మనూరు నాగరాజరావు కరణం నాగేశ్వరరావు డి రామ్మూర్తి అనిత సువర్ణ రమాదేవి శివమ్మ నాగరత్నమ్మ జయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి కెవిఎస్ ఎరపతి రెడ్డి తదితరులతో పాటు 200 మంది పైగా భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు పౌర్ణమి సందర్భంగా సాయంత్రం పౌర్ణమి దీపము వెలిగించి భజన కార్యక్రమము నిర్వహించారు. దత్త జయంతి వేడుకల్లో పాల్గొన్న భక్తులకు ఆలయ కమిటీ తరఫున నారాయణ సేవ నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# 6న అంబేద్కర్ వర్ధంతి

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతిని ఈనెల 6న జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు సాంఘిక సంక్షేమ శాఖ డి.డి కుష్బు కొఠారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి 6న ఉదయం 10 గంటల నుండి జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, దళిత సంఘాలు, ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటి సభ్యులు పూలమాలలతో నివాళులర్పిస్తారని డిడి తెలిపారు.

# ఇరుముడితో 25వ సారి అయ్యప్ప సన్నిధానంకి ఎమ్మెల్యే దగ్గుపాటి

**హైదరాబాద్ లోని అయ్యప్ప సన్నిధానంలో ఇరుముడి కార్యక్రమం**

**అరుణ్ గురుస్వామి చేతుల మీదగా పడిపూజ కార్యక్రమం**

**సన్నిహితులతో కలిసి శబరిమలకు పయనం**



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ 25వ సారి ఇరుముడితో అయ్యప్ప సన్నిధానంకు బయలుదేరారు. 41వ రోజుల పాటు నియమనిష్టలతో అయ్యప్ప దీక్షలో ఉన్న ఎమ్మెల్యే హైదరాబాద్ లోని శ్రీ ధర్మశాస్త్ర భక్త సమాజంలో ఇరుముడి తీసుకున్నారు. అరుణ్ గురుస్వామి చేతుల మీద ఈ ఇరుముడి కార్యక్రమం జరిగింది. నిన్నటి రోజున శ్రీ ధర్మశాస్త్ర భక్త సమాజంలో మహాపడి పూజ ఎంతో వైభవంగా సాగింది. ఎమ్మెల్యే కుటుంబసభ్యులతో పాటు అనంతపురం అర్బన్ నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు, సన్నిహితులు ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం తన సన్నిహితులతో కలిసి అయ్యప్ప సన్నిధానంకి బయలుదేరారు. ఇప్పటికే 24సార్లు అయ్యప్ప దీక్ష తీసుకున్న ఎమ్మెల్యే.. ఇప్పుడు 25వ సారి దీక్షలో సన్నిధానంకు వెళ్లారు.

# సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే శ్రావణి శ్రీ కి వినతిపత్రం అందించిన బిజేపి నాయకులు



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల నియోజకవర్గంలోని పుట్లూ రు ఏంపీడీఓ కార్యాలయం నందు నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్ర మంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ అనంతపురం ఆర్డీఓ కేశవ నాయుడు లకు బిజేపి నాయకులు వినతిపత్రం అందించారు. ఈ సందర్బంగా బిజేపి నాయకులు కుందూ శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో విద్యుత్ వీధి దీపాలు ఏర్పాటుకు, మరమ్మతులుకు, స్మశానవాటికలో పెరిగి పోయిన కంపచెట్లు,వ్యర్థాలు తొలగిం పునకు, స్మశానవాటికలకు ప్రహరీగోడలు ఏర్పాటు చేయాలని కోరారు. సుబ్బరాయ సాగర్ ప్రాజెక్టు నుండి సాగునీటి విడుదలలో గేట్ల మరమ్మత్తుల పనులు చేపట్టి సాగునీరు విడీదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజేపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ఆసుపత్రిలో
# శానిటేషన్ అద్వాన్నం
## పట్టించుకోని కాంట్రాక్టర్
## చోద్యం చూస్తున్న సంబంధిత అధికారులు




**అనంతపురం, మేజర్ న్యూస్:** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో శానిటేషన్ పూర్తి అధ్వానంగా మారింది. ఎప్పటికప్పుడు శానిటేషన్ వ్యవహారాలను పర్యవేక్షించాల్సిన అధికారులు పూర్తి నిర్లక్ష్యం చేస్తున్న నేపథ్యంలో ఆసుపత్రి అంతా అద్వాన్నమైన పరిస్థితి కొనసాగుతోంది. ప్రభుత్వ సరోజన ఆసుపత్రిలోని ఆయా విభాగాలు పూర్తిగా చెత్త మయంగా మారడంతో పాటుగా దుర్వాసన వెదజల్లుతున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఇటీవల బాధ్యతలు స్వీకరించిన నూతన కాంట్రాక్టర్ వ్యవహారం శానిటేషన్ ని పూర్తిగా గాలికి వదిలేసారని దీంతో ప్రస్తుతం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి శానిటేషన్ అద్వాన్నంగా మారిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో లక్షలకు లక్షలు ప్రతినెల బిల్లులు చేసుకుంటున్న సంబంధిత కాంట్రాక్టర్ దానిపై ఏమాత్రం శ్రద్ధ చూపకుండా కేవలం బిల్లుల కోసమే తన వ్యవహారాన్ని జరుపుతున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి సంబంధించి వేల సంఖ్యలో రోగులు ప్రతిరోజు వైద్యం కోసం వస్తుంద నేపథ్యంలో ఆసుపత్రిని అత్యంత పరిశుద్ధంగా ఉంచాల్సిన సంబంధిత కాంట్రాక్టర్ పూర్తిగా శానిటేషన్ను గాలికి వదిలేసారని విమర్శిస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి చెత్త మయంగా మారి ఎక్కడి చెత్త అక్కడ పేరుకు పోతుందని ఎప్పుడూ కూడా లేని విధంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వ్యవహారం అత్యంత దారుణంగా తయారైందని విమర్శిస్తున్నారు. ఎప్పటికప్పుడు ఆసుపత్రిని పర్యవేక్షించాల్సిన సంబంధిత అధికారులు కేవలం తమ పెత్తనం చెలాయించడం కోసం మాత్రమే వ్యవహారాలను నడుపుతున్నారని దీనితో కాంట్రాక్టర్ ఆడింది ఆట పాడింది పాటగా మారిందని విమర్శిస్తున్నారు. సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవతో ఆసుపత్రిలోని చెత్త వ్యవహారంపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## యువకుడు ఉరి వేసుకొని ఆత్మహత్య



**అగళి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన అగళి ఇందిరమ్మ కాలనీలో వెల్డింగ్ పని చేస్తున్న మహాలింగ (32) గురువారం తన ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఏఎస్ఐ శ్రీరాములు తెలిపారు. పోలీసులు తెలిపిన కథనం మేరకు మహాలింగ వెల్డింగ్ పని చేస్తూ జీవనం సాగించేవాడని ఇంటి ఖర్చులకు డబ్బులు సరిగా ఇవ్వకపోవడంతోను సమయానికి ఇంటికి రాకపోవడంతో భార్యాభర్తల కు మనస్పర్థలు ఉండేవి. భార్య శోభ ఎంత చెప్పినా వినే వాడు కాదనిభార్య శోభ బ్యాంకు ఎగ్జామ్ కు కోచింగ్ తీసుకోవడానికి నంద్యాల కు వెళ్ళింది, తన కూతురు 3 సంవత్సరాలు ఆడ పాప ను తన అమ్మ దగ్గర పుట్టినింట్లో వదిలి బ్యాంక్ కోచింగ్ కు వెళ్ళింది. ఈ విషయంలో ఒంటరితనానికి ఫీల్ అయ్యి బాడుగకు ఉన్న ఇంట్లో ఉరి వేసుకొని చనిపోయాడు. తమ్ముడు శివ ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ శ్రీరాములు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## పురంలో ఏపీజేఎఫ్ కార్యవర్గ సమావేశం సభ్యత్వ నమోదు కార్యక్రమానికి హాజరైన ఏపీజెఎఫ్ జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు

**నియోజకవర్గ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎంపిక**



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురంలో గురువారం ఏపీజెఎఫ్ హిందూపురం నియోజవర్గ నూతన కార్యవర్గ ఏర్పాటు, ఏపీజేఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఆర్ అండ్ బి బంగ్లాలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఏపీజేఎఫ్ అధ్యక్షులు మల్లిబోయన రామాంజనేయులు ఇతర కమిటీ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఏపీజేఎఫ్ నిరంతర కృషి చేస్తుందని ప్రతి ఒక్క జర్నలిస్టులకు అండగా ఉంటుందని తెలిపారు. అనంతరం హిందూపురం నియోజకవర్గ ఏపీ జె ఎఫ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. గౌరవ అధ్యక్షులుగా శ్రీకాంత్, అధ్యక్షులుగా గిరి, ప్రధాన కార్యదర్శిగా అనిల్, కోశాధికారిగా ప్రదీప్, ఉపాధ్యక్షులుగా రామచంద్రనాయక్, ప్రధాన కార్యదర్శిగా శివ 6 టీవీ, కార్యదర్శిగా ఎం నాగరాజు నేటి దినపత్రిక సూర్య టౌన్ రిపోర్టర్, ఈసి నెంబర్లుగా నారాయణ మనోహర్ నవీన్ రమేష్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా తోటి పాత్రికేయులు కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు.

## గాంధీనగర్ లో గల చౌడేశ్వరిదేవి పల్లకి సేవ - అధ్యక్షులు అన్నం మల్లికార్జున నేత



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరం పట్టణంలోని గాంధీ నగర్ లో గల శ్రీ చౌడేశ్వరి ఆలయంలో శ్రీ చౌడేశ్వరి దేవి పల్లకి సేవ మహోత్సవ వేడుకలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా అర్చకులు విజయ్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని పౌర్ణమి పల్లకి సేవ దాతలు అన్నం మల్లికార్జున కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ గౌరవ అధ్యక్షులు అన్నం మల్లికార్జున, ఉపాధ్యక్షులు కోశాధికారి మాదన లక్ష్మీనారాయణ, సహకోశాధికారి పూజారి గజేంద్ర, కృష్ణ, పోలా నారాయణస్వామి, రంగం మోహన, ఎంఎల్ నరసింహులు, పూజారి గోపాల్, రాఘవేంద్ర, బాలరాజు డైరెక్టర్లు పెద్ద సంఖ్యలో కుల బాంధవులు పాల్గొన్నారు.



## రమణ మహర్షి ఆశ్రమంలో
# ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

- భారీ ఎత్తున హాజరైన భక్తాదులు
- దేదీప్యమానంగా అఖండ జ్యోతి
- అరుణాచలం తరహాలో 11 రోజులపాటు జ్యోతి ఏర్పాటు
- ఆశ్రమ నిర్వాహకులు చిప్పల వెంకప్ప




**ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలోని మార్కెట్ యార్డ్ నందుగల సైతం వ్యవసాయ క్షేత్రం నందు నెలకొల్పిన రమణ మహర్షి ఆశ్రమం నందు గురువారం గురు పౌర్ణమి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఆశ్రమ నిర్వాహకులు చిప్పల వెంకప్ప ఆధ్వర్యంలో రమణ మహర్షి చిత్రపటానికి ప్రత్యేక అలంకరణ నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ముఖ్యంగా మహిళ భక్తులు భారీగా తరలివచ్చి పూజలతో పాటు వివిధ సంకీర్తనలు ఆలపించారు. మధ్యాహ్నం నారాయణ సేవ నిర్వహించారు. రమణ మహర్షి చిత్రపటాన్ని ఊరేగింపు నిర్వహించి చిత్రపటం ముందు ఆవు నెయ్యితో దీపాలను వెలిగించి స్వామి పట్ల భక్తి భావాన్ని ప్రదర్శించారు. అరుణాచలం తరహాలో జ్యోతి ఏర్పాటు... అరుణాచలేశ్వరునీ దివ్యజ్యోతిని బుధవారం సాయంత్రం 6 గంటలకు వందలాదిమంది భక్తుల సమక్షంలో ఏర్పాటు చేశారు. ఈ జ్యోతి 11 రోజులపాటు ఆశ్రమంలో ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు చిప్పల వెంకప్ప తెలిపారు. మహోత్సవాలను వీక్షించడానికి భక్తులు ఆశ్రమానికి తరలివచ్చి అరుణాచలేశ్వరుని స్మరించుకుంటున్నారు.

## భాష్యం విద్యార్థులను అభినందించిన సాకేత్ రామ్

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** అనంతపురం నగరంలోని భాష్యం విద్యాసంస్థల్లో వివిధ తరగతులలో చదువుతున్న విద్యార్థులు రాష్ట్ర జాతీయ స్థాయికి ఆటల పోటీల్లో రాష్ట్ర స్థాయి, జాతీయస్థాయికి ఆటలపోటీల్లో గెలుపొందిన విద్యార్థులను భాష్యం విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ సాకేత్ రామ్ వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా భాష్యం విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ సాకేత్ రామ్ మాట్లాడుతూ.. భాష్యం విద్యాసంస్థల్లో మాత్రమే విద్యతోపాటు ఆటలకు సముచిత స్థానం ఇస్తామని తెలియజేశారు. విద్యార్థులను అభినందించారు విద్యార్థులకు సమానంగా రాణి ప్రోత్సహించారు. కార్యక్రమంలో చైర్మన్ భాష్యం రామకృష్ణ, వైస్ చైర్మన్ హనుమంతరావు, అనంతపురం జిల్లా జడిఓ రవివర్మ, ప్రిన్సిపల్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



### 4 కోట్ల వ్యయంతో
# అండర్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన
**- ఎమ్మెల్యే జేసీ అస్మిత రెడ్డి**



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** పట్టణంలోని గాంధీ కట్ట వద్ద 4 కోట్ల వ్యయంతో అండర్ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే జేసీ గత 30 సంవత్సరాలుగా ఓపెన్ డ్రైన్ పరిధిలో ప్రజలు దోమల బెడదతో, మురుగునీటి దుర్వాసన, పరిసరాల అపరిశుభ్రత తో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ సమస్యకు స్వస్తి పలకడానికి దాదాపు మూడు కిలోమీటర్ల మేర ఉన్న ఓపెన్ డ్రైన్ మూసివేసి అండర్ డ్రైనేజీ నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. అండర్ డ్రైనేజీ నిర్మాణం పూర్తి అనంతరం సీసీ రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ పనుల పూర్తి కోసం రూ.4 కోట్ల వెచ్చించామని తెలిపారు. ప్రజలు మాకు ఇచ్చిన ఈ అవకాశాన్ని అభివృద్ధి లక్ష్యంగా ముందుకెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సబ్బి శివరామకృష్ణ, మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, కూటమినాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### కోటి సంతకాల స్వీకరణ

# పత్రాలు అందజేత

**తనకల్లు మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైఎస్సార్సీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా తనకల్లు మండల పరిధిలో సేకరించిన పత్రాలను గురువారం మండల కన్వీనర్ మబ్బు అశోక్ వర్ధన్ రెడ్డికి అందజేశారు. చెక్కవారిపల్లి, కొక్కం టి తదితర గ్రామాల్లో ప్రజల నుండి సేకరించిన సంతకాల పత్రాలను, గ్రామ కమిటీలలో ఎన్నికైన సభ్యుల నియామక పత్రాలను వైఎస్సార్సీపీ కదిరి రూరల్ పరిశీలకులు కొక్కంటి శ్రీనివాసులు నాయు డు, చేతుల మీదుగా అందజేయడంజరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య సేవలు పేదలకు అందుబా టులో ఉండాలని కోరుకొనే ప్రజల స్పందన విశేషంగా ఉందని అన్నారు. మెడికల్ విద్యను పూర్తిగా ప్రైవేటు రంగానికి వదిలేస్తే సామాన్య ప్రజలకు అందని దూరంగా మారిపోతుందని, అందుకే



వైఎస్సార్సీపీ చేపట్టిన ప్రజాపక్ష చర్యలకు గ్రామస్థాయి నుంచి గట్టి మద్దతు లభిస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ సీనియర్ నాయకుడు దేశాయి భక్తవత్సల రెడ్డి, ఎగువ తొట్లపల్లి నాయకుడు నవీన్‌కుమార్, ఇతర వైఎస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.

### అమడగూరులో ఎమ్మెల్యే పల్లె

# సింధూర రెడ్డిచే ప్రజా గ్రీవెన్స్

### మెగా పేరెంట్స్ డే

**అమడగూరు, మేజర్ న్యూస్ :** రాష్ట్ర విద్యాశాఖ ఆదే శాల మేరకు ప్రతిష్టాత్మ కంగా చేపడుతున్న మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ 3.0 కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అమడగూరు కేంద్రంలో చేపట్టిన మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశానికి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. ఉదయం 10:30 గంటలకు మోడల్ స్కూల్లో ఏర్పాటుచేసిన మెగా పేరెంట్స్ టీచర్స్ ( 3.0) సమావేశానికి హాజరవుతారు. ఉదయం 11.30 గంటలకు అమడగూరు మండల కేంద్రలోని ప్రభుత్వ హైస్కూల్ లో ఏర్పాటుచేసిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హాజర వుతారన్నారు. మధ్యాహ్నం 12:30



గంటలకు అమడగూరు కేజీబివి పాఠశాలలో ఏర్పాటు చేసిన మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశానికి హాజరవుతారన్నారు.

**ఎంపిడిఓ కార్యాలయంలో ప్రజా గ్రీవెన్స్**

ఓడిచెరువు, నల్లమాడ, అమడగూరు మండలాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం 2. 30 గంటలకు ప్రజా గ్రీవెన్స్ ను ప్రతి ఒక్కరూ సద్విని యోగం చేసుకోవాలని ఆ మండల కన్వీనర్ సహకార సొసైటీ అధ్యక్షులు గోపాల్ రెడ్డి కోరారు. ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమానికి ఎమ్మెల్యే, మాజీ మంత్రి ముఖ్య అతిథిగా హాజరై ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తారు. ఎమ్మెల్యే మాజీ మంత్రి పర్యటన సందర్భంగా నల్లమాడ ,ఒడి చెరువు ,అమడగూరు మండలాల స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు హాజరు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి హాజరై జయప్రదం చేయాలని అమడగూరు సహకార సొసైటీ అధ్యక్షులు మండల టీడీపీ కన్వీనర్ గోపాల్ రెడ్డి ప్రత్యేకంగా కోరారు.

### రైతుల పండించిన పంటలకు

# గిట్టుబాటు ధర కల్పించాలి

**శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టినటువంటి రైతన్న మీకోసం ఈనెల 24వ తేదీ నుంచి గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న రైతులను కలిసి రైతు సమస్యలపైన, రైతులు పడుతున్న టువంటి బాధలను తెలుసుకోవడానికి అభిప్రాయం ఆలోచనతో రైతుల దగ్గరికి పోవడం జరిగింది. కానీ రైతులకు జరిగిన టువంటి అన్యాయా లపైన మాట్లాడిన టువంటి ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉందని, రైతులకు ప్రధానంగా పంటలకు గిట్టుబాటు ధర చట్టబద్ధత కల్పించాలని అదేవిధంగా ప్రస్తుతానికి పంటల వారీగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి గిట్టుబాటు ధర ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాలపల్లి పెద్దన్న, కదిరి మండల అధ్యక్షుడు శంకర్ రెడ్డి కార్యదర్శి బడా సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ ప్రధానంగా ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు పూర్తి అవుతుందని ఈ 18 ఏళ్ల కాలంలో 45 మంది రైతులు ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. మామిడి పంటలకు గిట్టుబాటు ధర లేదు మొక్కజొన్న పంటకి గిట్టుబాటు ధర లేదు వేరుగా పంట పండించిన





రైతులకు కూడా గిట్టుబాటు ధర లేక చాలామంది రైతులు అప్పుల ఊబిలో కోల్పోయారు. వరి, పత్తి ఏ పంటలు వేసిన ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించలేదు. ప్రభుత్వం లెక్కల ప్రకారం లక్ష వరకు జిల్లా నుంచి ఇతర రాష్ట్రాలకు రైతులు, కార్మికులు, వ్యవ సాయ కూలీలు వలసలు పోయారన్నారు. ఈ పరిస్థితుల్లో రైతులకు నష్టపరిహారం గిట్టుబాటు ధర, అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను గుర్తించి ఆదుకోవాలని రైతు తీసుకున్న బ్యాంకులోనూ అన్ని రుణాలు మాఫీ చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు.

### పదో తరగతి విద్యార్థుల పరీక్షల ఫీజు

# చెల్లించిన మంత్రి సత్యకుమార్ యాదవ్

### ఎంఈఓ



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తొమ్మిది ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో విద్యనభ్యసిస్తూ.. పదో తరగతి పరీక్షలకు హాజరు కానున్న విద్యార్థుల పరీక్ష ఫీజులను రాష్ట్ర వైద్య విద్యాశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ చెల్లించినట్లు ఎంఈఓ రమణప్ప తెలిపారు. నియోజక వర్గ వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న పేద విద్యార్థులకు పరీక్షా ఫీజు భారం కాకూడదని ఆలోచనతో గతంలో రాష్ట్ర విద్యా వైద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తన సొంత నిధుల నుండి చెల్లిస్తానని ఇచ్చిన హామీ మేరకు నేడు సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ఖాతాలలో పరీక్ష ఫీజులను జమ చేసినట్లు ఆయన తెలిపారు. మండల వ్యాప్తంగా గల తొమ్మిది ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 132 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరుకానున్నారని, ఒక్కొక్క విద్యార్థి సుమారు 125 రూపాయలు పరీక్ష ఫీజు చెల్లించాల్సి ఉందని ఆయన తెలిపారు. పాఠశాలల వారీగా విద్యార్థుల సంఖ్య ఆధారంగా సంబంధిత ఉపాధ్యాయులకు ఫీజు సొమ్ము జమ చేసినట్లు ఎంఈఓ తెలిపారు. నియోజకవర్గం వ్యాప్తంగా గల ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థుల పరీక్షా ఫీజులను సొంత నిధులతో చెల్లిస్తానని గతంలో రాష్ట్ర వైద్య విద్యా శాఖ మంత్రి ఇచ్చిన హామీ మేరకు పరీక్షా బీజం చెల్లించడం పట్ల పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

### నాణ్యత ప్రమాణాలతో

# సిమెంట్ రోడ్ల నిర్మాణాలు చేపట్టాలి

### ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ

**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలు, మన్నికతో నిర్మించాలని అధికారులకు హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ



వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ దేవనహళ్లి ఆనంద్, హిందూపురం మంగేష్ తెలిపారు. గురువారం మండలంలోని మరువ కొత్తపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డు పనులను పరిశీలించారు. సీసీ రోడ్డు పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పవన్, టీడీపీ మండల సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ యాదవ్, పంచాయతీ కన్వీనర్ భాస్కర్, కే. ఆంజనేయులు, మండల ప్రధాన కార్యదర్శి రాజు బలరాం ,సూరి ఇతర నాయకులు పాల్గొన్నారు.

### కదిరి మార్కెట్ యార్డ్ చైర్మన్

# ప్రమాణ స్వీకారోత్సవానికి తరలిరండి

**తనకల్లు, మేజర్ న్యూస్ :** కదిరి మార్కెట్ యార్డ్ నూతన చైర్మన్ మేకల చెరువు అనసూయమ్మ ప్రమాణ స్వీకార కార్యక్రమం నేడు ఘనంగా జరగనుంది. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మండలంలోని జనసేన నాయకులు, కూటమి నాయకులు, జనసేన వీర మహిళలు, యువజన కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని జనసేన మండల కన్వీనర్ కె.వి. రమణ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి సంబంధించిన కీలక మైన ఈ మార్కెట్ యార్డ్ పదవిలో జనసేన నాయకురాలు బాధ్యతలు చేపట్టడం గర్వించదగిన విషయం అన్నారు. రైతుల సమస్యలపై స్పందించే, మార్పు తీసుకు వచ్చే నూతన నాయకత్వానికి మద్దతుగా అందరూ హాజరుకావాలని ఆయన సూచించారు. అంతేకాక అనసూ యమ్మ బాధ్యతలు స్వీకరించడం ద్వారా రైతులకు మరింత చేరువగా సేవలు అందించే అవకాశం ఉందని పేర్కొన్నారు. మార్కెట్ యార్డ్ అభివృద్ధి, పంటలు, ధరలు, వేలం విధానాలు, రైతుల సంక్షేమం వంటి అంశాల్లో కొత్త దిశగా అడుగులు పడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమం విజయవంతం కావడానికి అందరూ తమ వంతు పాత్ర పోషించి కొత్త చైర్మన్‌కు సంఘీభావం తెలియజేయాలని నాయకులు పిలుపునిస్తున్నారు.





## డిడిఓ కార్యాలయం ప్రారంభించిన అధికారులు

**కదిరి రూరల్, మేజర్ న్యూస్:** పట్టణ సమీపంలోని గట్ల వద్ద గురువారం నూతన కదిరి డిడిఓ కార్యాలయాన్నికదిరి డిడిఓ వెంకటరత్నం ఆధ్వర్యంలో కదిరి ఆర్డీవో వీ వీఎస్ శర్మ, డి.ఎస్.పి శివన్నారాయణస్వామి, మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్ లు ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చైర్పర్సన్ దిల్షాద్ ఉన్నిసా హాజరయ్యారు. ఈ సందర్భంగానే రాష్ట్ర డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్ను అధికారులు నాయకులు వీక్షించారు. రాష్ట్రవ్యాప్తంగా 77 డివిజనల్ అభివృద్ధి కార్యాలయాలను ఉప ముఖ్యమంత్రి ప్రారంభించినట్లు కదిరి ఆర్డీవో తెలిపారు. ఏపీడీ శకుంతల, ఎఫ్ఆర్వో గుర్రప్ప, పట్టణ ,రూరల్ సిఐలు డివి నారాయణరెడ్డి, నిరంజన్ రెడ్డి, తాసిల్దార్ మురళీ కృష్ణ, ఎంపీడీవో పోలప్ప, నియోజకవర్గంలోని మండలాల అధికారులు, డిప్యూటీ ఎంపీడీవోలు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నవారిలో ఉన్నారు.

## ట్రాఫిక్ పై పట్టణ వాసులకు అవగాహన

**కదిరి, మేజర్ న్యూస్ :** కదిరి పట్టణం రోజురోజుకు అభివృద్ధి చెందుతుండడం, కదిరి పట్టణానికి పరిసర మండలాల ప్రజలు రాకపోకలు, పట్టణంలో వాహనాల రద్దీని దృష్టిలో ఉంచుకొని టాపిక్ పై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని డి.ఎస్.పి శివన్నారాయణ స్వామి కల్పించారు. పట్టణంలో ఉదయం సాయంత్రం వేళలో వాహన రాకపోకలు అధికంగా ఉండడంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోందని, ప్రధాన రహదారులపై తోపుడు బండ్లు, చిరు వ్యాపారులు, ఆటో వాహనదారులు పార్కింగ్ కు ఇచ్చిన మార్కింగ్ వేలుపలే ఉండాలని సూచించారు. ప్రతి వాహనదారు ట్రాఫిక్ నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. నిబంధనలు పాటించకుండా ట్రాఫిక్ ఉల్లంఘించిన వారిపై కదిరి పట్టణ సిఐ పివి నారాయణరెడ్డి జరిమానాలు విధించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



సూర్య
శుక్రవారం
॥ 05 డిసెంబర్ 2025 ॥
www.suryaa.com
ANANTAPURAMU PUTTAPARTHI
అనంతపురము శ్రీ సత్యసాయి

# బాల్యవివాహాలను అరికడదాం

## ప్రతిజ్ఞ చేసిన అంగన్వాడీలు



**అనంతపురం, మేజర్ న్యూస్:** అనంతపురం అర్బన్ సిడిపిఓ ఆఫీస్ ముందు చైల్డ్ మ్యారేజ్ స్టాపింగ్ పైన ప్రతిజ్ఞ చేశారు. అనంతరం సిడిపిఓ అనురాధ మాట్లాడుతూ చైల్డ్ మ్యారేజ్ స్టాపింగ్ పైన ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, బాల్య వివాహాలను చేయడానికి ఎవరైనా సిద్ధపడినట్లయితే సకాలంలో జోక్యం చేసుకొని ఆపాలని ప్రతి ఒక్కరూ బాల్య వివాహ నిర్మూల గురించి అందరికీ అవగాహన కల్పించాలని 1098 నెంబర్ కి కాల్ చేయడం ద్వారా ఏ విధంగా వాళ్ళని సేవ్ చేయబడుతుంది. అన్నది పేరును గోప్యంగా ఉంచబడుతుందని బాల్య వివాహం వలన పిల్లల మానసిక మరియు శారీరక ఆరోగ్యంపై కలిగే నష్టాలను గురించి తెలుపుతూ ఏ ఆడబిడ్డకు ఇలాంటి కష్టనష్టాలు రాకుండా చూసుకోవలసిన ఉన్నతమైన బాధ్యత మనదే అని బాల్యవివాహ నిర్మూలన కార్యక్రమాలు ప్రతి అంగన్వాడి కేంద్రం నందు జరపాలని చదువుకునే వయసులో పుస్తెలి బరువు వద్దు, పుస్తకాలే ముద్దు అని తెలియజేశారు.

# రైతులకు యూరియా పంపిణి



**అమడగూరు, మేజర్ న్యూస్ :** మండలంలో సొసైటీ కార్యాలయం వద్ద గురువారం సింగిల్ విండో అధ్యక్షుడు గోపాల్ రెడ్డి రైతులకు యూరియా పంపిణీ చేశారు. యూరియా కోసం రైతులు ఎటువంటి ఇబ్బందులకు గురవకూడదని సొసైటీ అధ్యక్షులు గోపాల్ రెడ్డి తెలిపారు. రాబోవు రోజుల్లో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మేకల శ్రీనివాసులు, వేమనారాయణ, సొసైటీ సిబ్బంది, రైతులుపాల్గొన్నారు.

# డిప్యూటీ ఎంపీడీవో గా దేవదర్శన్ రెడ్డి

నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నూతన డిప్యూటీ ఎంపీడీవో గా బుక్కా దేవదర్శన్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. వైఎస్ఆర్ కడప జిల్లా సికె దిన్నె లో పనిచేస్తూ పదోన్నతి పై మండలానికి వచ్చారని తెలిపారు. సచివాలయాల సిబ్బంది పనితీరు, ప్రజల సంక్షేమాన్ని తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

# 12న సిపిఐ జిల్లా కార్యకర్తల సమావేశం

## సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం. వేమయ్య



**కదిరి టౌన్, మేజర్ న్యూస్:** ఈనెల 12న భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శ్రీ సత్యసాయి జిల్లా జనరల్ బాడీ సమావేశాన్ని జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.వేమయ్య యాదవ్ పిలుపు నిచ్చారు. గురువారం పట్టణ సీపీఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కదిరి పట్టణంలోని ఎన్జీవో హోమ్ లో జరిగే ఈ సమావేశానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి. జగదీశ్ హాజరవుతున్నారని తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా సమితి సభ్యులు,ప్రజా సంఘాల బాధ్యులు హాజరై సమావేశాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# కన్నుల పండువగా కుందుర్పమ్మ గిరిప్రదర్శన

## గిరిప్రదర్శనలో అనేక దేవాలయాల దర్శనం

**కుందుర్పి(మేజర్ న్యూస్):** మండలకేంద్రంలో భక్తులు చేపట్టిన కుందుర్పమ గిరి ప్రదక్షణకార్యక్రమం గురువారం కన్నులపండుగ జరిగింది. సకలదేవతలకు నిలయమైన కుందుర్పి రాజ్యసీమలో వెలసిన ఆదిపరాశక్తి గిరి ప్రదర్శన కార్యక్రమంలో అనేకమంది ప్రజలు విజయవంతం చెందారు ఉదయం కుందుర్పమ్మకొండ ముందు భాగాన ఉన్న గ్రామదేవత కుందుర్పమ్మ మరియు దుర్గాదేవి ఆలయలలో ప్రత్యేక పూజకార్యక్రమాలు నిర్వహించారు. అక్కడ నుండి భక్తి,శ్రద్ధలతో ప్రారంభమైన గిరి ప్రదర్శన పాతప్పదేవాలయం, కోటఅంజనేయస్వామి, కోదండరామలయం,శ్రీలక్ష్మీ వెంకటేశ్వరస్వామిదర్శనం చేసుకొంటూ బొమ్మల నాయుడు,ఈశ్వరలయం, మీదుగా కుందుర్పిగిరి వెనకభాగాన స్వయంభుగా వెలసి సహజసిద్ధమైన శ్రీవిఘ్నవినాయకుడిని దర్శించుకున్న భక్తులు నేరుగా తెప్పలమ్మ,అడవి పాతప్ప దేవాలయల సందర్శినాతో కుందుర్పిగిరి ఆగ్నేయంలో కోనేరు వద్ద అక్కమబ, నాగదేవతలనుపూజించారు. శ్రీలక్ష్మీనరసింహ స్వామి, వీరభద్రస్వామి దేవాలయ దర్శనతరం యథాప్రకారం శ్రీకుందుర్పమ్మ దేవాలయం చేరుకొని అమ్మవారిని దర్శించుకున్న అనంతరం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. గిరిప్రదర్శనలో రాళ్ళు,రప్పలు కల్లు,ముళ్ళు సైతం భక్తజనులకు ఇబ్బందులు కలగకుండా సకలదేవతల ఆశీస్సులతో భక్తి,భజనగీతాలు ఆలాపిస్తూ అద్భుతంగా భక్తిపరవశంలో గిరిప్రదర్శన నిర్వహించారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు,ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీ మాతా జయలక్ష్మి డిగ్రీ కళాశాలపై చర్యలు తీసుకోవాలి ఏఐఎస్ఎఫ్



**కదిరి టౌన్, మేజర్ న్యూస్:** పట్టణంలోని ఎస్ఎంజెఎల్ డిగ్రీ కళాశాలను అర్హత లేనటువంటి అధ్యాపకులతో నడుపుతున్నారని, డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో కళాశాలలో స్వీపరు, ప్రిన్సిపాల్ కుటుంబ సభ్యులతో ఇన్విటేషన్ డ్యూటీ చేయిస్తున్నారు. తక్షణమే శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ గారు స్పందించి కళాశాలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ కదిరి నియోజకవర్గ కార్యదర్శి గణేష్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రత్యక్ష ఆందోళనకు పిలుపు నిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, సురేంద్ర, చరణ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# కాశిరెడ్డి నాయన నిత్య అన్నదాన క్షేత్రంలో ఎస్సై కృష్ణ వేణి సేవా కార్యక్రమం



**తాడిమర్రి మేజర్ న్యూస్ :** స్థానిక కాశిరెడ్డి నాయన నిత్య అన్నదాన క్షేత్రంలో శనివారం నిర్వహించిన ప్రత్యేక అన్నదాన కార్యక్రమం భక్తులు, స్థానికులు, సేవాభావులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంవల్ల మరింత సందడిగా కొనసాగింది. ఎస్సై కృష్ణ వేణి స్వచ్ఛందంగా ముందుకొచ్చి ఈ రోజు మొత్తం అన్నదాన బాధ్యతను తీసుకుని సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. సమాజ సేవ పట్ల ఆసక్తి ఉన్న ఎస్సై కృష్ణ వేణి, ఉదయం నుంచే అన్నదాన ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. భక్తులకు, పేదలకు, ప్రయాణికులకు , అన్నదాన క్షేత్రానికి వచ్చిన వారందరికీ పలు రకాల వంటకాలను ప్రేమతో వడ్డించారు. కార్యక్రమాన్ని మరింత భక్తి శ్రద్ధలతో నిర్వహించాలనే ఉద్దేశంతో ఆమె ముందుగానే మెనూ రూపొందించి, అవసరమైన సామగ్రిని సమకూర్చుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఎస్సై కృష్ణ వేణి మాట్లాడుతూ,"సేవ చేయడం నాకు ఎంతో ఆనందాన్ని ఇస్తుంది. నాకు అవకాశం ఉన్న రోజుల్లో ఇక్కడ అన్నదానం నిర్వహిస్తూనే ఉంటాను. సమాజానికి తిరిగి సేవ చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని నేను నమ్ముతున్నాను. ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం నా విధిగా భావిస్తున్నాను" అని తెలిపింది. అన్నదాన క్షేత్ర నిర్వాహకులు రామకృష్ణారెడ్డి,, తాతిరెడ్డి ,నాగరాజు, భాష ,ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కీలకంగా వ్యవహరించారు. వారు మాట్లాడుతూ, "ఎస్సై కృష్ణ వేణి గారి సేవాభావం మాకు ప్రేరణ. పోలీస్ బాధ్యతలతో పాటు సమాజ సేవకు సమయం కేటాయించడం అభినందనీయం. ఇటువంటి సేవా కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో మరింత మంది ప్రజల్లో మార్పు తీసుకురాగలవు" అని అన్నారు. అన్నదాన కార్యక్రమంలో తాడిమర్రి పోలీస్ స్టేషన్ సిబ్బంది నగేష్ , విష్ణు, అక్బర్ , స్థానిక సేవాభావులు, భక్తులు పాల్గొని అద్వితీయంగా స్పందించారు. రోజు మొత్తం క్షేత్రం వద్ద భక్తుల రాకపోకలు కొనసాగి, చాల మందికి ఆహారం అందజేశారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసిన అనంతరం నిర్వాహకులు ఎస్సై కృష్ణ వేణికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిఒక్కరూ సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు.

# సిఐటియు మండల కన్వీనర్ గా బాబాజాన్

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : శ్రీ సత్యసాయి జిల్లా సిఐటియు శ్రామిక మహిళా కార్యదర్శి దిల్షాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన సిఐటి యు సమావేశంలో మండల సిఐటియు కన్వీనర్ గా భాబ్జాన్ను ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. ఈ సమావేశంలో కామ్రేడ్ పెంచలయ్య మృతికి సంతాపం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం నూతనంగా చేపట్టిన లేబర్ కోడ్ పై చర్చించారు. త్వరలో జరగనున్న సిఐటియు ఆల్ ఇండియా మహాసభల విజయవంతానికి చేపట్టాల్సిన ప్రణాళికల గురించి సమావేశంలో చర్చించారు. తనపై నమ్మకంతో పార్టీ పెద్దలు ఉంచిన బాధ్యతను 100% నెరవేర్చడానికి కృషి చేస్తానని, కార్మికుల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామని, ఈ సందర్భంగా మండల నూతన సిఐటియు కన్వీనర్ బాబ్జాన్ తెలిపారు. అనంతరం సిపిఎం మండల కన్వీనర్ ఆటో పెద్దన్న, దిల్షాద్ ఆధ్వర్యంలో సిఐటియు మండల నూతన కమిటీ అధ్యక్షుడిగా భాబ్జాన్, కోకన్వీనర్లుగా శ్రీరామ్ రెడ్డి, టైలర్ ముస్తఫా, కోశాధికారిగా రహమతుల్లా, కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# క్లస్టర్ రిజర్వ్ మొబైల్ టీచర్ల సమస్యలు,పరిష్కరించాలి

## సిఆర్ఎంటి యునైటెడ్ ఫోరం నాయకులు



**కూడేరు మేజర్ న్యూస్:–** కూడేరు మండల విద్యాశాఖ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న, సమగ్ర శిక్ష యందుగత14సంవత్సరాలుగా కాంట్రాక్టు పద్ధతిలో క్షేత్రస్థాయిలో మండల వనరుల కేంద్రం మరియు కాంప్లెక్స్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న, క్లస్టర్ రిజర్వ్ మొబైల్ టీచర్ల,సి ఆర్ ఎం టి,సమస్యలుపరిష్కరించాలని మండల విద్యాశాఖ అధికారలను సిఆర్ఎంటి యునైటెడ్ ఫోరం నాయకులు కోరారు. గురువారం మండల విద్యాశాఖ అధికారులు మహమ్మద్ గౌస్, సాయి కృష్ణ ల కు వినతిపత్రం అందజేస్తూ క్లస్టర్ రిజర్వ్ టీచర్లు అనేక సమస్యలనుఎదుర్కొంటున్నారని ముఖ్యంగా క్లస్టర్ రీ ఆర్గనైజేషన్ ప్రక్రియలో క్లస్టర్ కోల్పోయిన వారిని ఇతర మండలాలకు, జిల్లాలకు బదిలీ చేయడం సమంజసం కాదని అన్నారు చాలీచాలని వేతనాలతో ఇతర మండలాలకు వెళ్ళి పని చేయడం వలన ఆర్థిక పరమైన ఇబ్బందులు ఎదుర్కొంటారని పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళా ఉద్యోగులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని కనీసం రవాణా భత్య%శీ% సదుపాయం కూడా లేదని ఉద్యోగులందరూ ఆందోళన గురి అవుతున్నారని తక్షణమే అసంబద్ధ బదిలీలను నిలిపివేయాలని కోరారు .క్లస్టర్ కోల్పోయి మిగిలిపోయిన టీచర్లను మండల పరిధిలోని కొనసాగించేలా రాష్ట్ర అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. మరియు వారికి మినిమం టైం స్కేల్ ను వర్తింపజేసి హెచ్ఆర్ పాలసీని అమలు చేయాలని తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని మండల విద్యాశాఖ అధికారులను గురువారం కోరారు. గత ఆరు సంవత్సరాలగా జీతాలు పెరగకు పోవడంతో దుర్భరమైన బతుకులను భరించాల్సి వస్తుందని వాపోయారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వెంకటరమణ,,శివప్రసాద్ ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధురాలు మెడలో బంగారు గొలుసు చోరీ



**అమడగూరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మహమ్మదాబాద్ గ్రామంలో గురువారం ఉదయం మౌలాబి అనే వృద్ధురాలు మెడలో గుర్తు తెలియని దొంగలు బంగారు గొలుసు చోరీ చేసు కుని పరారయ్యారు. విషయం తెలుసుకున్న నల్లమాడ సిఐ నరేందర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది ఘటనా స్థలాన్నిచేరుకొని చోరీ జరిగిన సంఘటనను తెలుసుకొని ఆరా తీశారు. సీసీ కెమెరాలు సహాయంతో దొంగలను పట్టుకుంటామని, మహిళలు బంగారు ఆభరణాలు వేసుకొని ఒంటరిగా బజారుకు వెళ్లకూడదని, తగు జాగ్రత్తలు తీసుకొని పాటించాలని పోలీసులు సూచించారు.

# భాజపా కార్యకర్తలను అవమానకరంగా సోషల్ మీడియాలో దూషిస్తే తాము అన్ని రకాలుగా ఎదుర్కోవడానికి సిద్ధం



**మాజీ ఎమ్మెల్యే భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాపు రామచంద్ర రెడ్డి వ్యాఖ్యలు**

**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్:** రాయదుర్గం నియోజకవర్గం లో,తెలుగుదేశం పార్టీకి చెందిన కొంతమంది నాయకులు లేదా కార్యకర్తలు తమను బిజెపి కార్యకర్తలు వేరే పార్టీలో ఉన్నప్పుడు ఏదో అన్నారని, అప్పుడు అలా అన్నారు ఇలా అన్నారు అంటూ రకరకాలుగా విమర్శిస్తూ తిడుతూ అవమానపరుస్తూ వేధింపులకు గురి చేస్తూ రకరకాల పోస్టులు సోషల్ మీడియాలో పెడుతున్నారు. చాలాసార్లు రెచ్చగొట్టడం కూడా చేస్తూ ఉన్నారు. రాజకీయంలో వేరువేరు పార్టీలలో ఉన్నప్పుడు ఒకరినొకరు విమర్శించుకోవడం లేదా రాజకీయంగా ఎదుర్కోవడం పరిపాటే కానీ పొత్తులో ఉన్నప్పుడు కలిసి పనిచేస్తున్నప్పుడు వాటిని వదులుకోవాలి. అలా కాకుండా రకరకాలుగా ద్వేషపూరితమైన అవమానకరమైన వేధింపులకు గురి చేసే విధంగా పోస్టులు పెట్టి వేధిస్తే భారతీయ జనతా పార్టీ చూస్తూ ఊరుకోదు. గతంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గానీ లేదా జనసేన నాయకులు కానీ ఒకరికొకరు ఎన్నో రకాలుగా విమర్శించుకోవడం నిందించుకోవడం కూడా జరిగింది కానీ ఇప్పుడు పొత్తులో భాగంగా అందరూ కలిసి కలిసి పని చేసుకుంటూ ఉన్నారు. క్రింది స్థాయిలో అందరూ కూడా కలిసిమెలిసి లేదా కనీసం ఎవరికివారు తమ తమ పనులు చూసుకునే అవసరం ఉంది. అలా కాకుండా ఉద్దేశపూర్వకంగా అవమానించడానికో లేదా వేధించడానికో ప్రయత్నం చేస్తే ఈ విషయాలను భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధిష్టానం దృష్టికి తీసుకుపోవడం జరుగుతుంది ,పార్టీ రాష్ట్ర నాయకత్వం సూచనల మేరకు తగిన విధంగా స్పందించడం కూడా జరుగుతుంది.తెలుగుదేశం పార్టీ నాయకులు తమ క్రింది స్థాయి కార్యకర్తలు సోషల్ మీడియాలో ఎలాంటి పోస్టులు పెడుతున్నారో ఒకసారి దృష్టి పెట్టవలసిన అవసరం ఉంది పదేపదే బిజెపి నాయకులను ఉద్దేశించి వేధింపులకు గురి చేసే విధంగా పోస్టులు పెడితే వారిపై తగు చర్యలు తీసుకోవాలి అవసరమైతే వారిని పార్టీ నుంచి బహిష్కరించాలి. వేధింపులు ఆపకపోతే గతంలో జరిగిన అనేక సంఘటనలను, అవసరాన్ని బట్టి అవకాశాన్ని బట్టి ఏ విధంగా ప్రవర్తించారో, ఏ విధంగా నిందించుకున్నారో ఏ విధంగా మాట మార్చుకున్నారు ఏ విధంగా విడిపోయి ఏ విధంగా కలుసుకున్నారో దానికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకుపోవలసి వస్తుందని తెలియజేస్తున్నాం. భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు ఓపికగా ఉన్నంత మాత్రాన చేతకాని వారిగా పరిగణించవద్దని తెలియజేస్తున్నాం. ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా ఉన్న భారతీయ జనతా పార్టీ కార్యకర్తలమైన మేము అన్ని రకాలుగా ధీటుగా ఎదుర్కోవడానికి సంసిద్ధంగా ఉన్నామని కాపు రామచంద్రారెడ్డి మాజీ ఎమ్మెల్యే , బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఒక ప్రకటనలో తెలియజేశారు.

# వైయస్సార్ సిపి కూడేరు గ్రామ కమిటీ అధ్యక్షుడుగా రామ్ దుర్గం కిట్టప్ప ఏకగ్రీవ ఎన్నిక



**కూడేరు మేజర్ న్యూస్:-** వైయస్సార్ సిపి కూడేరు గ్రామ కమిటీ అధ్యక్షుడుగా రామ్ దుర్గం కిట్టప్ప అందరి ఆమోదంతో ఏకగ్రీవంగా ఎన్నిక ఎన్నికయ్యారు.ప్రధాన కార్యదర్శిలుగా శీనా నాయక్, ఈడిగ ఎర్రిస్వామి,ఎడమల ఈశ్వరయ్య, మన్నల దేవరాజు మన్నాల ఎర్ర నాగప్ప. కార్యదర్శులు గా గోటుకూరుఈశ్వరయ్య యం నాగేంద్ర,కుమ్మర శ్రీనివాసులు, సంగప్ప. కమిటీ సభ్యులుగా రఫీ,రాంబాబు,, లవ్ కుమార్,బాట రమేష్ నాయక,రఘు రామ్ గౌడు, అనుబంధ విభాగం అధ్యక్షులు గా రైతు విభాగం అధ్యక్షులు:పాటిల్ గిరీష్ రెడ్డి.ఎస్ సి సెల్ అధ్యక్షులు: మన్నలా ఎర్రిస్వామి.బీసీ సెల్ అధ్యక్షులు గా ఈటిగౌని వేణుగోపాల్ సోషల్ మీడియా అధ్యక్షులు గా యువజన విభాగం అధ్యక్షులుగా శివ బోయ.ఎస్ టి సెల్ విభాగం వేంకటాద్రి నాయక్ సోషల్ మీడియా విభాగంలోరామమూర్తి బోయను.వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది వీరికి ఎంపీపీ నారాయణ రెడ్డి బైరెడ్డి రామచంద్రారెడ్డి వైస్సార్సీపీ నాయకులు తోపుదుర్తి రామాంజినేయులు ఎడమల శివరావు కోఆఫక్షన్ మెంబెర్ సర్దార్ వలి శంకర్ నాయక్ శ్రీకాంత్ జోనల్ ఇంచార్జి పరమేశ్వర రెడ్డి అభినందనలు తెలుపుతూ పార్టీ కోసం కృషి చేయాలి అని వివరించారు కొత్తగా ఎన్నుకోబడిన నూతన సభ్యులు అందరు లిఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వరరెడ్డి మరియు యువనేత వై ప్రణయ్ కుమార్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపినారు ఈకార్యక్రమంలో కూడేరు గ్రామ వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఆర్ఎంపీల గుర్తింపుకై ఉరవకొండలో 15 తారీఖున రిలే నిరాహార దీక్ష

## కూడేరు మండలంలో రిలే నిరాహార దీక్ష - కరపత్రాలను విడుదల చేసిన జిల్లా అధ్యక్షులు రామప్పనాయక్



**కూడేరు, మేజర్ న్యూస్ :-** గ్రామీణ ప్రాంత ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందిస్తున్న ఆర్ఎంపీ వైద్యులకు తక్షణమే ప్రభుత్వ గుర్తింపునిస్తూ ప్రత్యేక జీవో విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, జై భీమ్ రావు భారత్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 15వ తారీఖు సోమవారం నాడు ఉరవకొండ నియోజకవర్గ కేంద్రంలో రిలే నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు ఆ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు రామప్ప నాయక్ గురువారం ప్రకటిం చారు. కూడేరు మండలం లో దీక్షకు సంబంధించిన కరపత్రాన్ని అధికారికంగా విడుదల చేసిన సందర్భంగా రామప్ప నాయక్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రులకు దూరంగా ఉన్న వారికి ప్రాథమిక వైద్య సాయం అందిస్తున్న ఆర్ఎంపీ డాక్టర్ల సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. వారి సేవలను గుర్తించి, వారికి తగిన గౌరవం, వృత్తి భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన స్పష్టం చేశారు. "ఆర్ఎంపీలకు న్యాయం జరిగేలా, వారి వృత్తిని కొనసాగిం చేందుకు వీలుగా ప్రభుత్వం వెంటనే ప్రత్యేక జీవోను విడుదల చేయాలి. ప్రభుత్వం సానుకూలంగా స్పందించే వరకు మా రిలే నిరాహార దీక్ష నిరవధికంగా కొనసాగుతుందన్నారు." ఈ రిలే నిరాహార దీక్ష కార్యక్రమం సోమవారం (డిసెంబర్ 15) నాడు ఎమ్మార్వో ఆఫీస్ సమీపంలో జరుగుతుందని ఆయన తెలిపారు. ఆర్ఎంపీల సమస్యల పరిష్కారానికై ఈ పోరాటం చేపట్టినట్లు, ప్రభుత్వ స్పందనపై ఆధారపడి భవిష్యత్తు కార్యాచరణ ఉంటుందని జై భీమ్ రావు భారత్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తాడిమర్రి మండల సర్వసభ్య సమావేశం నిర్వహణ



**తాడిమర్రి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోన ఎంపీడీవో కార్యాలయంలో గురువారం జరిగిన మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ భువనేశ్వర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. మండల అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు, గ్రామ స్థాయి సమస్యలపై సమావేశంలో విపులంగా చర్చ జరిగింది. సమావేశానికి ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న పనులు, తాగునీరు, మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాల పురోగతిపై సర్పంచులు వివరించారు. ఎంపీడీవో వెంకటరంగారావు, వైస్ ఎంపీపీ కృష్ణమ నాయుడు, డి వై ఎంపీడీవో విజయ్ శేఖర్ నాయుడు సమావేశంలో మాట్లాడి శాఖల పనితీరును వివరించారు. సమస్యలను దశల వారీగా పరిష్కరించే చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని ప్రజాప్రతినిధులు కోరగా, అధికారులు సమన్వయంతో ముందుకు సాగేందుకు అంగీకరించారు. సమావేశంలో పలు విభాగాల అధికారులు నివేదికలు సమర్పించారు.

# విశాఖలో జరిగే సిఐటియు మహాసభలను విజయవంతం చేయాలి



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్:** పుట్టపర్తి మండల పరిధిలో ని మామిళ్ళకుంట క్రాస్ వద్ద భవన నిర్మాణ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో ఈనెల 31 తేదీన విశాఖలో జరిగే 18 వ సిఐటియు ఆల్ ఇండియా మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కోశాధికారి అంకె ముత్యాలు కోరారు . గ్రామంలో భవన నిర్మాణ కార్మికులను కలసి కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అంకె ముత్యాలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని , లేనియెడల కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని పేర్కొన్నారు.ఇప్పటికే అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం లాంటి అనేక తరగతులను కార్మికులుగా గుర్తించాలని సుప్రీంకోర్టు చెప్పినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడం లేదనీ. సామాజిక భద్రత, వృత్తిపర భద్రత కోడ్‌ల పేరుతో కార్మికులందరికీ భద్రత కల్పిస్తామని కేంద్ర ప్రభుత్వం చెప్పడం పచ్చి మోసం. బిల్డింగ్, మైన్స్, బీడీ కార్మికులు, జర్నలిస్టులతో సహా ఇన్నేళ్లు పోరాడి సాధించుకున్న భద్రతను ఈ కోడ్స్ కారణంగా కోల్పో తారని తెలిపారు. 1996లో వచ్చిన బిల్డింగ్ వర్కర్స్ చట్టం భవనాలు, ఇతర నిర్మాణాల యజమానుల నుంచి వసూలు చేసిన సెస్‌ను ఆ రంగాల కార్మికులకు ఖర్చు పెట్టాలి. కానీ, ఇప్పుడు వృత్తిపరమైన రంగాల చట్టాలన్నీ రద్దయిపోతాయి. యజమానుల నుంచి సెస్ వసూలు చేయకుండా వారికి భద్రత ఉండదు. దీనివల్ల కార్మికవర్గం తీవ్రంగా నష్టపోతుందనీ. కార్మికులు సమ్మె చేయకుండా అన్ని విధాల ప్రభుత్వానికి, యాజమాన్యాలకు పారిశ్రామిక సంబంధాల కోడ్ అవకాశం కల్పిస్తుందనీ సమ్మె కార్మికుల హక్కు కార్మికులు పోరాడకుండా ఏ హక్కులూ సాధించుకోలేమని తెలిపారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ సంఘం సభ్యులు నాగభూషణ తదితరులు పాల్గొన్నారు.

# హిందూపురంలో "అఖండ-2" సినిమా ప్రీమియర్ షో



**హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్:** డిసెంబర్ 4వ తేదీ రాత్రి 10 గంటలకు హిందూపురంలోని ప్రీమియర్ షో ప్రారంభంకానుంది. ఈ ప్రతిష్ఠాత్మక, భారీ అంచనాల మధ్య వచ్చిన సినిమాకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో అనుమతులతో ఈ ప్రీమియర్ షో నిర్వహణకు నిర్ణయించారు. ఈ ప్రీమియర్ షో ప్రత్యేక ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేయనుందనీ, ఎమోషనల్‌గా అలరించనున్నదని బాలయ్య అభిమానులు ఆశిస్తున్నారు.అఖండ-2 సినిమా బాలకృష్ణ బోయపాటి శ్రీను కాంబినేషన్లో రూపొందిన భారీ యాక్షన్ ఎంటర్టైనర్‌గా, నిర్మాతలు డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధం చెయ్యగా, ఒక రోజు ముందుగానే 4వ తేదీన ప్రత్యేక ప్రీమియర్ షోలతో అభిమానుల ముందుకు వస్తోంది. ఈ ప్రీమియర్ షోలు తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేకంగా నిర్వహించబడుతుండటం ప్రేక్షకుల ఆసక్తిని మరింత పెంచుతోంది.హిందూపురం వంటి స్థలంలో నిర్వహించబడనున్న ఈ ప్రీమియర్ షో ప్రత్యేకంగా సాయంత్రం 10 గంటలకి షురూ అవుతుండటంతో, సినీ ప్రియులు, బాలయ్య అభిమానులు మంత్రముగ్ధమైన ఒక రాత్రి కావాలని ఎన్నో ఆశలు ఉన్నాయి. ప్రేక్షకులంతా ఈ ప్రీమియర్ షోకు హాజరవ్వాలని ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు.

# భూ కబ్జాదారుల్ని ప్రశ్నిస్తే రౌడీషీట్ ఓపెన్ చేస్తారా

## ప్రశ్నించిన జిల్లా మాజీ జడ్జ్ కిష్టప్ప




**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి:** ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమవుతుంటే భూ కబ్జాదారుల నుంచి భూమిని రక్షించేందుకు వెళ్లిన గట్టు రామాంజి పై పోలీసులు రౌడీషీట్ ఓపెన్ చేస్తారా అంటూ జిల్లా మాజీ జడ్జ్ కిష్టప్ప తీవ్ర స్థాయిలో ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దళిత ప్రజా సంఘాల బహుజన రాజకీయ పార్టీల నేతృత్వంలో అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షకు ఆయన తన సంపూర్ణ మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదలకు భూముల పట్టాలను అందించేందుకు దళిత నాయకుడు గట్టు రామాంజనేయులు మాట్లాడేందుకు వెళ్లగా అతనిపై పోలీసులు అక్రమంగా రౌడీషీట్ ఓపెన్ చేయడం అత్యంత బాధాకరమని తీవ్ర స్థాయిలో ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. పేదల ప్రక్షాళ పోరాడే వారిపై అక్రమంగా పోలీసులు జులుం చూపిస్తున్నారని ఇది అత్యంత బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పేదల పక్షాన నిలబడే వారికి తన సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కేపీ నారాయణస్వామి, శ్రీరాములు, బికేస్ ఆనంద్, దాసగాని కుల్లాయప్ప, ఐఎంఎం బాషా, చిన్న ఆంజనేయులు, చెన్నకేశవ,చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహ నిర్మూలనపై 100 రోజుల క్యాంపెయిన్ ప్రారంభం




**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :**-మండలంలో అన్ని విభాగాల అధికారుల సమక్షంలో బాల వివాహ ముక్త భారత్ %-% 100 రోజుల క్యాంపెయిన్'ను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని స్క్రీనింగ్ ద్వారా వీక్షించి జిల్లా స్థాయి అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో పాల్గొన్న రెడ్స్ డైరెక్టర్ భానుజ మాట్లాడుతూ, జిల్లాలోని ప్రతి గ్రామాన్ని బాల్య వివాహ రహిత గ్రామంగా మార్చాలనే లక్ష్యంతో అధికారులు, ఉపాధ్యాయులు, సమాజం కలిసి పని చేయాలని పేర్కొన్నారు. అనంతరం బాల్య వివాహ నిరోధక పోస్టర్లను విడుదల చేశారు. భానుజ విద్యార్థినులకు బాల్య వివాహాలు ఎందుకు తప్పని వివరించారు. అమ్మాయిలకు 18 సంవత్సరాలు, అబ్బాయిలకు 21 సంవత్సరాలు నిండిన తర్వాతే పెళ్లి చేయాలని స్పష్టం చేశారు. తక్కువ వయస్సులో వివాహాలు శారీరక, మానసిక, ఆర్థిక సమస్యలకు దారితీస్తాయని తెలిపారు. బాల్య వివాహాల వల్ల పిల్లల చదువు, కెరీర్ దెబ్బతిని భవిష్యత్ చీకటిమయం అవుతుందని అన్నారు. టీనేజ్ ప్రెగ్నెన్సీ వల్ల తల్లి%-%బిడ్డ ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని, తక్కువ బరువుతో పిల్లలు పుట్టడం, నెలలు నిండక ముందే పుట్టడం, పుట్టిన వెంటనే అనారోగ్యం లేదా మరణం సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని వివరించారు. అలాగే, మానసిక ఒత్తిడి, శారీరిక అనారోగ్యం, ముందస్తు వృద్ధాప్యం వంటి సమస్యలు కూడా బాల్య వివాహాల వల్ల వస్తాయని చెప్పారు. బాల్య వివాహం జరిపించే ప్రయత్నాలు ఎక్కడైనా గుర్తించిన వెంటనే 1098 చైల్డ్‌లైన్ నెంబరుకు ఫిర్యాదు చేయాలని ప్రజలకు సూచించారు. పిల్లలు చదువుపై దృష్టి పెట్టి తమ భవిష్యత్తు నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బోరంపల్లి గ్రామం లో ఎంపీయూపీ స్కూల్ హెచ్ ఎం బాపూజీ సార్, ఉపాధ్యాయులు, రెడ్స్ ఎన్జీవో సభ్యులు డిస్టిక్ కోఆర్డినేటర్ జయమ్మ, సి ఎస్ డబ్ల్యూ బాలరాజు పాల్గొన్నారు.



# అయ్యప్ప స్వామి ఆలయంలో అన్నప్రసాద వితరణ

**హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్:** హిందూపురం ఎం ఎఫ్ రోడ్‌లోని అయ్యప్ప స్వామి ఆలయంలో ఈ రోజు అన్నప్రసాద వితరణ జరిగింది. శ్రీ పేట వేంకటరమణ స్వామి దేవస్థానం చైర్మన్ భగీరథి నవీన్, ఆలయ కమిటీ సభ్యులతో కలిసి భక్తులకు మాలధారణ తర్వాత అన్న ప్రసాదాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రావణ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# హిందూపురం వద్ద భూసేకరణ పేరుతో రైతులకు మోసం..

**పరిశ్రమల పేరుతో బలవంత సేకరణకు రైతుల ఆగ్రహం**

**ప్రైవేట్ వ్యక్తుల ప్రమేయం ఎందుకు**

**తమ శ్రమతో బంజరు భూములను సాగు భూములు గా మార్చుకున్న రైతులు**

**మార్కెట్ ధరను నిర్ణయించాలి: రైతు సంఘాలు, ప్రజా సంఘాలు**




**హిందూపురం మేజర్ న్యూస్:** – శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం మండలంలో పరిశ్రమల స్థాపనకు భూసేకరణ పేరుతో రైతుల భూములను బలవంతంగా లాక్కోవడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలపై అన్నదాతల్లో తీవ్ర ఆగ్రహం నెలకొంది. హిందూపురం లో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసిన రైతు సంఘం ప్రజా సంఘాల నాయకులు మలుగూరు, చలివెందుల, రాచేపల్లి, మీనకుంటపల్లి, కొండూరు, చర్ల పల్లి, బాలంపల్లి తదితర గ్రామాల్లోని వర్షాధార, పంటలు పండించే సారవంతమైన సాగు భూములను ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా సర్వే చేస్తున్నారనీ. ధరలు నిర్ణయించకముందే రెవెన్యూ అధికారులు సమయాత్తం అవడంతో రైతులు తిరుగుబాటు చేస్తున్నారు.రైతుల నిరసనలు తీవ్రంగా మారాయి,పరిశ్రమల పేరుతో నిబంధనలకు విరుద్ధంగా భూసేకరణకు ప్రభుత్వం సిద్ధమవుతుండటంపై రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎలాంటి సమాచారమూ ఇవ్వకుండా గ్రామ సభలు నిర్వహించకుండా, రైతుల తో అభిప్రాయ సేకరణ చేయకుండా సర్వేలు చేపట్టడం, భూసేకరణ ధరను ఇవ్వకుండా భూములు తీసుకోవడం ద్వారా మోసపూరిత ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపిస్తున్నారు. ఇటీవల హిందూపురం రెవెన్యూ కార్యాలయం వద్ద బైఠాయించి నిరసన చేసిన రైతులు, తహసీల్దార్ స్పందించకపోవడంతో కార్యాలయంలోకి దూసుకెళ్లే ప్రయత్నం చేశారు.ప్రజాసంఘాల నాయకులు , రైతు సంఘాల డిమాండ్లు వివిధ ప్రజాసంఘాల నాయకులు రాచేపల్లి, చలివెందుల, మలుగూరు గ్రామాల్లో పర్యటించి రైతుల అభిప్రాయాలు సేకరించారు. బలవంతపు భూసేకరణను తక్షణం ఆపాలని, స్వచ్ఛందంగా భూములు ఇవ్వడానికి రైతులు సిద్ధంగా లేరని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం సరైనది కాదని మండిపడ్డారు.కూటమి ప్రభుత్వంపై రైతులు తిరగబడ్డారు. ఎకరాకు ధర నిర్ణయించ కుండా భూ సేకరణ కు అడ్డుపడుతున్న రైతులు,తమ జీవనోపాధికి గుర్తింపు చెందిన భూములు కోల్పోతే ఏం చేస్తామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఈ ఆందోళనలకు స్పందించి, న్యాయమైన ధరలు ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఓ పి డి ఆర్ వెంకటరామి రెడ్డి, గంగిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, సిద్ధా రెడ్డి, ఓపిడిఆర్ శ్రీనివాసులు, రవికుమార్, పి డి ఎస్ యు బాబా తదితరులు పాల్గొన్నారు.

# నేడు అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ కార్యక్రమం




**అమరాపురం మేజర్ న్యూస్ డిసెంబర్ 04:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణం నందు నేడు శుక్రవారం శ్రీ సిద్దేశ్వర మండల వికలాంగుల సమైక్య కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేయనున్నట్లు విశ్వేశ్వర మండల వికలాంగుల సమైక్య కమిటీ సభ్యులు తెలిపారు. వారు మాట్లాడుతూ కార్యక్రమ వివరములు ఈ విధముగా హీరోయిన్ 10:00 నుండి 11:30 గంటల వరకు ర్యాలీ, 11:30 పంటల నుండి 11:45 గంటల వరకు పూజా కార్యక్రమం, 11:45 గంటల నుండి 1:30 గంటల వరకు సభా కార్యక్రమం, రెండు గంటలకు భోజన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు, మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి హాజరవుతున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని వారు కోరారు.

# విభిన్న ప్రతిభావంతులకు ఏడు వరాలు ప్రకటించడం హర్షించదగ్గ విషయం

**రాష్ట్ర వికలాంగుల హక్కుల పోరాట సమితి ప్రధాన అధికార ప్రతినిధి ఓ. పెద్దన్న**



**కూడేరు మేజర్ న్యూస్:**– అంతర్జాతీయ భిన్న ప్రతిభావంతుల దినోత్సవంలో ఎన్డీఏ కూటిమి ప్రభుత్వం. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కలిసి రాష్ట్ర ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతులకు 7 వరాలు ప్రకటించడం హర్షించదగ్గ విషయమని రాష్ట్ర వికలాంగుల హక్కుల పోరాట సమితి ప్రధాన అధికార ప్రతినిధి ఓ. పెద్దన్న హ్యాండ్సప్ సీఎం, డిప్యూటీ సీఎం అంటూ, ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అందరితోపాటు దివ్యాంగులకు సమాన అవకాశాలు, హక్కులుగౌరవంకల్పించేందుకు, అనుకూలమైనసమాజాన్ని నిర్మించాలనేదృఢసంకల్పంతో, దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం అమోఘమైన విషయమని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. దివ్యాంగుల జీవితాల్లో ఇంద్రధనస్సు వెలుగు లాంటి జీవితాన్ని చూడాలని సంకల్పంతో, 7 వరాలు ప్రకటించడం గర్వించదగ్గ విషయమన్నారు. దాదాపు 19 కోట్లతో దివ్యాంగుల ఆర్థిక సబ్సిడీ పునరుద్ధరణ, ఉచిత బస్సు ప్రయాణం, రాజకీయ రంగంలో రాణించేందుకు స్థానిక సంస్థల్లో ఎక్స్ ఆఫీసియో సభ్యులుగా నియామకం, దివ్యాంగుల్లో క్రీడా స్ఫూర్తిని నైపుణ్యతను గుర్తించేందుకు ప్రత్యేక ట్యాలెంట్ డెవలప్మెంట్ స్కీమ్, టొడుక్కో ఇళ్లల్లో గ్రౌండ్ ఫ్లోర్ ఫ్లాట్లు కేటాయింపు, బదిలీలకు ప్రత్యేక కళాశాల, దివ్యాంగుల విద్యార్థులకు ఎక్కడుంటే అక్కడే పింఛన్ పంపిణీ, అమరావతిలో విభిన్న ప్రతిభావంతులకు ప్రత్యేక భవన నిర్మాణం లాంటి ఏడువరాలను నేడు అంతర్జాతీయ విన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా కూటమి ప్రభుత్వం ప్రకటించడం, రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల అదృష్టమని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతుల పట్ల కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలకు రాష్ట్రంలో ప్రతిభ విభిన్న ప్రతిభావంతులు కూటమి ప్రభుత్వానికి రుణపడి ఉంటామని ప్రత్యేక కృతజ్ఞతలు ఎన్డీఏ కూటిమి ప్రభుత్వానికి హర్షం వ్యక్తం చేశారు.

# ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టు ఫోరమ్ యూనియన్ అధ్యక్షులుగా వేణుగోపాల్



**మడకశిర, మేజర్ న్యూస్:** స్థానిక పట్టణంలో ఉన్న ఆర్ అండ్ బి వసతిగృహం వద్ద గురువారం (ఏపీజేఎఫ్) ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ ఫోరం జిల్లా అధ్యక్షులు మహా న్యూస్ స్టాపర్ రామాంజనేయులు ఆధ్వర్యంలో మడకశిర నియోజకవర్గం ఏపీజేఎఫ్ నూతన కమిటీ ఎన్నిక నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షుడిగా శ్రీనివాసులు, అధ్యక్షులుగా వేణుగోపాల్ ఉపాధ్యక్షులుగా నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా పవన్ కుమార్, జాయింట్ సెక్రెటరీ శివరాజు,కార్యవర్గ సభ్యులుగా మూర్తి, ప్రభాకర్ రెడ్డి, బోజరాజు ను సభ్యులు ఎన్నుకున్నారు. ఎన్నికైన కమిటీ వర్గానికి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి యూనియన్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఉచిత వాస్తు సలహాలకు ప్రజల నుండి విశేష స్పందన

**- ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రముఖ వాస్తు పండిట్ ధనుంజయ స్వామి**



**మడకశిర, మేజర్ న్యూస్:** స్థానిక పట్టణ పరిధిలో ఉన్న శ్రీ భూమానంద ఆశ్రమంలో గురువారం నిర్వహించిన ఉచిత వాస్తు సలహాలకు ప్రజల నుండి విశేష స్పందన లభించిందని ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు ప్రముఖ వాస్తు పండిట్ ధనుంజయ స్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతినెల నిర్వహించే ఉచిత వాస్తు సలహాలకు ఏపీ, కర్ణాటక, తమిళనాడు తెలంగాణ రాష్ట్రాల నుండి ప్రజలు తరలివచ్చి, వాస్తు సమస్యలను పరిష్కరించుకుని వెళతారన్నారు. వాస్తు సలహాలకు సుదూర ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలకు ఉచితంగా వసతి సదుపాయం కల్పిస్తామన్నారు. అదేవిధంగా ఆశ్రమంలో నిరంతర అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.

# ఆర్టీసీ బస్సు ప్రయాణం లో విద్యార్థులు నిర్లక్ష్యం



**గుడిబండ మేజర్ న్యూస్** :- మండలం పరిధిలో ఆర్టీసీ బస్సు ప్రయాణం లో విద్యార్థులు, ఆర్టీసీ బస్సు డ్రైవరు,కండక్టర్,ప్రయాణం లో నిర్లక్ష్యం వహిస్తున్నారు ప్రభుత్వం కాలేజీ విద్యార్థులు సాయంత్రం ఇంటికి చేరువలో ఈ నిర్లక్ష్యం వహిస్తున్నారు.

### పుట్లూరులో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించిన

# ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల నియోజకవర్గంలోని పుట్లూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంను ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంనకు అనంతపురం ఆర్డీఓ కేశవ నాయుడు పాల్గొన్నారు.ప్రజా దర్బార్ కార్యక్రమంలో గ్రామాల్లో విద్యుత్ వీధి దీపాలు ఏర్పాటుకు, మరమ్మతులుకు, స్మశానవాటికలో పెరిగి పోయిన కంపచెట్లు,వ్యర్ధాలు తొలగింపునకు, స్మశానవాటికలకు ప్రహరీగోడ లు ఏర్పాటుకు,ఇతర వివిధ సమస్యలపై ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.గత వైసీపీ ప్రభుత్వంలో రీ సర్వే కారణంగా వచ్చిన భూముల సమస్యలు, ఎస్సి ల భూముల ఆక్రమణలు పై ఫిర్యాదులు అందాయి. అలాగే సూరేపల్లి గ్రామంలో ఎస్సి కాలనీ లో ట్యాంక్ నుండి సరఫరా అయిన నీరు పైప్ లైన్ ల నుండి సరఫరా కావడం లేదని అర్జీ ఇచ్చారు. అలాగే పక్కా ఇళ్లు కొరకు పేదలు వినతులు ఇచ్చారు.ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ప్రజలు ఇచ్చిన అర్జీలను పరిశీలించి, సంబంధించిన అధికారులు కు ఇచ్చారు. సూరేపల్లి గ్రామంలో ఎస్సి కాలనీలో ట్యాంక్ ద్వారా నీటిని సరఫరా చేసే పైప్ లైన్ లలో ఉన్న వ్యర్థాలు ను తొలగించి, రెండు రోజుల్లో నీటి సరఫరా చేయాలని ఎమ్మెల్యే శ్రావణిశ్రీ ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రావణి శ్రీ మాట్లాడుతూ నియోజవర్గంలోని ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించే దిశగా అధికారులు బాధ్యతాయుత శ్రద్ధతో ప్రజలకు సేవలు అందించాలన్నారు. అంతే కాకుండా ప్రజలు ఇచ్చే అర్జీలపై తెలిపిన సమస్య ఉన్న చోటుకు సంబంధించిన సిబ్బంది వెళ్లి అర్జీదారులతో మాట్లాడి అర్జీ పై తీసుకున్న చర్యలు తెలుపుతూ సమాచారం అందజేయాలన్నారు. కొందరు అధికారుల నిర్లక్ష్యం వల్ల కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పుట్లూరు మండలంలోని సుబ్బరాయ సాగర్ ప్రాజెక్టు నుండి సాగునీటి విడుదలలో గేట్ల మరమ్మత్తుల కారణంగా ఆలస్యమైనది. ఈ విషయమై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ల దృష్టికి తీసుకపోయామని తెలిపారు.ఉన్నత స్థాయి అధికారులు పరిశీలించి గేట్ల మరమ్మతు పనులు తొందరగా పూర్తి చేసి, సాగునీటి విడుదలకు కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.ఇటీవల అరటి గిట్టుబాటు ధర తగ్గడంతో రైతులు ఇబ్బంది పడ్డారు. అయితే రైతులకు గిట్టుబాటు ధర ఆశాజనకంగా ఉండేందుకు, అలాగే అధిక ధరలకు గిట్టుబాటు అయ్యేలా ఎగుమతి చేసేందుకు ప్రభుత్వం ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నదని ఎమ్మెల్యే శ్రావణి శ్రీ తెలిపారు. ప్రస్తుతం అరటి గిట్టుబాటు ధర పట్ల రైతులు ఇబ్బంది గురవడం లేదని స్వయానా రైతులే తనకు తెలియజేశారని,వైసిపి నాయకులు చేస్తున్న ప్రలోభాలకు రైతులు నమ్మవద్దని కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధశాఖల అధికారులు,కూటమి పార్టీ నాయకులు,కార్యకర్తలు,రైతులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## అహుడా చైర్మన్ టీసీ వరుణ్‌కు సత్కారం

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్:** అహుడా చైర్మన్ గా బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడా చైర్మన్ టీసీ వరుణ్‌ను గురువారం ఆ పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా 4వ డివిజన్ జనసేన నాయకులు సాయికృష్ణ యాదవ్, 1వ డివిజన్ వరుణ్ కుమార్ గౌడ్, సాయి సిద్ధార్థ తదితరులు అహుడా చైర్మన్ టీసీ వరుణ్‌కు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించారు. భవిష్యత్‌లో టీసీ వరుణ్ మరిన్ని పదవులు అలంకరించాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పీవీకెకె ఇంజినీరింగ్ కళాశాలలో క్రీడా మహోత్సవం

**జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన జేఎన్టీయూఏ వీసీ ఆచార్య హెచ్ సుదర్శన్ రావు, బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ పల్లె కిషోర్**




**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం పీవీకెకే ఇంజనీరింగ్ కళాశాల(అటానమస్) లో గురువారం ఇంటర్ జూనియర్ కళాశాలల క్రీడా మహోత్సవం విశేషంగా ప్రారంభమైంది. ఈ క్రీడలు మూడు రోజుల పాటు నిర్వహించబడతాయి. జిల్లా నలుమూలల ఇంటర్ కళాశాల ల నుంచి విచ్చేసిన వందలాది మంది విద్యార్థులు తమ హర్షధ్వనులతో ప్రాంగణాన్ని సందడి మయం చేసి ఈ వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ముఖ్య అతిథులు జేఎన్టీయూ అనంతపురం వైస్ చాన్సిలర్ ప్రొఫెసర్ హెచ్.సుదర్శనరావు, బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ పల్లె కిషోర్ క్రీడాజ్యోతి వెలిగించి పోటీలను ప్రారంభించారు. జాతీయ స్థాయి బాస్కెట్‌బాల్ క్రీడాకారుడు ద్వారకానాథ్ రెడ్డి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ బాలాజీ విద్యా సంస్థల చైర్మన్ డా. కిషోర్ పల్లె మాట్లాడుతూ.. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే లక్ష్యంతో తమ కళాశాల, చదువుతో పాటు క్రీడా వసతులను విస్తృతంగా అభివృద్ధి చేసిందని తెలిపారు. క్రీడా విభాగంలో ప్రత్యేక శిక్షకులు, మైదానాల నిర్వహణ, క్రీడా పరికరాల సమకూర్పు వంటి విషయాలను ప్రతిరోజూ పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడించారు. జేఎన్టీయూ అనంతపురం వైస్ చాన్సిలర్ ప్రొఫెసర్ సుదర్శనరావు మాట్లాడుతూ.. శారీరక దృఢత్వాన్ని పెంపొందించడంతో పాటు విద్యార్థుల్లో మానసిక ప్రశాంతత, క్రమశిక్షణ, పోటీతత్వం పెంచడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. క్రికెట్, కబడ్డీ, బాస్కెట్‌బాల్, లాంగ్ జంప్, హై జంప్ వంటి 15కి పైగా విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కోశాధికారి పల్లె సింధూర, ప్రత్యేకాధికారి ప్రో.శ్రీనివాసులు రెడ్డి, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, ప్రిన్సిపాల్ డా. రమేష్ బాబు, డీన్ డా.సంతోష్ కుమార్ రెడ్డి, పీవీకేకే డిప్లొమా ప్రిన్సిపాల్ డా,వైభవ్, బాలాజీ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డా.సుబ్బారావు, ఏ ఓ డా.మనోహర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





### అంగరంగ వైభవంగా

## శ్రీ సిద్దేశ్వరుని లక్ష దీపోత్సవాలు

### జ్యోతిని వెలిగించిన మాజీ ఎమ్మెల్సీ గుండుమల

**అమరాపురం మేజర్ న్యూస్ డిసెంబర్ 04:** మండల పరిధిలోని హేమావతి గ్రామంలో వెలిసిన హెంజేరు సిద్దేశ్వర స్వామి దేవాలయంలో అంగరంగ వైభవంగా లక్షద్వీపోత్సవం నిర్వహించారు. తదనంతరం పూలరతోత్సవాన్ని ఏర్పాటు చేశారు. ఈ దేవాలయం ఏడవ శతాబ్దంలో నలంబ రాజులు నిర్మించినటువంటి దేవాలయం భారతదేశంలోని మానవ రూపంగా ఉన్న ఏకైక శివాలయం హేమవతి ఎంజారు సిద్దేశ్వర దేవాలయం అని చరిత్రలు చెబుతున్నాయి. గత 22 సంవత్సరాల నుంచి లక్ష దీపోత్సవాలను నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్నటువంటి లక్షద్వీపోత్సవం 23వ వార్షికోత్సవందని గ్రామ పెద్దలు తెలియజేస్తున్నారు. సంవత్సరానికి సంవత్సరానికి పెరుగుతూనే ఉంటారు. కోరికలు తీర్చే కొంగు బంగారం ఎంజారు సిద్దేశ్వరుని ఈ ప్రాంత ప్రజలకు నమ్మకం తద్వారా సంతానం లేని మహిళలు కుటుంబంలో శాంతి లేని కుటుంబ సభ్యులు ఈ మాసంలో దీపాలను వెలిగిస్తే సుఖ సంతోషాలతో సంతాన భాగ్యాని కలిగించాలని ఆ దేవుని కోరుకుంటూ భాగంగా దీపాన్ని వెలిగిస్తూ ఉంటారు. దేవాలయ లోపల బయట చూసిన దీపాలు వెళ్తూనే కనిపించడంతో దేవాలయానికి లోపలికి వెళ్లాలన్న బయటకు రావాలన్న కాసేపు ఇబ్బందిగాని ఎదుర్కోవాల్సి వచ్చింది. విపరీతంగా భక్తులు రావడం జరిగింది.ఈ కార్యక్రమానికి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సిద్దేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు చేయించి స్వామి వారి కృపకు భాగస్తులయ్యారు. అనంతరం లక్షద్వీపోత్సవ సందర్భంగా దీపాలను వెలిగించారు. దేవాలయ కమిటీ చైర్మన్ కరే గౌడ, దేవాలయ ఈవో నరసింహారాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిని దేవాలయంలో శాలువా కప్పి పూలమాలలో అధికారికంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుమారస్వామి, పంచాయతీ అధ్యక్షుడు తిప్పజ్జ, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ జగన్నాథ్, కేంకేర భరత్ రెడ్డి, నాయకులు రామచంద్ర యాదవ్, మాజీ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జై కుమార్, నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు చెన్నప్ప, సిరికల్చర్ నాగరాజు, గుణహళ్లి ఉమేష్, దయానంద్, మద్దనకుంట రఘు, రంగనాథ్ గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# చింతల రాయుడు దేవస్థానంలో ఆకాశ దీపోత్సవం

- అత్యంత భక్తి శ్రద్ధలతో గోవింద నామస్మరణతో మారు మోగిన దేవాలయం
- ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** పట్టణంలోని పురాతన క్షేత్రమైన శ్రీ చింతల వెంకటరమణ స్వామి దేవాలయంలో గురువారం పౌర్ణమిని పురస్కరించుకొని ఆకాశ దీపోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆలయ ఈవో రామాంజనేయులు, అర్చకులు, కమిటీ సభ్యులు ఎమ్మెల్యే జెసికి ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. ఉదయం నుంచి స్వామివారికి అర్చకులు మురళి అయ్యంగార్ అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. దేవాలయ ప్రాంగణం భక్తిశ్రద్ధలతో గోవింద నామస్మరణతో మారు మోగింది. భక్తులతో పెద్ద ఎత్తున హాజరై చింతల రాయుడిని, ఆనందవల్లి అమ్మవారిని దర్శించుకున్నారు.

